PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 75 | విజయవాడ, బుధవారం 16 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 16 October 2024 | Rs

దేశంలో అసాధారణ పరిస్థితులు

- 8 మందులపై ధరల పెంపు
- పేదలపై భారాలు మోపడానికి మోడీ సర్కార్ సాకులు
- ప్రజా ప్రయోజనాల రీత్యా అంటూ వక్కాణింపు

7

చంద్ర ధనశేఖర్ | చల్లా గుణరంజన్ | మహేశ్వరరావు

హైకోర్టు న్యాయమూర్తులుగా మరో ముగ్గురు

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు

7

నివాసాల మధ్య మద్యం దుకాణం పెట్టొద్దని పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో నిరసన ప్రదర్శన చేస్తున్న ప్రజలు

నిబంధనలు గాలికి...

నేటి నుంచి తెరచుకోనున్న మద్యం షాపులు

ఇష్టమొచ్చినచోట పెడుతున్న లైసెన్స్‌దారులు

ప్రజల ఆగ్రహం... పలుచోట్ల నిరసనలు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

మరికొన్ని గంటల్లో ప్రైవేటు మద్యం షాపులు తెరుచుకోనుండగా, వాటిని పెట్టే విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నిబంధనలు పాటించడంలేదు. షాపులు కేటాయించిన అధికారులు వాటికి నిర్దుష్టమైన ప్రాంతాన్ని గాని, స్థలాన్ని గానీ గుర్తించలేదు. దీంతో లైసెన్స్‌దారులు వ్యాపారమే లక్ష్యంగా తమకు ఇష్టమొచ్చిన చోట పెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో అనేక చోట్ల గతంలో ఉన్న గుడి, బడి, నివాసస్థలాల నిబంధనలను సైతం పాటించడం లేదు. ఈ పరిస్థితి అనేక చోట్ల ప్రజల ఆగ్రహానికి దారి తీస్తోంది. మంగళవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు చోటుచేసుకున్నాయి. షాపులు ప్రారంభమైన తరువాత ఈ ఆందోళనలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు మద్యం దుకాణాల కేటాయింపులో మూడు కేటగిరిలను ఎంపిక చేశారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ పట్టణ పరిధి, మండలం యూనిట్‌గా దుకాణాల కేటాయింపు జరిగింది. అయితే, కేటాయించిన యూనిట్లలో దుకాణాలను ఎక్కడ, ఎవరు ఏర్పాటు చేసుకోవాలన్న అంశాన్ని స్పష్టంగా పేర్కొనలేదు. ఎవరిష్టం వచ్చినట్టు వారు ఏర్పాటు చేసుకోవచ్చనే పద్ధతిలో సీరియల్ మిగతా 2లో

2 శాతం డ్రగ్ కంట్రోల్ సెస్సు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మద్యం నూతన పాలసీలో భాగంగా మద్యంపై విధించే పన్నుల విషయంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. దేశీయంగా తయారయ్యే విదేశీ మద్యం, విదేశీ మద్యం, బీరు, రెడీ టూ డ్రింక్ వెరైటీల ధరలపై 2 శాతం మొత్తాన్ని డ్రగ్ కంట్రోల్, రిహాబిలిటేషన్ సెస్సును నిర్ణయించింది. మద్యం పాలసీపై ఏర్పాటుచేసిన కేబినెట్ సబ్‌కమిటీ చేసిన సూచనలకు అనుగుణంగా పన్నులను విధించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్, రిహాబిలిటేషన్ సెస్సును డి-అడిక్షన్ సెంటర్ల నిర్వహణకు ఉపయోగించాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది.

ఎపి ప్రజలకు సేవ చేయరా ?

- తెలంగాణలో పనిచేస్తున్న ఐఎఎస్‌లకు క్యాట్ ప్రశ్న

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

డిఒపిటి ఆదేశాలను సవాల్ చేస్తూ కేంద్ర పరిపాలనా ట్రెబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన ఐఎఎస్ అధికారులకు చుక్కెదురైంది. డిఒపిటి ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులిచ్చేందుకు నిరాకరించింది. తెలంగాణలో పనిచేస్తున్న అధికారులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని స్పష్టం చేసింది. దీంతో ఈనెల తొమ్మిదిన కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు తెలంగాణలో కీలక బాధ్యతల్లో ఉన్న ఐఎఎస్‌లు వాకాటి కరుణ, ఆమ్రపాలి కట్టా, వాణిప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్ తెలంగాణ నుంచి రిలీవ్ కానున్నారు. అలాగే ఎపిలో పనిచేస్తున్న ఐఎఎస్ జి సృజన తెలంగాణకు రానున్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ఇచ్చిన ఆప్షన్ల ప్రకారం వారికి క్యాడర్ నిర్ణయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు అఖిల భారత సర్వీసుల అధికారులు ఆయా రాష్ట్రాలకు వెళ్లిపోయారు. అయితే కరుణ, ఆమ్రపాలి వాణిప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్‌లు మాత్రం క్యాట్, హైకోర్టును ఆశ్రయించి తెలంగాణలోనే సర్వీసు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కేంద్రం సింగిల్‌మెన్ కమిటీని నియమించింది. కమిటీ నివేదిక మేరకు..ఏ రాష్ట్ర క్యాడర్ వారు అక్కడకు వెళ్లాల్సిందేనని, ఈనెల 16లోగా ఆయా రాష్ట్రాల సిఎస్‌ల వద్ద రిపోర్ట్ చేయాలని ఈనెల 9న డిఒపిటి అండర్ సెక్రటరీ అన్షుమాన్ మిశ్ర ఆదేశాలు జారీచేశారు. దీన్ని సవాల్ చేస్తూ కరుణ, ఆమ్రపాలి, వాణిప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, సృజన క్యాట్‌ను ఆశ్రయించారు. ఐఎఎస్‌ల వాదనలపై క్యాట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఎపిలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు...అక్కడకు వెళ్లి వారికి సేవచేయాలని మీకు లేదా ? ఐఎఎస్‌ల కేటాయింపులపై డిఒపిటికి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం మార్గదర్శకాల్లో ఉందా ?' అని ఐఎఎస్‌లను ప్రశ్నించింది. డిఒపిటి ఆదేశాలపై మధ్యంతర ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్, ప్రతివాదులైన కేంద్రం, డిఒపిటిలకు నోటీసులు ఇచ్చింది. నవంబరు ఐదులోపు కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది.

మోగిన

ఎన్నికల నగారా

- మహారాష్ట్రలో ఒకే విడతగా నవంబర్ 20న, జార్ఖండ్‌లో రెండు విడతలుగా 13, 20 తేదీల్లో పోలింగ్, 23న కౌంటింగ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాజీవ్ కుమార్ మంగళవారం నాడిక్కడ ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదలజేశారు. మొత్తం 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతగా నవంబరు 20న, మొత్తం 81 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబరు13, 20 తేదీల్లో పోలింగ్ జరుగుతుంది. ఓట్ల లెక్కింపు నవంబరు23న ఉంటుందని సిఇసి తెలిపారు.

మహారాష్ట్రలో మొత్తం 9.63 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. 1,00,186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుత మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26 తో ముగియనుంది.

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు తొలి విడతలో 43 స్థానాలకు, రెండో విడతలో మిగతా 38 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. మొదటి విడత ఎన్నికలకు ఈ నెల 18న, రెండో విడతకు 22న నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. రాష్ట్రంలో మొత్తం 2.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా, 29,562 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుత జార్ఖండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వరకు ఉంది.

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాజీవ్ కుమార్

ఎన్నికల ప్రక్రియ మొత్తం వెబ్‌కాస్టింగ్ చేయనున్నట్లు సిఇసి రాజీవ్ కుమార్ తెలిపారు. ఫిర్యాదుల స్వీకరణకు సి విజిల్ యాప్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. మద్యం, డ్రగ్స్, కానుకలు పంపిణీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ వాలెట్‌లపైనా నిఘా ఉంటుందని, సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై నిఘా పెడుతున్నట్లు ఆయన తెలిపారు.



వయనాడ్ నుండి ప్రియాంక

- కాంగ్రెస్ ప్రకటన

కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుండి ప్రియాంక గాంధీ ఎన్నికల బరిలోకి దిగనున్నారు. ఆమె అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రియాంక అభ్యర్థిత్వానికి ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమోదముద్ర వేశారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాయబరేలితో పాటు వయనాడ్‌ల నుండి రాహుల్‌గాంధీ గెలిచిన విషయం తెలిసిందే. వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేయడంతో అక్కడ ప్రస్తుతం ఉప ఎన్నిక జరుగుతోంది. దీనితో పాటు ఎన్నికలు జరుగుతున్న పాలక్కాడ్ అసెంబ్లీ స్థానానికి రాహుల్ మమ్‌కూటథిల్, చెలక్కార (ఎస్‌సి) అసెంబ్లీ స్థానానికి రమ్య హరిదాస్ పేర్లను కాంగ్రెస్ ఖరారు చేసింది.

కెనడాలో దాడులు, గూఢచర్యానికి

అమిత్‌షా, రా అధికారి అనుమతి

- వాషింగ్టన్ పోస్ట్ కథనం

వాషింగ్టన్: కెనడాలోని ఖలిస్తానీ అనుకూల వాదులపై దాడులు, గూఢచర్యానికి హోం మంత్రి అమిత్‌షా, రిసెర్చి అండ్ అనాలిసిస్ వింగ్ (ఆర్ఎడబ్ల్యు) అధికారి అనుమతి ఇచ్చారని కెనడా అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ ఒక ప్రత్యేక కథనం ప్రచురించింది. ఈ సమాచారాన్ని కెనడా అధికారులు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో పంచుకున్నారని కూడా తెలిపింది. వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం " భారత దేశంలోని ఒక సీనియర్ అధికారి, రా లోని ఒక సీనియర్ అధికారి సూచనల మేరకే ఈ దాడులు జరిగాయి. 'సీనియర్ అధికారి'ని మిస్టర్ షా గా కెనడా అధికారులు గుర్తించారు." అని పేర్కొంది. ఈ ఆరోపణలపై స్పందించాలని తాము చేసిన అభ్యర్థనకు భారత ప్రభుత్వం స్పందించలేదని ఆ పత్రిక తెలిపింది. కెనడాలో దాడుల భారత దౌత్యాధికారికి సంబంధమున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ఆరోపించడం, దీనికి నిరసనగా విదేశాంగ శాఖ కెనడాలోనిదౌత్యాధికారిని ఉపసంహరించుకోవడం, ఆ వెంటనే ఇరు దేశాలు పరస్పరం దౌత్య సిబ్బందిని బహిష్కరించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఇదివరకెన్నడూ లేనంత అధమ స్థాయికి దిగజారాయి. కెనడా ఆరోపణలు రాజకీయ దురుద్దేశంతో కూడినవని భారత్ తిరస్కరించింది. అంతకుముందు రాయల్ కెనడియన్ మౌంట్ పోలీసులు కెనడాలో భారత ప్రభుత్వ ఏజెంట్లు హింసాత్మక దాడులకు పాల్పడ్డారని బహిరంగంగా ఆరోపించారు. ఆ తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఈ నెల 12న సింగపూర్‌లో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో జరిపిన సమావేశంలో ఈ విషయం చర్చించినట్లు వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. ఈ సమావేశంలోనే షా, ఇతర అధికారుల ప్రమేయానికి సంబంధించిన సాక్ష్యాల వివరాలను కెనడియన్ జాతీయ భద్రతా సలహాదారు నథాలి డ్రోయిస్, డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్ మోరిసన్ భారత జాతీయ భద్రతా సలహాదారు దోవల్‌తో పంచుకున్నారని పోస్ట్ తెలిపింది. బిష్ణోయి ముఠా కెనడాలోని హింసాత్మక ఘటనలకు పాల్పడుతోందని కెనడియన్ పోలీసులు ఆరోపించారు. అనేక మంది సభ్యులు గల ఈ ముఠాకు 31 ఏళ్ల లారెన్స్ బిష్ణోయి నాయకత్వం వహిస్తున్నాడని తెలిపింది. నిన్న గాక మొన్న మహారాష్ట్రలో ఎన్‌సిపి నాయకుడు బాబా సిద్దిఖీ హత్యతో ఈ ముఠాకు ప్రమేయమున్నట్లు ఆరోపణలొచ్చాయి.

న్యూఢిల్లీలోని కెనడా హై కమిషన్ కార్యాలయం వద్ద మంగళవారం పరిస్థితి

ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి

- కెనడాతో సంబంధాలపై సిపిఎం

న్యూఢిల్లీ : లారెన్స్ బిష్ణోయ్ క్రిమినల్ గ్యాంగ్ పాత్రతో సహా కెనడా చేసిన ఆరోపణలన్నిటిపై ప్రతిపక్షాలను భారత ప్రభుత్వం విశ్వాసంలోకి తీసుకోవాలని సిపిఎం కోరింది. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో మంగళవారం నాడిక్కడ ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. కెనడాలో భారత్ వ్యతిరేక ఖలిస్తానీ శక్తుల కార్యకలాపాలు తీవ్ర ఆందోళన కలిగించడమే గాక, జాతీయ భద్రతపై ఇవి నేరుగా ప్రభావం చూపుతాయి. దేశ ప్రయోజనాలను కాపాడడం భారత ప్రభుత్వ విధి. ఇందుకుసంబంధించి దేశంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతును అది తీసుకోవాలి. భారత్‌కు వ్యతిరేకంగా కెనడా ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లో అధికారులు చేసే ఆరోపణలను భారత ప్రభుత్వం తిరస్కరించింది. తాజాగా లారెన్స్ బిష్ణోయ్ క్రిమినల్ గ్యాంగ్ పాత్రతో సహా కెనడా చేసిన ఆరోపణలన్నిటిపై ప్రతిపక్షాలను భారత ప్రభుత్వం విశ్వాసంలోకి తీసుకుంటుందని తాము భావిస్తున్నామని పొలిట్‌బ్యూరో ఆ ప్రకటనలో పేర్కొంది.

జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులు

- పవన్‌కల్యాణ్, నారా లోకేష్‌కు మినహాయింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను నియమించింది. ఈ మేరకు ప్రణాళికా శాఖ జిఓ ఎంఎస్ నెంబరు 3ను మంగళవారం విడుదల చేసింది. కొందరు మంత్రులను రెండు జిల్లాలకు ఇన్‌ఛార్జిలుగా నియమించగా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లకు మాత్రం ఏ జిల్లాలను కేటాయించలేదు.

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును పార్వతీపురం మన్యం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రిగా నియమించారు. విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను పశ్చిమ గోదావరి, పల్నాడు జిల్లాలకు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాలకు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును తూర్పుగోదావరి, కర్నూలు జిల్లాలకు ఇన్‌ఛార్జీ మంత్రులుగా నియమించారు.

ఇన్‌ఛార్జి మంత్రుల జాబితా 2

భర్తపై కోపంతో దారుణం 3

- పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం
- ఇద్దరు కుమారులు మృతి

అతిసార విజృంభణ

- గుర్లలో ఒకే రోజు నలుగురు మృతి
- ఐదుకు చేరిన మృతుల సంఖ్య

చికిత్స పొందుతున్న వృద్ధురాలు

ప్రజాశక్తి- గుర్ల (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా గుర్ల మండల కేంద్రంలో డయేరియా విజృంభించింది. మంగళవారం ఒక్కరోజే నలుగురు మరణించారు. సోమవారం చనిపోయిన వ్యక్తితో కలిసి మృతుల సంఖ్య ఐదుకు పెరిగింది. పలువురు బాధితులు గుర్ల, నెల్లిమర్ల, విజయనగరం ఆస్పత్రిల్లో చికిత్స పొందుతున్నారు. గుర్లకు చెందిన చింతపల్లి అప్పారావు సోమవారం చనిపోయారు. అనారోగ్యానికి గురై వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పెంటయ్య (65), తోంద్రంకి రాము (60), గుమ్మడి పైడమ్మ (56), కలిశెట్టి సీతమ్మ (45) మంగళవారం మరణించారు. దీంతో, గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. పారిశుధ్య లోపించడం, తాగునీటి కలుషితం వల్లే ఈ వ్యాధి ప్రబలిందని గ్రామస్తులు చెప్తున్నారు. నాలుగు రోజులుగా ఈ గ్రామానికి చెందిన పలువురు డయేరియాకు గురయ్యారు. ఈ నేపథ్యంలో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నా వ్యాధి అదుపులోకి రావడం లేదు. ఆస్పత్రుల్లో ఇప్పటికే చేరిన వారిలో కొంతమంది రికవరీ అవుతున్నారు. కొత్తగా మరికొందరు డయేరియాకు గురవుతుండడంతో గ్రామాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లా వైద్యాధికారి భాస్కరరావు, డిపిఒ వెంకటేశ్వరరావు తదితర అధికారులు గ్రామంలో ఉండి డయేరియాను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. మృతుల కుటుంబాలను, రోగులను, వైద్య శిబిరాలను చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు మంగళవారం రాత్రి పరిశీలించారు. కెల్ల, పున్నపురెడ్డిపేట, గోసాడ గ్రామాలకు చెందిన వారు కూడా డయేరియా లక్షణాలతో ఆస్పతికి రావడంతో ఆయా గ్రామాల్లోనూ నివారణ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

2026 నాటికి తొలి బుల్లెట్ రైలు

న్యూఢిల్లీ : భారత్‌లో తొలి బుల్లెట్ రైలును తయారు చేయనున్నట్లు ప్రభుత్వరంగ సంస్థ బిఇఎంఎల్ వెల్లడించింది. గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టుకు రూ.866.87 కోట్లు వ్యయం కానుంది. తొలుత రెండు హైస్పీడ్ ట్రయిన్‌సెట్‌ల రూపకల్పన, తయారీ, ప్రారంభం కోసం కాంట్రాక్ట్‌ను పొందినట్లు ఆ సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజిలకు తెలిపింది. ప్రతి రైలులో ఎనిమిది కోచ్‌లు ఉంటాయి. ఒక్కో కోచ్‌కు రూ.46 కోట్లు అవుతుందని గతంలో జపాన్ అంచనా వేయగా, రూ.27.86 కోట్లతోనే బిఇఎంఎల్ చెన్నయ్‌లోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్) ఇండియన్ రైల్వేస్ తయారీ యూనిట్‌కు అందించనుంది. మొత్తం కాంట్రాక్ట్ విలువలో డిజైన్ ధర, వన్‌టైమ్ డెవలప్‌మెంట్ ఖర్చు, నాన్ రికరింగ్ ఛార్జీలు, జిగ్‌ల కోసం ఏకకాల ఖర్చు, ఫిక్చర్‌లు, టూలింగ్, టెస్టింగ్ సదుపాయాలు ఉంటాయి. మౌలిక సదుపాయాలో భవిష్యత్తులోనూ వినియోగించు కోవచ్చు. అహ్మదాబాద్-ముంబయి మధ్య నిర్మిస్తోన్న లైన్‌లో బుల్లెట్ రైళ్లను నడపడానికి జపాన్‌తో చర్చలు జరిపినా, తుది దశకు చేరుకోకపోవడంతో ప్రాజెక్టు బిఇఎంఎల్‌కు దక్కింది.

సాగునీటితోనే 'అనంత' అభివృద్ధి

- హెచ్‌ఎల్‌సి కాలువలను ఆధునీకరించాలి : వి రాంభూపాల్
- అనంతలో 'సాగునీటి కోసం సిపిఎం బస్సుయాత్ర' ప్రారంభించిన కర్ణాటక సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె సత్తిబాబు



ఉంతకల్లు వద్ద జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభిస్తున్న సిపిఎం కర్ణాటక రాష్ట్ర నాయకుడు సత్తిబాబు

ప్రజాశక్తి- బొమ్మనహాల్ (అనంతపురం జిల్లా)

నిత్యం కరువుతో సతమతమవుతున్న అనంతపురం జిల్లా అభివృద్ధి చెందాలంటే పూర్తి స్థాయిలో సాగునీటి అందించాల్సిన అవసరం ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో సాగునీటి కోసం సిపిఎం చేపట్టిన బస్సుయాత్ర మంగళవారం ప్రారంభమైంది. బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు హెచ్‌ఎల్‌సి 105 కిలోమీటరు వద్ద యాత్రను సిపిఎం కర్ణాటక రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సత్తిబాబు జెండా ఊపి ప్రారంభించారు. మొదటి రోజు బొమ్మనహాల్, రాయదుర్గం, కణేకల్లు, గుమ్మఘట్ట, బ్రహ్మసముద్రం మండలాల్లో యాత్ర కొనసాగింది. ఆయా మండలాల్లోని గ్రామాల్లో సాగునీటి కాలువలను నాయకులు పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భైరవానితిప్ప ప్రాజెక్టును, భైరేసముద్రం చెరువును పరిశీలించారు. బస్సు యాత్ర ప్రారంభం సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం మరమ్మతులకు సంబంధించి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాలు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉన్నా, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అందని పరిస్థితి నెలకొందని తెలిపారు. సాగునీటిని అందిస్తేనే ఏ ప్రాంతమైనా సస్యశ్యామలం అవుతుందన్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. సాగునీటి కోసం అనంతపురం జిల్లా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. రాంభూపాల్ మాట్లాడుతూ తుంగభద్ర జలాశయం నుంచి ఏటా 50 నుంచి 80 టిఎంసిల సాగు నీరు మిగతా 2లో

పల్లెల్లో సంతోషాలు

- సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దేశించిన 'పల్లె పండుగ' కార్యక్రమం విజయవంతంగా సాగుతుండటం సంతోషాన్ని కలిగిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో స్పందించారు. పల్లెల్లో సంతోషాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకొచ్చిన డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. రూ.4,500 కోట్లు ఖర్చుతో చేస్తున్న అభివృద్ధి పనులు గ్రామాల్లో ఉపాధి కల్పిస్తూ పల్లెల్లో మళ్లీ వెలుగులు తెస్తున్నాయని సిఎం పేర్కొన్నారు.

నేడు కేబినెట్ ముందుకు పాలసీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోమే పలు పాలసీలకు సంబంధించిన డ్రాఫ్ట్ కాపీలు బుధవారం మంత్రివర్గం ముందుకు రానున్నాయి. మొత్తం పది పాలసీలు అనుకోగా, వాటిల్లో ఆరింటిని స్వల్ప మార్పులతో ఆమోదించే అవకాశం ఉందని తెలిసింది. వీటిపై ఇప్పటికే వేర్వేరు రంగాల నిపుణుల నుండి అభిప్రాయాలు కూడా తీసుకున్నారు. వీటిల్లో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్, క్లీన్ ఎనర్జీ, ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కు పాలసీలు కేబినెట్ ముందుకు రానున్నట్లు తెలిసింది. వీటిల్లో ఎక్కువ ఉపాధి కల్పించే పరిశ్రమలకు అదనపు రాయితీలు ఇచ్చే అంశంపైనా చర్చ జరగనున్నట్లు తెలిసింది.

జెసి అస్మిత్ చెప్పినట్లుగా పోలీసుల చర్యలు

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాడిపత్రి టిడిపి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి చెప్పినట్లుగా పోలీసుల చర్యలు ఉన్నాయని, తాడిపత్రిలో తన ఇళ్ల వద్ద తనకు తగినంత భద్రతను ఏర్పాటు చేయలేదని, ఏర్పాటు చేసేలా పోలీసులను ఆదేశించాలని కోరారు. ప్రజలను కలవనివ్వకుండా, వారి సమస్యలను తెలుసుకోకుండా తనను అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని, అస్మిత్ రెడ్డి కుటుంబానికి నేర చరిత్ర ఉన్నా పోలీసులు ఉదాశీనంగా ఉన్నారని పేర్కొన్నారు. పోలీసులకు తగిన ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు బుధవారం విచారించనుంది

కల్తీ నెయ్యి'పై విచారణలో రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదు

- డిజిపి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంలో కేంద్రం చేపట్టే స్వతంత్ర విచారణలో రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదని డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కల్తీ నెయ్యి కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్‌ను సుప్రీంకోర్టు అనుమానించలేదన్నారు. ఈ వ్యవహారంలో స్వతంత్ర దర్యాప్తు జరగాలన్న ఉద్దేశంతోనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సిట్ సభ్యులుగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గోపీనాథ్‌జెట్టీ పేర్లను పంపామని తెలిపారు. వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుకౌట్ నోటీస్ ఉందని, ఓ కేసులో గుంటూరు జిల్లా ఎస్‌పి నోటీసు జారీ చేశారని తెలిపారు.

జిఓ 24 రద్దు

- ఆలస్యంగా వెలుగులోకి తీర్పు ప్రతి

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం (ఆర్‌టిఇ) ప్రకారం ఆర్థిక, సామాజిక, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి నుంచి 25 శాతం సీట్లలో అడ్మిషన్లకు గతేడాది ప్రభుత్వం ఇచ్చిన జిఓ 24ను హైకోర్టు రద్దు చేసింది. విద్యా హక్కు చట్ట నిబంధనలకు, కేంద్రం జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌కు విరుద్ధంగా జిఓ ఉందని తప్పుపట్టింది. ఈ 25 శాతం సీట్లలో చేరే విద్యార్థుల్లో ఒక్కో విద్యార్థికి అయ్యే వ్యయాన్ని నిర్ణయించే రాష్ట్ర స్థాయి కమిటీ ఏకపక్షంగా ఉందని, పాఠశాలలను సంప్రదించకుండా కమిటీ ఏర్పాటు చేసిందని జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఇటీవల తీర్పు చెప్పారు. జిఓ 24ను సవాలు చేస్తూ ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కోగంటి శ్రీకాంత్, యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫెడరేషన్ ఛైర్మన్ గొల్లపూడి మోహనరావు ఇతరులు వేసిన కేసులో ఇచ్చిన తీర్పు ప్రతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

శంకర్ విలాస్ ఫ్లైఓవర్‌కు రూ.98 కోట్లు : నితిన్ గడ్కరీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం శంకర్ విలాస్ ఫ్లైఓవర్‌ని నాలుగు లైన్లుగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.98 కోట్లు మంజూరు చేసిందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శంకర్ విలాస్ వంతెన విస్తరణ నిమిత్తం నిధులు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్విట్టర్‌లో పేర్కొన్నారని ఆయన చెప్పారు. సేతు పథకం కింద సిఆర్ఐఎఫ్ ద్వారా ఈ నిధులు కేటాయించారని మంగళవారం ఆయన మీడియాకు తెలిపారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కుంభవృష్టి

వాకాడులో అత్యధికంగా 89.6 మిల్లీమీటర్ల వర్షపాతం

పలు జిల్లాల్లో పాఠశాలలకు నేడు కూడా సెలవు

ప్రజాశక్తి- యంత్రాంగం

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళవారం వర్షాలు కురిశాయి. కొన్ని జిల్లాల్లో చిరుజల్లులు పడ్డాయి. మరికొన్ని జిల్లాల్లో ముసురు వాతావరణం అలుముకొంది. ఇంకొన్ని జిల్లాల్లో వాతావరణం చల్లబడింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘనలూ జరగ కుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా తిరుపతి జిల్లా వాకాడులో 89.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పాకాలలో అత్యల్పంగా 10.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో కొన్ని ప్రాంతాల్లో నారు మడులు నీట మునిగాయి. కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. ఎడతెరిపిలేని వర్షాలతో చెరువుల్లో నీరు చేరుతోంది. తిరుమలలో భక్తులు చలికి వణుకుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ ఆకాశం మేఘావృతమై ఉంది. నెల్లూరు జిల్లాలో మోస్తరు వర్షాలు కురిశాయి. బుధ, గురువారాల్లో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో బుధవారం, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో బుధవారం, గురువారం పాఠశాలల కు సెలవులు ప్రకటిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వైద్యారోగ్యశాఖ అప్రమత్తం

బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉన్నందున వైద్యారోగ్యశాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు కె పద్మావతి తెలిపారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని, ఈ మేరకు వైద్యారోగ్యశాఖ తగు ముందస్తు చర్యలు తీసుకుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పునరావాస శిబిరాల వద్ద ఇప్పటికే వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారని, ప్రసవానికి వారం రోజుల ముందే గర్భిణులను అన్ని సదుపాయాలున్న

తిరుమలలో కురుస్తున్న వర్షం

ప్రభుత్వాస్పత్రులకు తరలించేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. తుపాను ప్రభావిత జిల్లాల్లోని ఎపిడెమిక్ ఫోన్ నెంబరును ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర స్థాయి ఎపిడెమిక్ ఫోన్ నెంబరు 9032384168తో జిల్లాల వైద్యారోగ్యశాఖ కార్యాలయాలు సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

రానున్న 3 రోజుల్లో అతి భారీ వర్షాలు

- విపత్తుల నిర్వహణ సంస్థ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దక్షిణ మధ్య బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తోందని విపత్తుల నిర్వహణ సంస్థ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని అంచనా వేస్తున్నట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని ఎఎండి అమరావతి విభాగం వివరించిందని తెలిపారు.

ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు ఈ వాయుగుండం పయనిస్తుందని, అదే సమయంలో ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని, అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మరోవైపు నైరుతి రుతుపనాలు మంగళవారం నాటికి దేశం నుంచి ఉపసంహరించుకున్నాయని తెలిపారు. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో వర్షపాతం ప్రారంభమైందన్నారు. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన హోంమంత్రి అనితకు ఆర్‌పి సిసోడియా వాతావరణ పరిస్థితిని వివరించారు.

నివాసాల మధ్య మద్యం షాపులొద్దు

- నిర్మాణ పనులు అడ్డుకుని మహిళల నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

మద్యం షాపుల ఏర్పాటును వ్యతిరేకిస్తూ మంగళవారం పలు జిల్లాల్లో మహిళలు రోడ్డెక్కారు. నివాసాల మధ్య మద్యం షాపులు వద్దని, తమ ప్రాంతాలను మందుబాబులకు అడ్డాగా మార్చవద్దని నినదించారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఆశ్రమం రోడ్డులో అపార్టుమెంట్ వాసులు నిరసన తెలిపారు. మద్యం షాపు ఏర్పాటు కోసం చేపట్టిన నిర్మాణ పనులను అడ్డుకున్నారు. షాపు ఏర్పాటు చేస్తే ఊరుకోమని, అదేజరిగితే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు రమ్య, సుధారాణి, క్రాంతి మాట్లాడుతూ.. అపార్టుమెంట్లలో డాక్టర్లు, లాయర్లు, అభ్యుదయవాదులు, ప్రముఖులతోపాటు సమాజాభ్యున్నతి కోసం పాటుపడేవారు ఉంటున్నారని, గౌరవంగా జీవించే తమ అపార్ట్‌మెంట్ల మధ్యలోకి మద్యం షాపు వద్దని అన్నారు. తమ ప్రశాంతతను భంగపరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆందోళన సమాచారం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అక్కడికి చేరుకుని మద్దతు తెలిపారు. కొద్దిసేపటికి అక్కడికొచ్చిన షాపు నిర్వాహకులు స్థానిక మహిళలతో మాట్లాడారు. మద్యం షాపును ఏర్పాటు చేయబోమని చెప్పడంతో ఆందోళన విరమించారు. నిరసనలో అపార్ట్‌మెంట్ వాసులు వై.బాలకృష్ణ, రాజశేఖర్, ఎం.మురళీకృష్ణ, రమ్య, వై.సుధా, జి.అచ్యుతరావు, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి జి.సుబ్బారెడ్డి, కె.కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఆందోళన చేస్తున్న అపార్టుమెంట్‌వాసులు

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులోని కడలివారి వీధిలో మద్యం షాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆ ప్రాంతవాసులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో ప్రభుత్వ మద్యం దుకాణం నిర్వహించడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ప్రయివేట్ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఇబ్బందులు మరింత తీవ్రమవుతాయని, తమకు రక్షణ ఉండదని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేశారు. దీనిపై ఎమ్మెల్యే నాయకర్‌ను, సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రాలు అందించామని తెలిపారు.

నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం నరుకూరు గ్రామంలో మద్యం షాపు ఏర్పాటును సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మహిళలు అడ్డుకున్నారు. మద్యం దుకాణాన్ని ఊరికి, జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు.

త్వరలో పర్మిట్ రూమ్‌లు?

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నేటి నుండి ప్రారంభం కానున్న ప్రైవేటు మద్యం షాపులకు అనుబంధంగా త్వరలోనే పర్మిట్ రూమ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వనుందని తెలిసింది. భారీ మొత్తంలో ఖర్చు చేసి షాపులు పొందిన లైసెన్స్‌దారులు పర్మిట్ రూమ్‌ల కోసం ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఈ దిశలో సానుకూలంగానే స్పందించినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఐదు లక్షల రూపాయలను ఫీజుగా వసూలు చేసి, పర్మిట్‌రూమ్‌కు అనుమతి ఇవ్వాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 3,396 మద్యం షాపులు నేటి నుండి తెరుచుకోనున్నాయి. ఈ దుకాణాలకు అన్ని ప్రముఖ బ్రాండ్ల మద్యం సరఫరాకు ఎక్సైజ్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుంది. మద్యం ధరలు, షాపుల నిర్వాహకులకు కమీషన్, పన్నులు తదితర అంశాలకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసింది. మద్యం దుకాణాలు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం విక్రయాలకు అనుమతిచ్చారు. మరోవైపు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న సూపర్ వైజర్లు, క్యాషియర్, నైట్ వాచ్‌మెన్‌లు సుమారు 10 వేల మంది తమ ఉపాధిని కోల్పోనున్నారు.

అసైన్డ్ హక్కుదారుల జాబితా బయటపెట్టాలి

- సిఎం సెక్రటరీకి వ్యవసాయ కార్మిక సంఘం వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసైన్డ్ భూముల హక్కుదార్ల జాబితాను అన్ని గ్రామ సచివాలయాల్లో బహిరంగ పరచాలని, అన్యాక్రాంతమైన భూములను నిజమైన అసైన్డ్‌దారులకు తిరిగి ఇప్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ కోరాయి. ఈ మేరకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మల్యాద్రి ప్రకటనను ఉమ్మడిగా మీడియాకు విడుదల చేశారు. స్వాతంత్ర్యానంతరం రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 26 లక్షల కుటుంబాలకు 33 లక్షల ఎకరాలకుపైగా భూమిని దళిత, గిరిజన, బలహీనవర్గాలకు చెందిన పేదలకు పంపిణీ చేశాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఇందులో సుమారు తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా భూములు అన్యాక్రాంతం అయ్యాయని, వాటిని రక్షించడానికి అసైన్డ్ చట్టం ఉందని, అమ్ముకోవడానికి ఎటువంటి హక్కులూ లేవని తెలిపారు. పేదల అవసరాలకు లేదా వారి అభివృద్ధి కోసం ఈ భూములకు యాజమాన్యపు హక్కులు కల్పించడానికే అసైన్డ్ చట్టాన్ని సవరించారన్నారు. ఈ భూములన్నిటినీ గుర్తించి ప్రతి గ్రామ సచివాలయంలో లిస్టులు ప్రకటిస్తామని సిసిఎల్ఎ రిఫరెన్స్ నెంబరు 1(1)1878215/2023 జారీ చేశారని తెలిపారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో అసైన్డ్ లబ్ధిదారుల జాబితాను ఏ సచివాలయంలోనూ బహిరంగ పరచలేదని తెలిపారు. అన్యాక్రాంతమైన భూముల హక్కుదారులనూ గుర్తించలేదని వివరించారు. ఈలోగా అసైన్డ్ భూములు అనుభవిస్తున్నవారు మార్కెట్ రేటుకు రెండున్నర రెట్లు చెల్లిస్తే వారికే హక్కులు కల్పిస్తామని చెప్పారని తెలిపారు. ముందు అనర్హులు ఆక్రమించుకున్న భూములను తిరిగి స్వాధీనం చేసుకుని హక్కుదారులు లేదా వారి వారసులకు ఇస్తామని చెప్పి ఇప్పుడు అన్యాక్రాంతం చేసుకున్న వారికే పరిహారం కట్టించుకుని హక్కు ఇస్తామని చెప్పడం పేదలను ముఖ్యంగా దళితులు, గిరిజనులకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వమే ఈ రకమైన నిర్ణయం చేయడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. దీనివల్ల పేదల చేతుల్లో సెంటు భూమి కూడా మిగలదని, పేదలకు న్యాయం చేయడం కోసం అన్ని గ్రామాల్లో అసైన్డ్ హక్కుదారుల లిస్టు ప్రకటించాలని కోరారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అన్యాక్రాంతమైన భూమిని అసైన్డ్‌దారులకు లేదా వారి వారసులకు ఇప్పించాలని, సన్నా, చిన్నకారు రైతులకు ఉచితంగా హక్కులు కల్పించాలని కోరారు. పదేళ్ల సాగులో ఉన్న భూములకు, ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.

స్కిల్ కేసులో రూ.23 కోట్లు అటాచ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సీమెన్స్ కంపెనీకి చెందిన ఢిల్లీ, ముంబయి, పూణేలలో రూ.23 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకటన విడుదల చేసింది. వైసిపి ప్రభుత్వ హయాంలో దీనిపై విచారణ జరిపిన అధికారులు అప్పట్లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు కేటాయించిన నిధులు వ్యక్తిగత ఖాతాలకు మళ్లించారని నిర్ధారించారు. ఆ మేరకు అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపైనా కేసు నమోదుచేసి, ఆయన్ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం విడుదలై ప్రస్తుతం సిఎంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇడి అటాచ్‌మెంట్ చర్చనీయాంశమైంది.

18న టిడిపి ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలతో బాబు భేటీ

- 20న నేతలతో సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటిన నేపథ్యంలో టిడిపి అంతర్గత వ్యవహారాలపై ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి సారించారు. ఈ నెల 18వ తేదిన మంగళగిరి టిడిపి కార్యాలయంలో పార్టీ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలతో ఆయన సమావేశం కానున్నారు. 20వ తేదీన పార్టీ ముఖ్యనేతలతోనూ భేటీ కానున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు పార్టీని, కార్యకర్తలను బాబు విస్మరించారన్న విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ దఫా అటువంటి పొరపాటు జరగకూడదని ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలపై కూడా చంద్రబాబు దిశా నిర్దేశం చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగనున్న తొలి ఎన్నికలు కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు సమాచారం. వైసిపి ప్రభుత్వ హయాంలో టిడిపి కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులపై నమోదైన కేసులకు సంబంధించి ఎలా వ్యవహరించాలన్నది, నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

నిబంధనలు గాలికి...

(మొదటి పేజీ తరువాయి)

నెంబర్లు కేటాయించారే తప్ప, నిర్దేశిత ప్రాంతాలను కానీ, స్థలాలను కూడా సూచించలేదు. ఈ విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు స్థానిక మున్సిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖలను కనీసం సంప్రదించలేదని సమాచారం.

లైసెన్స్ దారుల మధ్య పోటీ

గుంటూరు నగరంలో 33 దుకాణాలను కేటాయించారు. ఒకటో దుకాణం పొందిన వ్యాపారి, 33వ దుకాణం పొందిన వ్యాపారి ఒకే సెంటర్‌లో పక్కపక్కనే ఏర్పాటు చేసుకుంటామంటే ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఇదే పరిస్థితి రాష్ట్రమంతా నెలకొంది. ఒకే ప్రాంతంలో ఎక్కువ దుకాణాలు ఉంటే శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని పోలీసు వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. పట్టణాలు, మండల ప్రాంతాల్లో కూడా ఇదే విధంగా షాపులు కేటాయించారు. గతంలో నిర్దేశిత ప్రాంతం ప్రాతిపదికన దుకాణాలు కేటాయింపు జరిగేదని, ఈసారి అలా చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దుకాణాలకు నంబర్ల ప్రాతిపదికన మాత్రమే లైసెన్సులు ఇచ్చామని, ఎక్కడ దుకాణం ఏర్పాటు చేసుకోవాలన్నదీ సంబంధిత లైసెన్సుదారుడి ఇష్టమని, నిర్దేశిత ప్రాంతం తాము కేటాయించడంలేదని గుంటూరు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు.

భారీగా బెల్టుషాపులు?

కేవల దుకాణాల దరఖాస్తులకే లక్షల రూపాయలు ఖర్చు చేసిన మద్యం వ్యాపారులు లైసెన్సు ఫీజులకు కూడా భారీగా పెట్టుబడి పెట్టారు. ఈ నేపథ్యంలో మండల, పట్టణ ప్రాంతాల్లో లైసెన్సులు పొందిన వారు తమ వ్యాపారాన్ని అనధికారికంగా విస్తరించుకోవడానికి గ్రామాల్లోనూ, పట్టణాల్లోని శివారు ప్రాంతాల్లోనూ బెల్టుషాపుల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు. మద్యం దుకాణం ఎలాగైనా పొందాలన్న ఉద్దేశంతో ఎక్కువమంది వ్యాపారులు గరిష్టంగా పది దరఖాస్తులు చేసి రూ.20 లక్షల వరకు ఖర్చు చేశారు. ఈ నేపథ్యంలో పెట్టిన పెట్టుబడులు రాబట్టుకునేందుకు అధికారికంగా లైసెన్సు పొందిన దుకాణంతోపాటు అనధికారికంగా బెల్టుషాపులతో వ్యాపారాన్ని విస్తరించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ప్రజా ఉద్యమాలకు అండగా పిడిఎఫ్

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి
- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి (పల్నాడు జిల్లా)

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఏ రాజకీయ పార్టీకీ అనుబంధం కాదని, ప్రజా ఉద్యమాలకు అండగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికే తాము కృషి చేశామని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.మహేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో లక్ష్మణరావు మాట్లాడుతూ.. పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా తాము ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీలు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మిడ్ డే మీల్స్, తదితర స్కీమ్ వర్కర్లు, కార్మికుల పోరాటాలకు అండగా నిలిచామన్నారు. ఈ నేపథ్యంలో రానున్న కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పట్టభద్రులందరూ వచ్చే నెల 6వ తేదీలోగా ఓట్లు నమోదు చేయించుకోవాలని, వారికి ప్రజాసంఘాలు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్ఎస్ఎ సిబ్బందికి సమ్మెకాలపు జీతాలు చెల్లించాలి

- మలికిపురం అధ్యాపకుల సమస్య పరిష్కరించాలి
- మంత్రి లోకేష్‌కు పిడిఎఫ్ ఎమ్మెల్సీల వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సమగ్రశిక్షాలో పనిచేస్తున్న 25 వేల మంది తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 డిసెంబరు 19 నుంచి 2024 తొమ్మిదో తేదీ వరకూ సమ్మె చేశారని, ఆ కాలానికి జీతాలు చెల్లించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు లేఖ రాశారు. సమ్మె ముగింపు సందర్భంగా జీతాల చెల్లింపులపై అగ్రిమెంటు కూడా చేసుకున్నారని, కానీ ఇప్పటికీ ఇవ్వలేదని తెలిపారు. దీనిపై కలిసిన సమయంలోనూ అక్కడే ఎస్‌పిడి అధికారులకు ఆదేశాలు ఇచ్చారని, ఇప్పటికీ అమలు జరగలేదని పేర్కొన్నారు. దీనిపై వెంటనే పరిశీలించి సమగ్రశిక్షా సిబ్బందికి సమ్మెకాలపు జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి కూడా లేఖ రాశారు.

ఎంవిఎన్ జెఎస్ అండ్ ఆర్‌విఆర్ సిబ్బంది సమస్య పరిష్కరించాలి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మలికిపురం ఎంవిఎన్ జెఎస్ అండ్ ఆర్‌విఆర్ డిగ్రీ కళాశాల సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 35 రోజులుగా ఆందోళన చేస్తున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని మరో లేఖను మంత్రి నారా లోకేష్‌కు రాశారు. కాలేజీలో ప్రస్తుతం 600 మంది విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. 24 మంది అధ్యాపకులు, నలుగురు నాన్ టీచింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వీరికి నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించకపోవడంతో అధ్యాపకులు తమ జీతాలు చెల్లించాలని గత నెల 11వ తేదీ నుండి సమ్మెలో ఉన్నారని తెలిపారు. అధ్యాపకుల సీనియార్టీని బట్టి రూ.8 వేల నుండి రూ.21 వేలు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. సమ్మె పరిష్కారం కాకపోవడంతో 600 మంది విద్యార్థుల తీరు అగమ్యగోచరంగా ఉందని పేర్కొన్నారు. సమ్మెలో ఉన్న అధ్యాపకులతో మేనేజ్‌మెంట్ కూడా చర్చలు జరపడం లేదని, జీతాలూ చెల్లించడం లేదని తెలిపారు. అధికార యంత్రాంగం జోక్యం చేసుకుని మేనేజ్‌మెంట్.. అధ్యాపకులతో మధ్యవర్తిత్వం నడపాలని, సమస్య పరిష్కరించాలని కోరారు. ఇదే అంశంపై నన్నయ విశ్వవిద్యాలయం విసికి వేరొక లేఖ రాశారు.

జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రుల నియామకం

జిల్లా పేరు	ఇన్‌ఛార్జి మంత్రి పేరు
శ్రీకాకుళం	కొండపల్లి శ్రీనివాస్ (ఎంఎస్ఎంఇ మంత్రి)
పార్వతీపురం మన్యం	కింజరాపు అచ్చెన్నాయుడు (వ్యవసాయ శాఖమంత్రి)
విజయనగరం	వంగలపూడి అంత (హోమ్‌శాఖ మంత్రి)
విశాఖపట్టణం	డోలా బాలవీరాంజనేయస్వామి (సాంఘిక సంక్షేమశాఖ మంత్రి)
అల్లూరి సీతారామరాజు	గుమ్మడి సంధ్యారాణి (స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి)
అనకాపల్లి	కొల్లు రవీంద్ర (గనులు, ఆబ్కారీ మంత్రి)
కాకినాడ	పొంగూరు నారాయణ (మునిసిపల్ శాఖ మంత్రి)
తూర్పు గోదావరి	నిమ్మల రామానాయుడు (జలవనరులశాఖ మంత్రి)
డాక్టర్ బిఆర్ అంబేద్కర్	కింజరాపు అచ్చెన్నాయుడు (వ్యవసాయశాఖ మంత్రి)
ఏలూరు	నాదెండ్ల మనోహర్ (సివిల్ సప్లై శాఖ మంత్రి)
పశ్చిమ గోదావరి	గొట్టిపాటి రవికుమార్ (విద్యుత్తు శాఖ మంత్రి)
ఎన్‌టిఆర్	సత్యకుమార్ యాదవ్(వైద్యఆరోగ్యశాఖ మంత్రి)
కృష్ణా	వాసంశెట్టి సుభాష్ (కార్మికశాఖ మంత్రి)
పల్నాడు	గొట్టిపాటి రవికుమార్ (విద్యుత్తు శాఖ మంత్రి)
గుంటూరు	కందుల దుర్గేష్ (పర్యాటక శాఖ మంత్రి)
బాపట్ల	కొలుసు పార్థసారథి (గృహ నిర్మాణ శాఖ మంత్రి)
ప్రకాశం	ఆనం రామనారాయణరెడ్డి (దేవాదాయశాఖ మంత్రి)
నెల్లూరు	మహమ్మద్ ఫరూఖ్ (న్యాయశాఖ మంత్రి)
కర్నూలు	నిమ్మల రామానాయుడు (జలవనరులశాఖ మంత్రి)
నంద్యాల	పయ్యావుల కేశవ్ (ఆర్థికశాఖ మంత్రి)
అనంతపురం	టిజి భరత్ (పరిశ్రమల శాఖ మంత్రి)
శ్రీసత్యసాయి	అనగాని సత్యప్రసాద్ (రెవెన్యూ శాఖ మంత్రి)
వైఎస్ఆర్ కడప	ఎస్ సవిత (బిసి సంక్షేమం శాఖ మంత్రి)
అన్నమయ్య	బిసి జనార్ధన్‌రెడ్డి (రోడ్లు ,భవనాల శాఖ మంత్రి)
తిరుపతి	అనగాని సత్యప్రసాద్ (రెవెన్యూ శాఖ మంత్రి)
చిత్తూరు	మందపల్లి రాం ప్రసాద్‌రెడ్డి (రవాణా శాఖ మంత్రి)

సాగునీటితోనే 'అనంత' అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

వృథాగా సముద్రంలోకి పోతోందన్నారు. ఈ నీటిని వినియోగించుకుంటే అనంతపురం జిల్లాలోని అన్ని చెరువులనూ పూర్తి స్థాయిలో నింపొచ్చని తెలిపారు. ఆంధ్ర సరిహద్దున వంద కిలోమీటర్ల కాలువను మూడు నెలల్లో కర్ణాటక ప్రభుత్వం ఆధునీకరిస్తే, ఆంధ్రప్రదేశ్ పాలకులు 14 సంవత్సరాలుగా పనులను పూర్తి చేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. తుంగభద్ర జలాశయం గేట్లు కొట్టుకుపోతే తాత్కాలిక మరమ్మతులు చేశారే తప్ప, పూర్తి స్థాయి పనులు చేయలేదని గుర్తు చేశారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు రూ.150 కోట్లు ఖర్చు చేస్తే తుంగభద్రకు పూర్తి స్థాయిలో కొత్త గేట్లు ఏర్పాటు చేయొచ్చన్నారు. అనంతపురం జిల్లాకు సాగు, తాగు నీటిని పూర్తి స్థాయిలో అందించేంత వరకు సిపిఎం పోరాడుతుందని తేల్చి చెప్పారు. బస్సు యాత్ర సందర్భంగా ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని సాగునీటి కాలువలనూ పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. సాగునీటి కోసం ఈ నెల 21న అనంతపురం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా చేపడతామన్నారు. ప్రజలు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్ర కుమార్, జిల్లా కమిటీ సభ్యులు; రైతు సంఘం; ఎస్ఎఫ్ఐ నాయకులు, స్థానిక నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

అభిజిత్ ఫెర్రోటెక్‌ను తెరిపించాలి

- సిఐటియు రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పారిశ్రామిక వివాదాల చట్టంలో నిబంధనలను ఉల్లంఘిస్తూ అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లో మూసివేసిన అభిజిత్ ఫెర్రోటెక్ పరిశ్రమను వెంటనే తెరిపించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. వెయ్యిమంది కార్మికుల ఉపాధి కాపాడాలని, యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అభిజిత్ వంటి సంఘటిత పరిశ్రమల్లో కూడా కంపెనీ కార్మికులుగా గుర్తించకుండా 12 సంవత్సరాల నుండి వారిని నిలువుదోపిడీ చేసిందని తెలిపారు. అయినా టిడిపి, వైసిపిలో స్పందనలేదని విమర్శించారు. కార్మికులు కూడా ఈ ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక నైజాన్ని గుర్తించాలని, ప్రభుత్వాలు కల్పించే భ్రమలకు లోనుకాకుండా సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాడాలని, లేదంటే యాజమాన్యాల నిలువుదోపిడీ కొనసాగుతుందని పేర్కొన్నారు. పరిశ్రమలకు భూములిచ్చిన వారు తమ భూములు కోల్పోవడం మినహా ఆ కుటుంబాలకు చెందిన కార్మికుల కనీస చట్టపర హక్కులు అమలు కాకపోవడం రాష్ట్రంలో కనబడుతోందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యజమానులకు అనుకూలంగా ఉంటూ కార్మికుల ప్రయోజనాలను విస్మరిస్తున్నాయని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడటం మినహా మరోమార్గం లేదని అన్నారు. అభిజిత్ ఫెర్రోటెక్ పరిశ్రమ కార్మికులకు సిఐటియు అండగా నిలబడుతుందని తెలిపారు.

ఏనుగుల దాడిలో రైతు దుర్మరణం

- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు

ప్రజాశక్తి-పీలేరు (అన్నమయ్య జిల్లా)

చిన్న రాజారెడ్డి (ఫైల్)

ఏనుగుల దాడిలో రైతు దుర్మరణం చెందిన ఘటన అన్నమయ్య జిల్లా పీలేరులో మంగళవారం చోటు చేసుకుంది. ఘటనపై స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కాకులారంపల్లి పంచాయతీ బందార్లపల్లికి చెందిన రైతు మోపిరెడ్డి రాజారెడ్డి (62) మంగళవారం ఉదయం తన ఆవులు తోలుకుని పొలం వద్దకు వెళ్లారు. వర్షం కురుస్తుండడంతో తన వెంట తీసుకెళ్లిన గొడుగును తెరవడంతో సమీపంలోని పొదల్లో ఉన్న ఏగుల గుంపు రైతుపై దాడి చేసింది. రైతు ప్రాణ భయంతో కేకల పెట్టడంతో అక్కడికి దగ్గరలోని పొలంలో ఇల్లు కట్టుకుని ఉన్న మరో రైతు చూసి, ఊరి ప్రజలకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. పీలేరు తహశీల్దారు భీమేశ్వరరావు, ఎస్ఐ బాలకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, అటవీ శాఖ ఉద్యోగులు, సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే రాజారెడ్డి మృతి చెందారు. 16 ఏనుగులతో కూడిన గుంపు ఘటనా స్థలానికి సమీపంలోని పీలేరు సింగల్ విండో మాజీ అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి మామిడి తోటలో సంచరిస్తున్నట్లు గమనించారు. స్థానికులతో పాటు సమీప గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళనకు లోనయ్యారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

నర్సరీ దిగ్గజం చంటియ్య ఇకలేరు

ప్రజాశక్తి- కడియం(తూర్పు గోదావరి జిల్లా)

చంటియ్య(ఫైల్)

శ్రీ సత్య దేవా నర్సరీ అధినేత, కడియం నర్సరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పుల్లా సత్యనారాయణ (చంటియ్య) (57) గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం అర్ధరాత్రి తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంకలోని తన ఇంట్లోనే కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు పుల్లా పెద సత్యనారాయణ నర్సరీ రంగంలోనే కొనసాగుతున్నారు. చంటియ్య మృతికి సంతాపంగా కడియం మండలంలోని నర్సరీల్లో ఎగుమతులను నిలిపేశారు. ఆయన అంత్యక్రియలు కడియపులంకలో మంగళవారం నిర్వహించారు. చంటియ్య మృతి పట్ల రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు, ఇండియన్ నర్సరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం, పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పల్ల సత్యనారాయణమూర్తి తదితరులు సంతాపం తెలిపారు.

అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- రెండో రోజూ కొనసాగిన కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - అచ్యుతాపురం (అనకాపల్లి)

కార్మికుల ఆందోళనను ఉద్దేశించి మాట్లాడుతున్న కోటేశ్వరరావు

అభిజిత్ ఫెర్రో టెక్ పరిశ్రమను మూసివేసిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ కార్మికులు రెండో రోజైన మంగళవారమూ ఆందోళన కొనసాగించారు. తొలుత కంపెనీ ప్రధాన గేటు వద్ద నిరసన చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి ఎపిఐఐసి జోనల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జోనల్ మేనేజర్ కె హరిప్రసాద్‌రావుకు వినతిపత్రం అందజేసి తమ సమస్యలను తెలియజేశారు. కార్మికుల ఆందోళనను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు చెప్పకుండా చట్ట వ్యతిరేకంగా అక్రమంగా లే ఆఫ్ ప్రకటించడం అన్యాయమన్నారు. అభిజిత్ యాజమాన్యం ఏనాడూ కార్మిక చట్టాలను అమలు చేయలేదన్నారు.

కనీస వేతనాలు ఇవ్వకపోయినా, ఇతర సౌకర్యాలు కల్పించకపోయినా కార్మికులు పనిచేస్తూ వచ్చారన్నారు. ఎస్ఇజెడ్‌లోని మైతాన్, సుందరం ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీల కంటే అభిజిత్‌లో పనిచేస్తున్న కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. గతంలో ఆందోళన చేసినప్పుడు డస్ట్ అలవెన్స్, హీట్ అలవెన్స్ ఇస్తామని అంగీకరించి నేటి వరకు అమలు చేయకుండా యాజమాన్యం మాట తప్పిందన్నారు. ప్రతినెలా జీతాలు సక్రమంగా చెల్లించడం లేదని, ఈ ఏడాది దసరా బోనస్ కూడా ఇవ్వలేదని తెలిపారు. కోవిడ్ కాలంలో డ్యూటీకి రాలేని పరిస్థితుల్లోనూ ఈ కంపెనీలో కార్మికులతో బలవంతంగా పని చేయించుకున్నారని గుర్తుచేశారు. కంపెనీ కార్మికులను తొలగించినప్పటికీ కూటమి ప్రభుత్వం నోరు మెదపకుండా ప్రేక్షక పాత్ర వహించడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. యాజమాన్యం, ప్రభుత్వం తీరుతో నేడు వెయ్యి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వెంటనే యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకువాలని డిమాండ్ చేశారు. ఐక్య పోరాటాలతో సమస్యను పరిష్కరించుకోవాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కన్వీనర్ కె సోమునాయుడు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రి అప్పారావు పాల్గొన్నారు.

రేపు గరుడ సేవ

ప్రజాశక్తి - తిరుమల

అక్టోబరు 17న తిరుమల శ్రీవారి ఆలయంలో పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరగనుంది. ప్రతినెలా పౌర్ణమి నాడు టిటిడి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల నడుమ శ్రీమలయప్ప స్వామివారిని గరుడ వాహనంపై తిరుమాడ వీధులలో ఊరేగించనున్నారు.

రుయాలో గుండె జబ్బులు విభాగాన్ని ప్రారంభించాలి : చింతామోహన్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

పేదల ఆస్పత్రిగా పేరు గడిచిన తిరుపతి రుయా ఆసుపత్రిలో గుండె జబ్బుల విభాగాన్ని వెంటనే ప్రారంభించాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. స్థానిక రుయా ఆస్పత్రి వద్ద మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్యులకు పెద్దపీట వేస్తామని టిటిడి ఇఒ పదేపదే ప్రకటిస్తున్నారని, సామాన్యులు, పేదలు చికిత్స తీసుకునే రుయా ఆస్పత్రిలో గుండె జబ్బుల విభాగాన్ని పునరుద్ధరించకపోవడం శోచనీయమన్నారు. నెలలోపు గుండె జబ్బుల విభాగాన్ని పునరుద్ధరించకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యార్లపల్లి గోపి, తేజవతి, శోభ పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత

- సామూహిక అత్యాచార ఘటనలో 48 గంటల్లో నిందితుల అరెస్టు : హోంశాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. అత్యాచారాలు, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఏమాత్రం వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. సచివాలయంలో డిజిపి ద్వారకా తిరుమలరావు, లా అండ్ ఆర్డర్ ఐజి శ్రీకాంత్‌తో కలిసి మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ తరచూ సిఎం చంద్రబాబు.. డిజిపి, పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 12న శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం బాధాకరమన్నారు. అయితే ఈ కేసుకు సంబంధించిన నిందితులను 48 గంటల్లోనే పట్టుకుని రిమాండ్‌కు పంపామన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై, తిరుమలలో బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసే పనుల్లో పోలీస్ యంత్రాంగమంతా నిమగ్నమై ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ఐదుగురు నిందితులను పట్టుకున్నారన్నారు. వీరిలో ఒకరు 14వ సంవత్సరం నుంచే పలు అత్యాచార కేసులు, దొంగతనాల్లో ప్రమేయం ఉన్న నేరచరితుడున్నాడని, అతనిపై 37 కేసుల వరకు నమోదైనట్లు వెల్లడించారు. అలాగే బాపట్ల జిల్లాలో ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన కేసుకు సంబంధించిన నిందితులను 42 గంటల్లో పట్టుకున్నామన్నారు. ఈ రెండు కేసుల విషయంలో దోషులకు తక్షణమే కఠిన శిక్షలు పడేలా చూడాలనే ఉద్దేశంతో ప్రత్యేక కోర్టుకు అప్పగించి విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకనుగుణంగా హైకోర్టుకు ఒక లేఖను కూడా రాశామన్నారు. శాంతి భద్రతలను మరింత పటిష్టంగా అమలు పర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్లలో సిసి కెమెరాలను పోలీస్ శాఖతో అనుసంధానం చేస్తే వెంటనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. పోలీస్ సహకారం అవసరమైన పక్షంలో 112 లేదా 100కు ఫోన్ చేయాలని హోంమంత్రి అనిత విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అవసరమైతే వారికి భద్రత కూడా కల్పిస్తామని తెలిపారు.

పెట్టుబడి సాయం కోసం రైతుల ధర్నా

ప్రజాశక్తి - నరసాపురం (పశ్చిమ గోదావరి జిల్లా)

నరసాపురంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

అన్నదాత సుఖీభవ కింద వ్యవసాయ పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఎరువులు, పురుగు మందులు, కోత యంత్రాలు, ఇతర పెట్టుబడులు అధికంగా పెరిగిపోయాయని తెలిపారు. పంటల పెట్టుబడి, కౌలు చెల్లింపు కోసం అప్పులు చేసి అధిక వడ్డీలు కడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి సాయం నిమిత్తం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి ఎకరాకు రూ.20 వేలు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని, ఈ క్రాప్ అయిన కౌలు రైతులతోపాటు..ఈ క్రాప్ అవ్వని కౌలు రైతులను గుర్తించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ రాజరాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

వైభవంగా 'పైడితల్లి' సిరిమానోత్సవం

- పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన విజయనగరం పైడితల్లమ్మ వారి సిరిమానోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. పైడితల్లి ఆలయం వద్ద సిరిమాను రథాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మధ్యాహ్నం 3.45 గంటలకు తాడులాగి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. అమ్మవారికి ప్రతిరూపంగా భావించే పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమానును అధిరోహించారు. ఎప్పటిలాగే పాలధార, అంజలి రథం, తెల్ల ఏనుగు, బెస్తవారి వల ముందు నడిచాయి. ఆలయ పూజారి వెంకటరావు సిరిమానుపై పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి కోట వరకు మూడుసార్లు ఊరేగి, సందర్శలకు దర్శనమిచ్చారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, ఆర్‌డిఒ తదితరులు సిరిమానోత్సవంలో అగ్రభాగాన నిలుస్తూ ఆలయానికి, కోటకు ముమ్మారు తిరిగారు. జిల్లా నలుమూలలతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది జనం తరలివచ్చారు. సిరిమానోత్సవాన్ని అమ్మవారి ఆలయ అనువంశిక ధర్మకర్త, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విశాఖ ఎంపి భరత్, స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఉండి ఎమ్మెల్యే రఘురామరాజు తదితరులు కోట బురుజుపైనుంచి, శాసన మండలి ప్రతిపక్ష నేత మంత్రి బొత్స సత్యనారాయణ, ఆయన కుటుంబ సభ్యులు, వైసిపి మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణ నుంచి తిలకించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, సినీనటుడు సుమన్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

జియో భారత్ నుంచి రెండు కొత్త ఫీచర్ ఫోన్లు

న్యూఢిల్లీ : రిలయన్స్ జియో చాలా కాలం తర్వాత రెండు ఫీచర్ ఫోన్లను విడుదల చేసింది. 2జి వినియోగదారులను 4జికి మళ్లించే లక్ష్యంతో జియోభారత్ సిరీస్ వి3, వి4 ఫోన్స్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. వీటి ధరను రూ.1,099గా నిర్ణయించింది. రూ.123 రీఛార్జ్ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 14 జిబి వరకు డేటా అందిస్తున్నట్లు ఆ కంపెనీ తెలిపింది.

ఉషా నుంచి వినూత్న వాటర్ హీటర్లు

న్యూఢిల్లీ : పండుగ సీజన్ పురస్కరించుకుని మూడు వినూత్న వాటర్ హీటర్లను ఆవిష్కరించినట్లు ఉషా సంస్థ తెలిపింది. ఉషా ఆక్వా హారిజన్, ఉషా సైలాండ్రా, ఉషా అక్వెరా స్మార్ట్ వాటర్ హీటర్ పేర్లతో వీటిని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. కనీసం 15 నుంచి 35 లీటర్ల సామర్థ్యం కలిగిన వీటి ప్రారంభ ధరను రూ.13,490గా నిర్ణయించింది.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ కార్యాలయం : కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జనరల్ ఏ.కె వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబాయి-400097 www.kotak.com

వేలం-ప్రకటన

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది. [illegible]

తేదీ: 25-అక్టోబర్-2024, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్ఐడి	కస్టమరు పేరు	రాష్ట్రం	ఊరి ప్రదేశం	శాఖ పేరు	స్థూల బరువు	వేలం తేదీ
GLN3332524	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	325.00	25-10-2024 తేదీ/తదుపరి
GLN3359304	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	287.10	25-10-2024 తేదీ/తదుపరి
GLN3166307	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	266.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN3155653	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	257.30	25-10-2024 తేదీ/తదుపరి
GLN2822639	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	273.50	25-10-2024 తేదీ/తదుపరి
GLN3309368	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	127.40	25-10-2024 తేదీ/తదుపరి
GLN2917838	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	157.50	25-10-2024 తేదీ/తదుపరి
GLN3240182	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	126.60	25-10-2024 తేదీ/తదుపరి
GLN2817679	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	127.60	25-10-2024 తేదీ/తదుపరి
GLN3227521	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	109.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3236113	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	103.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN3173903	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	106.10	25-10-2024 తేదీ/తదుపరి
GLN2950119	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	104.10	25-10-2024 తేదీ/తదుపరి
GLN3168383	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	105.80	25-10-2024 తేదీ/తదుపరి
GLN3290543	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	91.60	25-10-2024 తేదీ/తదుపరి
GLN3082037	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	88.80	25-10-2024 తేదీ/తదుపరి
GLN3376624	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	99.60	25-10-2024 తేదీ/తదుపరి
GLN2995635	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	106.30	25-10-2024 తేదీ/తదుపరి
GLN3094119	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	82.00	25-10-2024 తేదీ/తదుపరి
GLN3353159	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	72.40	25-10-2024 తేదీ/తదుపరి
GLN3336696	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	61.40	25-10-2024 తేదీ/తదుపరి
GLN3254010	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	65.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3172169	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	68.85	25-10-2024 తేదీ/తదుపరి
GLN3218982	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	64.40	25-10-2024 తేదీ/తదుపరి
GLN3083617	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	67.54	25-10-2024 తేదీ/తదుపరి
GLN3347087	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	61.10	25-10-2024 తేదీ/తదుపరి
GLN3022378	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	63.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN3326582	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	45.40	25-10-2024 తేదీ/తదుపరి
GLN3162335	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	48.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3386685	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	46.70	25-10-2024 తేదీ/తదుపరి
GLN3347333	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	39.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN3283765	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	55.80	25-10-2024 తేదీ/తదుపరి
GLN3033613	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	46.30	25-10-2024 తేదీ/తదుపరి
GLN3327583	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	38.00	25-10-2024 తేదీ/తదుపరి
GLN3330199	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	39.30	25-10-2024 తేదీ/తదుపరి
GLN3331504	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	39.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3350662	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	32.50	25-10-2024 తేదీ/తదుపరి
GLN3379912	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	32.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3127343	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	48.00	25-10-2024 తేదీ/తదుపరి
GLN3196599	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	35.80	25-10-2024 తేదీ/తదుపరి
GLN3073985	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	35.80	25-10-2024 తేదీ/తదుపరి
GLN3317147	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	41.70	25-10-2024 తేదీ/తదుపరి
GLN3335010	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	33.69	25-10-2024 తేదీ/తదుపరి
GLN3134623	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	31.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3329716	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	31.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3352568	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	25.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3258289	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	31.30	25-10-2024 తేదీ/తదుపరి
GLN3317089	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	24.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3174846	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	26.50	25-10-2024 తేదీ/తదుపరి
GLN3011915	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	25.70	25-10-2024 తేదీ/తదుపరి
GLN3091420	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	25.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN2824139	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	32.70	25-10-2024 తేదీ/తదుపరి
GLN3191704	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	26.60	25-10-2024 తేదీ/తదుపరి
GLN3357558	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	20.80	25-10-2024 తేదీ/తదుపరి
GLN2980140	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	24.80	25-10-2024 తేదీ/తదుపరి
GLN3173121	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	23.70	25-10-2024 తేదీ/తదుపరి
GLN3118120	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	20.00	25-10-2024 తేదీ/తదుపరి
GLN3371206	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	17.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3228112	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	19.40	25-10-2024 తేదీ/తదుపరి
GLN3097521	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	28.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3170129	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	19.40	25-10-2024 తేదీ/తదుపరి
GLN3346390	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	19.50	25-10-2024 తేదీ/తదుపరి
GLN3352051	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	24.00	25-10-2024 తేదీ/తదుపరి
GLN2976630	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	24.10	25-10-2024 తేదీ/తదుపరి
GLN3080276	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	21.40	25-10-2024 తేదీ/తదుపరి
GLN3143311	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	20.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3177569	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	19.30	25-10-2024 తేదీ/తదుపరి
GLN3327208	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	15.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN3304754	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	20.60	25-10-2024 తేదీ/తదుపరి
GLN3235556	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	17.70	25-10-2024 తేదీ/తదుపరి
GLN3373491	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	16.80	25-10-2024 తేదీ/తదుపరి
GLN3345085	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	16.50	25-10-2024 తేదీ/తదుపరి
GLN3176534	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	17.50	25-10-2024 తేదీ/తదుపరి
GLN3188152	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	17.00	25-10-2024 తేదీ/తదుపరి
GLN3239545	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	18.30	25-10-2024 తేదీ/తదుపరి
GLN3255417	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	19.70	25-10-2024 తేదీ/తదుపరి
GLN3172173	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	14.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN3369070	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	13.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN3258366	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	12.60	25-10-2024 తేదీ/తదుపరి
GLN3347241	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	12.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN2815792	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	17.40	25-10-2024 తేదీ/తదుపరి
GLN3164602	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	14.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN2987408	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	18.00	25-10-2024 తేదీ/తదుపరి
GLN3142402	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	12.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3200611	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	12.10	25-10-2024 తేదీ/తదుపరి
GLN3094070	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	11.60	25-10-2024 తేదీ/తదుపరి
GLN3343493	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	10.00	25-10-2024 తేదీ/తదుపరి
GLN3017124	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	16.30	25-10-2024 తేదీ/తదుపరి
GLN3387763	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	9.50	25-10-2024 తేదీ/తదుపరి
GLN3363875	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	9.70	25-10-2024 తేదీ/తదుపరి
GLN3179445	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	8.80	25-10-2024 తేదీ/తదుపరి
GLN3174639	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	8.70	25-10-2024 తేదీ/తదుపరి
GLN3096351	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	7.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN3254416	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	9.20	25-10-2024 తేదీ/తదుపరి
GLN3363783	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	7.90	25-10-2024 తేదీ/తదుపరి
GLN3164298	[illegible]	ఆం.ప్ర	విజయవాడ	[illegible]	6.70	25-10-2024 తేదీ/తదుపరి

[illegible]

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, ఫోన్-9110330228

విజయ డెయిరీలో అక్రమాలను బహిర్గతం చేస్తాం : ఎమ్మెల్యే అఖిలప్రియ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విజయపాల డెయిరీలో జరుగుతున్న అక్రమాలు త్వరలో మీడియా ముందు బహిర్గతం చేస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. నంద్యాల విజయపాల డెయిరీలో మాజీ సిఎం తారక రామారావు శిలాఫలకాన్ని తొలగించారన్న సమాచారంతో సంఘటనా స్థలాన్ని ఆమె పరిశీలించారు. చైర్మన్ ఛాంబర్‌లో సిఎం చంద్రబాబు నాయుడు ఫొటో లేకపోవడం, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో ఉండడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఫొటో తీయించి చంద్రబాబు ఫొటో పెట్టించారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ.. 'సిబ్బందిని ఎలా తొలగిస్తారు..? టెండర్లు పిలవకుండా మిషన్లను ఎలా కొనుగోలు చేస్తారు..?' అని ప్రశ్నించారు. డెయిరీలో జరుగుతున్న అక్రమాలను త్వరలో బహిర్గతం చేస్తామన్నారు.

ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు

- టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్ వెల్లడి

న్యూఢిల్లీ : వచ్చే ఐదేళ్లలో తయారీ రంగంలో టాటా గ్రూపు 5 లక్షల ఉద్యోగాలను సృష్టించనుందని ఆ గ్రూపు ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ తెలిపారు. సెమీ కండక్టర్, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీ, సంబంధిత రంగాల్లో అధికంగా ఈ ఉద్యోగాలు రానున్నాయన్నారు. తయారీ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాల సృష్టి జరగకుండా అభివృద్ధి చెందిన దేశంగా మారడం అంత సులువు కాదని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో సెమీ కండక్టర్, ప్రెసిషన్ మానుఫాక్చరింగ్, అసెంబ్లీ, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీలు, సంబంధిత రంగాల్లో టాటా గ్రూపు పెట్టుబడుల ద్వారా కొత్త ఉద్యోగాలను సృష్టించనుందన్నారు. సెమీ కండక్టర్ వంటి తయారీ రంగాల్లో వచ్చే ప్రతీ ఉద్యోగానికి పరోక్షంగా 8-10 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలున్నాయన్నారు.

భర్తపై కోపంతో దారుణం

- పిల్లలకు విషమిచ్చిన తల్లి ఆత్మహత్యాయత్నం
- ఇద్దరు కుమారులు మృతి

ప్రజాశక్తి - సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా)

రుషి, బాలాజీ (ఫైల్ ఫొటో)

శ్రీకాకుళంలో దారుణం చోటుచేసుకుంది. అల్లారుముద్దుగా పెంచుకున్న తన ఇద్దరు పిల్లలకు భర్తపై కోపంతో విషమిచ్చి తానూ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనలో చిన్నారులిద్దరూ మృతి చెందగా, తల్లి చికిత్స పొందుతున్నారు. ఈ హృదయ విదారక సంఘటన సంతబొమ్మాళి మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మలగాం పంచాయతీ పరిధిలోని కుముందవానిపేటకు చెందిన డెక్కల రాజుతో అదే గ్రామానికి చెందిన దుర్గకు 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి రుషి (10), బాలాజీ (8) కుమారులు ఉన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఒక హోటల్‌లో రాజు పని చేస్తున్నారు. దసరా పత్రి వారాలు కావడంతో భోజనాలకు రావాలని దుర్గను ఆమె తమ్ముడు హరి తన ఇంటికి పిలిచారు. ఉదయం వస్తానన్న అక్క రాకపోవడంతో దుర్గ ఇంటికి ఆయన వెళ్లారు. ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే ఇద్దరు చిన్నారులు విగతజీవులుగా పడి ఉన్నారు. కొన ఊపిరితో ఉన్న దుర్గను చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. తన భర్త సరిగా చూడకపోవడం వల్లే జీవితంపై విరక్తి కలిగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని, పిల్లలకు కూల్‌డ్రింక్‌లో విషం కలిపి ఇచ్చానని దుర్గ తెలిపారు. టెక్కలి రూరల్ సిఐ శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పిల్లల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సంపాదకీయం

రాజ్యం క్రూరత్వం

మానవ హక్కుల కార్యకర్త, విద్యా వేత్త ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా (57) మృతి అత్యంత బాధాకరం. 90 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్న ఆయన ఎటువంటి నేరం చేయకుండానే అత్యంత క్రూరమైన అండాసెల్‌లో దాదాపు దశాబ్దం పాటు అన్యాయంగా జైలులో మగ్గారు. బొంబాయి హైకోర్టు తీర్పుతో నిర్దోషిగా విడుదలైనా జైలులో క్షీణించిన ఆరోగ్యం ఏడు నెలలకే ఆయనను బలి తీసుకుంది. ఆయన మరణం కేంద్రంలోని నిరంకుశ మోడీ ప్రభుత్వ క్రూరత్వానికి ఒక తిరుగులేని దృష్టాంతం. ఏళ్ల తరబడి జైలులో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేయడం, కోర్టులు పదే పదే బెయిలు నిరాకరించడం, అనేక ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టిన ఆయనకు సకాలంలో చికిత్స అందించేందుకు జైలు అధికారులు నిరాకరించడమే దీనికంతటికీ కారణం. కాబట్టి ఆయనది సహజ మరణం అనేదానికన్నా వ్యవస్థీకృత హత్య అనడమే సముచితం.

ప్రశ్నించే గొంతుల్ని అణచివేయడమే ధ్యేయంగా పెట్టుకుని కాషాయ సర్కారు తీసుకొచ్చిన అత్యంత దారుణమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ) కింద 2014లో సాయిబాబాను అరెస్టు చేసింది. బ్రిటీష్ కాలం నాటి కాలాపానీ, మాండాలే జైళ్లను తలపించే ఆధునిక నరకకూపం అండా సెల్‌లో కరడుగట్టిన తీవ్రవాదుల పట్ల వ్యవహరించినట్లుగా సాయిబాబా పట్ల వ్యవహరించారు. తన కన్నతల్లి కేన్సర్‌తో చావు బతుకుల మధ్య ఉన్నా... చివరికి కన్నుమూసినా అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకుసైతం పెరోల్ ఇవ్వలేదు. హత్యలు, అత్యాచార కేసుల్లో దోషిగా జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా బాబాకు మూడేళ్లలోనే 250 రోజులకు పైగా పెరోల్ ఇచ్చి... పంజాబ్, రాజస్థాన్, హర్యానా ఎన్నికల్లో ప్రచారం చేయించుకున్న కాషాయ పాలనలో సాయిబాబా దోషి కావడం వల్లే 3,588 రోజులు జైలు జీవితం గడిపారా? ఆయన నిర్దోషి అని ఒకటి కాదు ఏకంగా రెండుసార్లు బాంబే హైకోర్టు తీర్పిచ్చింది. రెండేళ్ల క్రితం తొలిసారి తీర్పిచ్చినప్పుడు ఆగమేఘాలపై సుప్రీం తలుపుతట్టి మహారాష్ట్ర ప్రభుత్వం స్టే తెచ్చుకుంది. దీంతో, మరోసారి బాంబే హైకోర్టు డివిజన్ బెంచ్ మళ్లీ మొదటి నుంచీ విచారణ జరిపి మావోయిస్టులతో ఆయనకు ఎటువంటి సంబంధాలు లేవు. అందుకు సంబంధించి ఆధారాలు అసలే లేవు. తక్షణం విడుదల చేయాలని ఆదేశించింది. ఆయన దోషి అంటూ గడ్చిరోలి సెషన్స్ కోర్టును, ఈ కేసును దర్యాప్తు చేసిన అధికారులను హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. ఇంగ్లీష్ డిపార్టుమెంట్‌లో ప్రొఫెసర్ అయిన సాయిబాబాను మొదట సస్పెండ్ చేసిన ఢిల్లీ యూనివర్సిటీ, ఆయనను దోషిగా కింది కోర్టు నిర్ధారించిన కొద్ది రోజులకే ఉద్యోగం నుంచి తొలగించింది. నిర్దోషిగా బయటకు వచ్చిన తర్వాత తిరిగి ఉద్యోగంలోకి తీసుకోడానికి తిరస్కరించింది. ఆ విధంగా తీరని క్షోభకు గురిచేసిన ఆ కుటుంబానికి ఏమి నష్టపరిహారం ఇస్తారు? ఆయన ఆరోగ్యం నాశనమయ్యేందుకు కారకులైన మహారాష్ట్ర పోలీసులకు, ప్రభుత్వానికి ఏ శిక్ష విధిస్తారు? ఆయనే కాదు ప్రశ్నించే గొంతుల్ని అణచివేయడం, తన దారికి వస్తే... అందలమెక్కించడం మోడీ సర్కారు ఏలుబడిలో నిర్లజ్జగా సాగిపోతోంది. వందమంది దోషులు శిక్ష తప్పించుకున్నా.. ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదన్న ప్రాథమిక న్యాయ సూత్రానికి, రాజ్యాంగంలోని జీవించే హక్కుకు, స్వేచ్ఛకు, సమానత్వానికి రాజ్యం నిలువునా తూట్లు పొడిచింది.

ఆదివాసీ ఉద్యమకారుడు 84 ఏళ్ల ఫాదర్ స్టాన్ స్వామి ఇదే కేసులో అరెస్టయి జైలులో 2021 జులైలో కన్నుమూశారు. మంచినీళ్లు కూడా తాగలేని స్థితిలో 10 రూపాయల సిప్పర్ కూడా ఇవ్వడానికి కోర్టులో అడ్డుపడిన పాలకులను ఏమనాలి? ఎల్గార్ పరిషద్ కేసులో సాయిబాబాతో బాటు అరెస్టయిన పాండు నరోటె (33) స్వైన్ ఫ్లూ కు సరైన వైద్యం అందక 2022 ఆగస్టులో చనిపోయారు. మానవ హక్కుల కార్యకర్త సుధా భరద్వాజ్‌ను సుదీర్ఘ పోరాటం తరువాత విడుదల చేశారు. జెఎన్‌యు విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్‌ను ఉపా చట్టం కింద అరెస్టు చేసి ఎలాంటి విచారణ లేకుండా నాలుగేళ్లుగా జైలులో మగ్గుతున్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించేవారి పట్ల, అసమ్మతి తెలియజేసేవారి పట్ల హిందూత్వ మితవాద ప్రభుత్వం ఎంత క్రూరంగా వ్యవహరిస్తుందో తెలుసుకోడానికి ఇవి కొన్ని మచ్చుతునకలు మాత్రమే. ఇంతమందిని బలిగొంటున్న, కన్నీళ్లు పెట్టిస్తున్న ఉపా కేసులు డొల్ల. 2014-22 మధ్య దేశవ్యాప్తంగా 8719 కేసులు పెడితే శిక్షలు పడినవి 222 మాత్రమే. 14,809 మందిని అరెస్టు చేస్తే నేరం రుజువైంది 356 మంది మీదే. న్యూస్ క్లిక్ పోర్టల్ వ్యవస్థాపక సంపాదకులు ప్రబీర్ పుర్కాయస్థపై ఉపా కేసు చెల్లదంటూ పాలకులపై అత్యున్నత న్యాయస్థానం చీవాట్లు పెట్టింది. ప్రజల జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలను హరిస్తున్న 'ఉపా' వంటి క్రూర చట్టాలను ప్రభుత్వం నిర్లజ్జగా కొనసాగిస్తూనే ఉంది. వీటిని తిప్పికొట్టేందుకు ప్రజాతంత్ర శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలి.

మహనీయుని మాట



సంపద సముద్రపు నీరు లాంటిది. మనం ఎంత ఎక్కువ తాగితే అంత ఎక్కువ దాహం అవుతుంది.

- ఆర్థర్ స్కోపెన్ హౌర్, జర్మన్ తత్వవేత్త.

ఉచిత ఇసుక ఎందుకు అమలు కావడంలేదు?

విశ్లేషణ

వంద రోజుల క్రితం జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలను బాగా ప్రభావితం చేసిన ప్రజా సమస్య ఇసుక సమస్య. తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడంలో ఉచిత ఇసుక హామీ కూడా కీలకమైంది. కొత్త ప్రభుత్వం ఏర్పడింది. అయినా ఇసుక సమస్య తీరలేదు. ఈ వంద రోజుల్లో స్వయంగా ముఖ్యమంత్రి మూడు సార్లు ఈ సమస్యపై సమీక్షించినా పరిస్థితుల్లో పెద్ద మార్పు లేదు. ఇసుక అందరికీ దొరకడంలేదని అందుకు కారణం వర్షాలు, వరదలని గత కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు చెప్పారు. వర్షాలు, వరదలు వచ్చిన ప్రాంతాల్లోనే కాదు అవి అంతగా లేని ప్రాంతాల్లో కూడా ఈ సమస్య ఎందుకు వుందో ఆయన చెప్పలేదు. ప్రకృతి సహజ వనరులను వ్యాపార సరుకుగా మార్చిన ప్రపంచీకరణ విధానాల్లో ఈ సమస్య మూలముంది. సహజంగా దొరకాల్సిన ఇసుకను గత, ప్రస్తుత పాలక పార్టీలు వ్యాపార సరుకుగా మార్చి, కృత్రిమ కొరతను సృష్టించి, ఇతర రాష్ట్రాలకు తరలించి అక్రమంగా సొమ్ము చేసుకునే వనరుగా మార్చడంతో ఈ సమస్య కొనసాగుతున్నది. ఉచిత ఇసుక పేరు చెప్పి గతం కంటే రెట్టింపు ధర చేశారు. ఉచిత ఇసుక అంటూనే ప్రైవేటు వారికి, అధికారంలో ఉన్న వారి అనుయాయులకు రీచ్‌లు అప్ప గిస్తున్నారు. ఇది ఒక రకంగా మాఫియా. పాత ఎంఎల్‌ఏ పోయి కొత్త ఎంఎల్‌ఏ వచ్చారు. పాత ముఖం స్థానంలో కొత్త ముఖం. అంతే. ఉచిత ఇసుకకు జి.ఎస్.టి పేరుతో టెండర్లు పిలవడం ఏమిటి? ఆ విధానాలు మార్చకుండా ఇసుక సమస్య తీరుస్తామని చెప్పడం అతి పెద్ద అబద్ధం అవుతుంది.

వి. రాంభూపాల్

2014లో తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చారు. 'మన మహిళా సంఘాలే ఇసుకు అందిస్తాయి. దళారీ వ్యవస్థ వుండదు' అని ముఖ్యమంత్రిగా నాడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు ప్రకటించారు. డ్వాక్రా మహిళల ద్వారా ఈ విధానం అమలవుతుందని మెమో నెంబర్: 3066 (4.3.2016) విడుదల చేశారు. ఈ మెమో ప్రకారం 500 మీటర్ల సమీపం నుండి ఎడ్లబండ్లపై ఇసుకను తెచ్చుకునే వారికి ఈ ఉచిత ఇసుక విధానం అమలవుతుందని సన్నాయి నొక్కులు నొక్కడం ప్రారంభించారు. క్రమంగా ఉచిత ఇసుక విధానాన్ని మారుస్తూ వచ్చారు. ఈ ఒక్క విధానంపై అనాటి చంద్రబాబు ప్రభుత్వం 19 జీవోలను విడుదల చేసిందంటే ఆశ్చర్యపోతాము. ఉచిత ఇసుక విధానం డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయడమో, ఇసుక వాడకందార్లకు ఉపయోగపడడమో కాదు. పాలక పార్టీ నేతలకు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. ప్రభుత్వం ప్రకటించిన రీచ్‌లలో కాకుండా ఇతర చోట్ల అక్రమంగా తవ్వకాలు జరపడం మొదలైంది. కొరత సృష్టించి బ్లాక్‌లో అమ్మడం మొదలైంది. పొరుగున వున్న ఇతర రాష్ట్రాలకు పెద్ద ఎత్తున తరలించే వ్యాపార వనరుగా మారింది. ఈ వ్యవహారంపై నాడు జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్.జి.టి) తీవ్రంగా స్పందించి ప్రభుత్వంపై రూ.100 కోట్ల జరిమానా విధించింది. ప్రభుత్వ విధానాన్ని అమలు చేయడానికి ప్రయత్నించిన ఎమ్మార్వో వనజాక్షిపై నాటి తెలుగుదేశం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేసిన దాడి ఉచిత ఇసుక విధానం యొక్క డొల్లతనాన్ని, అక్రమ వ్యాపార తీవ్రతను బట్టబయలు చేసింది.

జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక టెండర్ల విధానాన్ని అమలు చేసింది. టెండర్ల ద్వారా కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీలు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఇసుకను అమ్మాలని జీవో ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎం.ఎస్.టి.సి ద్వారా గనుల శాఖ టెండర్లు నిర్వహించింది. ప్రతిమా ఇన్‌ఫ్రా లిమిటెడ్ 18 జిల్లాల్లో, జి.సి.కె.సి ప్రాజెక్టు-వర్కర్స్ ప్రైవేట్ లిమిటెడ్ 8 జిల్లాల్లో ఇసుక తవ్వకాలు చేయడానికి ఈ టెండర్లను దక్కించు కున్నాయి. వైసిపి ప్రభుత్వం 16.4.2021న జీవో నెంబర్ 21 విడుదల చేసింది. ఈ జీవోకు అనుగుణంగా జె.పి (జయప్రకాష్ పవర్) వెంచర్స్ రంగప్రవేశం చేసింది. అంతకు పూర్వం మైనింగ్ వ్యవహారాల్లో ఈ సంస్థకు ఎలాంటి అనుభవం లేదు. ఈ కంపెనీ 'మఘలో పుట్టి పుబ్బలో పోయే' అధికార పార్టీ నేతల బినామీ కంపెనీ అని ఆనాడే పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. టన్నుకు రూ.375గా ప్రభుత్వం నిర్ణయించింది. నిర్వహణ చార్జీల కింద మరో రూ.100 వసూళ్లు చేసుకోవచ్చని సవరణ చేసింది. ఈ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రూ.780 నుండి రూ.760 కోట్లు, ఐదేళ్లలో రూ.4 వేల కోట్ల నుండి రూ.3,825 కోట్లు ఆదాయం వస్తుందని లెక్కలేసి మరీ చెప్పారు. 2019 నుండి మూడు సార్లు ఇసుక విధానాన్ని సవరించారు. 110 ఇసుక ర్యాంపుల ద్వారా సుమారు 77 లక్షల టన్నులు, డీ సిల్టింగ్ పాయింట్స్ అంటూ మరో 42 కేంద్రాల ద్వారా 90 లక్షల టన్నుల ఇసుక తవ్వేందుకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. ఇసుక వాడకందార్లు నాణ్యమైన ఇసుకను ఏ ర్యాంప్ నుండైనా తెచ్చుకోవచ్చు అని విధానాన్ని మార్చారు. దీన్ని అవకాశంగా తీసుకుని ఎక్కడి నుంచి ఎక్కడికైనా తరలించడం మొదలు పెట్టారు. ఇసుక కొరత ఏర్పడింది. టన్ను రూ.375 కాస్తా 600 నుండి వెయ్యి రూపాయలకు పెరిగింది. అనేక ప్రాంతాల్లో బ్లాక్‌లో ట్రాక్టరుకు పది వేలు పెట్టి కొనాల్సి వచ్చింది. టెండర్లు దక్కించుకున్న సంస్థలే కాకుండా అనేక బినామీ కంపెనీలు యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు చేశాయి.

నదుల మధ్యలో పెద్ద యంత్రాలతో తవ్వకాలు చేయరాదనే నిబంధనలు తుంగలో తొక్కబడ్డాయి. అక్రమంగా ఇసుక తవ్వకాలు, తరలింపులు పెద్ద ఎత్తున పెరిగాయని, అనుమతులు లేకుండా జరుగుతున్న తవ్వకాలను నిలిపివేయాలని ఎన్.జి.టి ఉత్తర్వులు ఇచ్చింది. 2014-19 నాటి టిడిపి ప్రభుత్వానికి ఎన్.జి.టి వేసిన వంద కోట్ల అపరాధ రుసుము గురించి ప్రచారం చేసుకున్న వైసిపి తమ పాలనలో జరుగుతున్న అక్రమాల గురించి అదే సంస్థ ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేసింది. మన రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఈ సంవత్సరం మే నెలలో సుప్రీంకోర్టు ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయినా విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు, అక్రమ తరలింపు కొనసాగించింది. 2023 ఆగస్టు నాటికి 6.7 కోట్ల టన్నుల ఇసుక తవ్వకాలు జరిపినట్లు, దీని ద్వారా ప్రభుత్వానికి రూ. 2,300 కోట్లు ఆదాయం వచ్చినట్లు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. అక్రమ తవ్వకాలు, అనేక సబ్ కాంట్రాక్టు సంస్థల ద్వారా, మధ్యవర్తుల ద్వారా ఇష్టమొచ్చినట్లు రశీదులు ఇస్తున్న విషయంపై నాటి గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందిస్తూ ఎవరు తవ్వారు, ఎవరు రశీదు ఇచ్చారనేది మాకు ముఖ్యం కాదు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందా లేదా అనేదే మాకు ముఖ్యమన్నారు. మరి ఐదేళ్ళకు రూ.నాలుగు వేల కోట్లు ఆదాయం వస్తుందన్నారు కదా. రూ.2,300 కోట్లే ఎందుకు వచ్చిందో? మిగిలిన సొమ్ము ఎవరి జేబుల్లోకి పోయిందో ఆయన చెప్పలేదు. అప్పటి గనులశాఖ డైరెక్టర్ వి.జి.వెంకటరెడ్డి ఇసుక అక్రమాలపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్.ఇ.బి) అధికారులు 18 వేల కేసులు నమోదు చేసినట్లు, 6 లక్షల 36 వేల టన్నుల అక్రమ ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు అప్పట్లో ప్రకటించారు. ఈ అక్రమ వ్యాపారానికి కర్తలు నాటి వైసిపి పెద్దలు కాగా, కర్మ, క్రియ తానై చక్రం త్రిప్పిన ఈ వెంకటరెడ్డి ప్రస్తుతం జైల్లో వున్నారు.

తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సంవత్సరం జులై 8వ తేదీ నుండి ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చింది. నిర్వహణ చార్జీలు, సీనరేజ్ చార్జీలు మాత్రమే వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతుంది. కానీ ఆచరణలో వైసిపి ప్రభుత్వ హయాంలో ట్రాక్టరు ఇసుక ధర ఎంత వుందో దాదాపు అంతే ధర లేదా ఇంకా కొత్త ఎక్కువ ధర పెడితే తప్ప ఇసుక దొరకడంలేదు. గత ఇసుక కాంట్రాక్టర్లు అప్పటి వరకు నిల్వ కేంద్రాల్లో 40 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ ఉంచినట్లు, బ్యారేజీలు, రిజర్వాయర్లలో పూడికల ద్వారా 70-75 మెట్రిక్ టన్నుల ఇసుకను తవ్వి మూడు నెలల వరకు ఉచితంగా అందించనున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ మూడు నెలలకు కోటి టన్నుల ఇసుక అవసరం వుంటుందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. కూటమి ప్రభుత్వం కొలువుతీరి వంద రోజులు పూర్తయినా ఉచిత ఇసుక హామీ సక్రమంగా అమలు కావడంలేదు.

> సహజంగా దొరకాల్సిన ఇసుకను గత, ప్రస్తుత పాలక పార్టీలు వ్యాపార సరుకుగా మార్చి, కృత్రిమ కొరతను సృష్టించి, ఇతర రాష్ట్రాలకు తరలించి అక్రమంగా సొమ్ము చేసుకునే వనరుగా మార్చడంతో ఈ సమస్య కొనసాగుతున్నది. ఉచిత ఇసుక పేరు చెప్పి గతం కంటే రెట్టింపు ధర చేశారు. ఉచిత ఇసుక అంటూనే ప్రైవేటు వారికి, అధికారంలో ఉన్న వారి అనుయాయులకు రీచ్‌లు అప్పగిస్తున్నారు. ఇది ఒక రకంగా మాఫియా. పాత ఎంఎల్‌ఏ పోయి కొత్త ఎంఎల్‌ఏ వచ్చారు. పాత ముఖం స్థానంలో కొత్త ముఖం. అంతే. ఉచిత ఇసుకకు జి.ఎస్.టి పేరుతో టెండర్లు పిలవడం ఏమిటి? ఆ విధానాలు మార్చకుండా ఇసుక సమస్య తీరుస్తామని చెప్పడం అతి పెద్ద అబద్ధం అవుతుంది.

కూటమి ఇచ్చిన ఉచిత ఇసుక హామీ అమలుపై ప్రజల్లో అనేక ప్రశ్నలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వర్షాలు, వరదలు రావడంవల్ల తవ్వకాల సమస్య వుంటే అప్పటికే నిల్వ ఉన్న 40 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక ఎక్కడికి పోయింది? వైసిపి పాలనలో టెండర్లు దక్కించుకున్న ప్రతిమా ఇన్‌ఫ్రా లిమిటెడ్, జి.సి.కె.సి ప్రాజెక్టు- వర్కర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమీక్షించడం వెనుక రహస్యం ఏమిటి? గత ప్రభుత్వ కాలంలో జెపీ వెంచర్స్ ప్రభుత్వానికి బకాయిపెట్టిన రూ.700 కోట్లను ఇప్పటి వరకు ఎందుకు వసూళ్లు చేసేందుకు సిద్ధపడడంలేదు? రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇసుక అక్రమంగా పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నది అధికార పార్టీల నేతుల, వారి అనుచరులు కాదా? వారిని ఎందుకు ఈ ప్రభుత్వం నియంత్రించడంలేదు? ప్రభుత్వ అధినేతలు నోటితో ప్రజలకు ఒకటి, నొసటితో వారి అనుయాయులకు మరొకటి చెబుతున్నారా?

సంపాదించడం కోసమే రాజకీయాల్లోకి వస్తున్న కొత్త రకం రాజకీయ నాయకులు పెరుగుతున్న కొద్దీ, అవినీతి కూడా అనేక కొత్త రూపాల్లోకి మారుతుంది. గతం లాగా అరకొర అవినీతి పనులతో తమ ధన దాహం వీరికి తీరడంలేదు. అధికారంలోకి వచ్చిన రోజు నుండే తమ జేబుల్లోకి కోట్లకు కోట్లు వచ్చి పడాలనే తహతహ పెరిగిపోతున్నది. ఒక ప్రముఖ తెలుగు దినపత్రిక రాసినట్లు ఐదేళ్ళు ఆకలిగొన్న అక్రమ సంపాదన బకాసురుల కొద్దిమంది సమస్య కాదు ఇది. ఎంఎల్‌ఏ, ఎంపీ సీటు కోసం కోట్ల రూపాయలను విరాళాల పేరుతో తీసుకుంటూ, ఎన్నికల్లో గెలవడం కోసం మరిన్ని కోట్ల రూపాయలను ధారాళంగా ఖర్చు పెట్టమని చెబుతున్న పార్టీల అధినేతల విధానాల సమస్య ఇది. వందల, వేల కోట్లు ఖర్చు చేసి పదవులు దక్కించుకున్న వారు సులువైన కొత్త తరహా అవినీతి దారులుగా భూ కబ్జాలు, ఇసుక, మట్టి, రాయి, గాలి (పవన విద్యుత్) వాటిల్లో తమకు చేతనైనంత లూటీ చేస్తున్నారు. ముఖ్యమంత్రి కన్నెర్ర చేయడంతో, క్రమశిక్షణ కమిటీ సుభాషితాలతో ఈ అక్రమాలు ఎలా పరిష్కారం అవుతాయి? అందుకే తమ మాటలకు, చేతలకు మధ్య వున్న తేడాలను జనం గుర్తించకుండా వుండేందుకు పక్కదారి పట్టించే రాజకీయాలను ఆశ్రయిస్తున్నారు. తాజాగా తిరుపతి లడ్డు వివాదం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎత్తుకున్న సనాతన ధర్మ నినాదం అందులో భాగమే. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా, పెరుగుతున్న సరుకుల ధరలను నియంత్రించకుండా, నాయకుల దందాగిరిని ఆపకుండా ప్రజల దృష్టిని మళ్ళించే ట్రిక్కులు కొంతకాలం పనికి వస్తాయేమోగానీ, అవే శాశ్వతమనకుంటే 'వేషము మార్చెనూ...భాషను మార్చెనూ..మోసము నేర్చెనూ..అయినా మనిషి మారలేదు, అతని కాంక్ష తీరలేదు' అని ప్రజలు గుర్తించడానికి ఎక్కువ కాలం పట్టదు.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

ఉద్యోగులు-మానసిక ఆరోగ్య ప్రాధాన్యత

సమస్య

డా. పి.వి.రాధిక

> మానసిక అనారోగ్యంతో వున్న వారికి సరైన మద్దతు లేకపోవడం వలన వారి ఆత్మవిశ్వాసం, పనిలో ఆనందం, పని సామర్థ్యం, ఉపాధి పొందే సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పేలవమైన మానసిక ఆరోగ్యం, కుంగుబాటు, ఆందోళన అనేవి...పని తీరు తగ్గడానికి, పనికి దూరంగా ఉంటానికి కారణమౌతాయి.

'**ఆ**రోగ్యం అంటే పూర్తిగా శారీరక, మానసిక దృఢత్వం. సామాజిక శ్రేయస్సు కలిగి ఉండటం. అంతే కానీ కేవలం వ్యాధి, బలహీనత లేకపోవటం కాదు' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి డైరెక్టర్ జనరల్, ప్రఖ్యాత మానసిక శాస్త్రవేత్త, వైద్యుడు జార్జ్ బ్రోక్ చిషోల్మ్ చెప్పారు. నేటి సమాజ పరిస్థితులకు అద్దం పట్టే వాక్యమిది. చాలా మందికి శారీరక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు, చికిత్సా ఎంపికలు తెలిసినప్పటికీ, వారి మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియదు.

ప్రతి వ్యక్తీ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. తద్వారా పటిష్టమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచుకోగలుగుతారు. ఇది ఒక అంశమైతే, మానసిక ఆరోగ్యం ప్రధాన మానవ హక్కు. మానవ మనుగడలో, సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది.

ప్రపంచ జనాభాలో 60 శాతం మంది ఉద్యోగ రంగంలో ఉన్నారు. ఈ మేరకు ఉద్యోగ ప్రదేశాలలో మానసిక ఆరోగ్య ప్రమాదాలను గుర్తించి, నివారించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ అందరినీ హెచ్చరిస్తోంది.

గత సంవత్సరం, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి "జాతీయ పురోగతి" కోసం యువత వారానికి 70 గంటలు పని చేయాలని సూచించారు. అమెరికాలో టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్, మనిషి తన వృత్తిలో విజయవంతం కావడానికి వారానికి 100 గంటలు పని చేయాలని సూచించారు. కానీ దీర్ఘ కాలం విశ్రాంతి లేకుండా పని చేయటం వాస్తవానికి మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతికూలమైనదని మానసిక శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైంది.

దానికి తార్కాణం ఈ మధ్య ఎర్నెస్ట్ యంగ్ కంపెనీలో ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న 26 ఏళ్ల అన్నా సెబాస్టియన్ పెరైల్ పని ఒత్తిడి వలన మరణించటం దేశమంతా సంచలనం కలిగించింది. అదే విధంగా, మరో సంఘటనలో ఉద్యోగిని బ్యాంకులో పని చేస్తుండగా కుప్పకూలి మృతి చెందిన సంఘటన ఉత్తరప్రదేశ్ లక్నోలో జరిగింది. ఈ సంఘటనపై ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ తన ట్విట్టర్‌లో విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కార్పొరేటు విధానాలతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని విమర్శించారు. పని ఒత్తిడి గురించి ప్రభుత్వాలు, కంపెనీలు తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నిజానికి మానవ వనరులు కోల్పోవడమనేది పూడ్చలేని లోటు. దీర్ఘకాల పని గంటలు, ఉద్యోగ సంస్థలలో అభద్రతా వాతావరణం, అణచివేత...లాంటి కారణాలు ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి.

వ్యక్తిగత, జాతీయ అభివృద్ధికి మానసిక ఆరోగ్యం ప్రధానమైన, ప్రభావవంతమైన చోదక శక్తిగా నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే (ఎన్.ఎం.హెచ్.ఎస్) భావిస్తోంది. ఎన్.ఎం.హెచ్.ఎస్ 2015-16 నివేదిక ప్రకారం, భారతదేశంలో 10.6 శాతం పెద్దలు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. ఇతర రుగ్మతలకు, మానసిక రుగ్మతలకు చికిత్స వ్యత్యాసం 70 శాతం నుండి 92 శాతం మధ్య ఉందని సర్వే పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలు (6.9 శాతం), పట్టణేతర మెట్రో ప్రాంతాలు (4.3 శాతం)తో పోలిస్తే పట్టణ మెట్రో ప్రాంతాల్లో (13.5 శాతం) మానసిక రుగ్మతల ప్రాబల్యం ఎక్కువగా ఉంది.

ఒత్తిడితో కూడిన జీవన పరిస్థితులు, ఆర్థిక అస్థిరత, ఎదిగే అవకాశాలు లేకపోవడం వల్ల పేదరికం మానసిక ఆరోగ్య ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుంది. ఇవి మానసిక క్షోభను పెంచడానికి దోహదం చేస్తాయి. మానసిక ఆరోగ్యం మొత్తం శ్రేయస్సుకి ప్రాథమిక అంశం వంటిది.

జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, క్షేత్ర స్థాయిలో మానసిక ఆరోగ్య సంరక్షణలో చేసిన మెరుగుదలలను వేగవంతం చేయడానికి, వాటి ప్రభావాన్ని పెంచడానికి ప్రస్తుత కార్యక్రమంలో అంతరాలను పరిష్కరించడానికి పూనుకోవాలని సర్వే నొక్కి చెప్పింది. విధానపరమైన కొన్ని ముఖ్యమైన సిఫార్సులు కింది విధంగా ఉన్నాయి.

ప్రతి లక్ష జనాభాకు 0.75 మంది సైకియాట్రిస్టుల నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణానికి అనుగుణంగా లక్ష జనాభాకు మానసిక వైద్యుల సంఖ్యను మూడుకు పెంచే ప్రయత్నాలను రెట్టింపు చేయాలి.

ఎక్సలెన్స్ సెంటర్ల సేవలతో పాటు మానసిక ఆరోగ్య సంరక్షణ నిపుణులు, యూజర్లు తమ అవసరాలను అర్థం చేసుకోవడానికి సమగ్ర మార్గదర్శకాలను రూపొందించాలి.

పీర్ సపోర్ట్ నెట్‌వర్క్‌లు, స్వయం సహాయక బృందాలు, కమ్యూనిటీ ఆధారిత పునరావాస కార్యక్రమాలను పెంపొందించడం మొదలైనవి మానసిక రుగ్మతల కుంగుబాటును తగ్గించడానికి, తమదనే భావనను పెంపొందించడానికి సహాయపడతాయి.

నిర్ణయాలు తీసుకోవడం, సేవా ప్రణాళికలు, సలహా ప్రయత్నాలలో...మానసిక ఆరోగ్య సమస్యలతో వ్యక్తిగత అనుభవం ఉన్న వారిని భాగస్వాములను చేయడం ద్వారా మానసిక ఆరోగ్య సేవల వ్యక్తి-కేంద్రీకృత, రికవరీ ఓరియెంటేషన్‌ను మెరుగు పరచవచ్చు.

మానసిక ఆరోగ్యం, పని దగ్గర సంబంధం కలిగి ఉండటం వలన సహాయక పని వాతావరణం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ప్రయోజనం, స్థిరత్వాన్ని అందిస్తుంది.

మానసిక అనారోగ్యంతో వున్న వారికి సరైన మద్దతు లేకపోవడం వలన వారి ఆత్మవిశ్వాసం, పనిలో ఆనందం, పని సామర్థ్యం, ఉపాధి పొందే సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పేలవమైన మానసిక ఆరోగ్యం, కుంగుబాటు, ఆందోళన అనేవి... పని తీరు తగ్గడానికి, పనికి దూరంగా ఉంటానికి కారణమౌతాయి. సిబ్బంది టర్నోవర్‌పై ప్రభావం వేస్తాయి.

కార్యాలయంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవటం, అవగాహన కార్యక్రమాలు రూపొందించటం, సహేతుకమైన వసతిని, సాధారణ సహాయక సమావేశాలను నిర్వహించటం, తరచుగా విరామాలను షెడ్యూల్ చేయడం, లాంటి చర్యలు యాజమాన్యం తీసుకోవాలి.

కార్యాలయంలోని ఒత్తిడిని గుర్తించి వాటిని పరిష్కరించేందుకు యజమానులు నిర్వాహకులకు శిక్షణ అందించాలి. శిక్షణ పొందిన నిర్వాహకులు తమ బృందాలకు సమర్థవంతంగా మద్దతు ఇవ్వగలరు.

మానసిక ఆరోగ్య ప్రమాదాలను నిరోధించే విధానాలను రూపొందించడానికి, శ్రేయస్సును ప్రోత్సహించడానికి, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే సహాయక కార్యాలయాలను రూపొందించడానికి ప్రభుత్వాలు, యజమానులు, ప్రతినిధి సంస్థలు కలిసి పని చేయాలి.

ప్రతి ఉద్యోగి తామ స్వంత శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి చర్యలు తీసుకోవచ్చు. ఒత్తిడిని నిర్వహించడానికి, మానసిక ఆరోగ్యంలో మార్పులను గుర్తుంచుకోవడానికి పద్ధతులను నేర్చుకోవాలి. విశ్వసనీయ స్నేహితుడు, అవసరమైతే కుటుంబ సభ్యుడు, సహోద్యోగి, సూపర్‌వైజర్, ఆరోగ్య నిపుణుల నుండి మద్దతు కోసం సంప్రదించాలి.

పని ప్రదేశం ఎప్పుడు నిశ్శబ్దాన్ని ఛేదించి, ఉద్యోగులకు మద్దతు ఇచ్చే పవిత్ర క్షేత్రం అవుతుందో, మానసిక ఆరోగ్యం గురించి సంభాషణలు జరుగుతాయో, అప్పుడు ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య వారు నినదించిన "పని ప్రదేశంలో మానసిక ఆరోగ్య ప్రాధాన్యత" సందేశానికి సార్థకత చేకూరుతుంది. ★

కవిత్వం

శాంతి ఎక్కడ..!

ఆకాశం నిండా నిప్పుల వాన
మరణశాసనంలా ఎగసిన పొగ
కరగని కరడుకట్టిన అహాలు
సామాన్యుడ్ని ఉరికంబం ఎక్కించినా
మెత్తబడని ఆధిపత్య ధోరణులు!
మనసు విప్పుకోడానికి ఏం అడ్డం
వస్తుందో?
అర్థంకాని అంతర్జాతీయ రహస్యం!
కోట్లేసుకుని తొడలు కొట్టే
బాధ్యతారాహిత్యం
చావు ఊపిరి మెడపై పాకుతోంటే
తాపట్టిన కుందేలు మూడు కాళ్ళు
వదలని పిదప బుద్ధులు!
జాత్యహంకార కారాలు మిరియాలు
నూరుతున్న మిస్సైళ్లు
బాంబుల హోరు వింటేగానీ
శవాల లెక్క తేలితే గానీ
నిద్ర పట్టని వింత వ్యాధులు
మతోన్మాద క్రూరత్వాలు
పొద్దున లేస్తే వ్యూహాలు, పేలుళ్ళు,
రక్తాలు
మళ్ళీ రాత్రి శాంతి ప్రవచనాలు
బుద్ధికి బుద్ధి రానంత వరకు...
ఆత్మవంచన ఆత్మావలోకనం
కానంతవరకు
ఎవరి మూడు వేళ్ళు వాళ్ళు
దిద్దుకోనంత వరకు శాంతి అంటే
యుద్ధానికి యుద్ధానికి మధ్య విశ్రాంతే!

- భీమవరపు పురుషోత్తమ్,
సెల్ : 9949800253

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్:
editpageps @ gmail.com

చి'వరి'లో వర్రీ..!

- అల్పపీడన ప్రభావంతో వర్షాలు
- తుపాను హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన
- పంటంతా పొట్ట, ఈనిక దశలోనే
- మెట్ట ప్రాంతంలో మొదలైన వరి మాసూళ్లు
- ప్రస్తుత ఖరీఫ్‌లో రెండుసార్లు రైతులకు కోలుకోలేని దెబ్బ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అన్నదాత తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. అల్పపీడన ప్రభావంతో జిల్లాలో కురుస్తున్న వర్షాలు, వాతావరణంలో మార్పులు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు రైతుల్లో తీవ్ర అలజడి సృష్టిస్తున్నాయి.

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 4.50 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. భారీ వర్షాలకు ప్రస్తుత ఖరీఫ్‌లో ఇప్పటికే రెండుసార్లు రైతులు పంట నష్టపోయారు. జులైలో విరుచుకుపడిన వరదలకు పశ్చిమ, ఏలూరు జిల్లాల్లో 13,307 ఎకరాల్లో రైతులు వరిపంట కోల్పోయారు. రైతులకు రూ.11 కోట్లు పరిహారం అందించాలని అధికారులు తేల్చారు. ఆగస్టు మొదటివారంలో విరుచుకుపడిన వరదలకు ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 16,030 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. మొత్తం రూ.16 కోట్లు పరిహారం ఇవ్వాలని అధికారులు ప్రభుత్వానికి నివేదించగా, ప్రభుత్వం ఆ సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేసింది. పంట నష్టం నమోదులో 33 శాతం నిబంధన అన్నదాతకు పరిహారం అందకుండా చేసిన పరిస్థితి నెలకొంది. వాస్తవానికి రెండు జిల్లాల్లో పెద్దఎత్తున పంట నష్టం జరిగింది. నిబంధనల పేరుతో చాలామంది రైతులకు పంట నష్టపరిహారం అందలేదు. వరదలకు, వర్షాలకు నష్టపోగా మిగిలిన పంటను రైతులు ఎన్నో కష్టాలకోర్చి చివరి దశకు తెచ్చారు. ప్రస్తుతం మెట్ట ప్రాంతంలో ముందుగా వరి సాగు చేసిన తాడేపల్లిగూడెం, ఉంగుటూరు వంటి మండలాల్లో వరి మాసూళ్లు ప్రారంభమయ్యాయి. డెల్టాలో మాత్రం వరి పంటంతా పొట్ట, ఈనిక దశలోనే ఉంది. ఇప్పటికే ఎకరాకు రూ.20 వేలకుపైగా రైతులు పెట్టుబడులు పెట్టారు. మరో నెల రోజుల్లో పంట చేతికొచ్చే తరుణంలో తుపాను హెచ్చరికలతో రైతులు తీవ్రంగా కలత చెందుతున్నారు. ఇప్పటికే రెండుసార్లు విరుచుకుపడిన భారీవర్షాలు, వరదలకు జిల్లా రైతాంగం తీవ్ర నష్టాలను చవిచూసింది. పంట చివరి దశలో ఉన్న తరుణంలో ఏదైనా ప్రకృతి విపత్తు సంభవిస్తే తీవ్ర నష్టాన్ని రైతులు చూడాల్సి ఉంటుంది. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురవనున్నాయనే హెచ్చరికలతో అన్నదాత తీవ్ర భయాందోళనకు గురవుతున్నాడు.

కోలుకోలేని స్థితిలో కౌలురైతు

రెండు జిల్లాల్లో వ్యవసాయ సాగు 70 శాతానికిపైగా కౌలు రైతులే చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం కౌలుచట్టంలో చేసిన మార్పులతో కౌలుకార్డులుగాని, బ్యాంకుల నుంచి పంటరుణాలుగాని కౌలురైతులకు సక్రమంగా అందని దుస్థితి నెలకొంది. దీంతో ప్రయివేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రైతులు పెట్టుబడులు పెట్టారు. ఐదెకరాలు సాగు చేసిన రైతు ఇప్పటికే తక్కువగా లెక్కించినా రూ.లక్షకుపైగా అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఏదైనా తేడా వస్తే కౌలురైతుల పరిస్థితి అత్యంత దారుణంగా మారనుంది. ఇప్పటికే రెండుసార్లు పంట దెబ్బతిని కోలుకోలేని స్థితిలోకి కౌలురైతులు చేరుకున్నారు.

దీంతో మరోసారి తుపాను హెచ్చరికలు కౌలురైతుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. పంట దెబ్బతింటే పంట నష్టపరిహారం, బీమా సైతం కౌలురైతులకు అందడం లేదు. పెట్టుబడి పెట్టని భూయజమానుల జేబుల్లోకి చేరుతున్నాయి.

తుపాను సంభవిస్తే పొట్ట దశలో ఉన్న పొలాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. తుపాను గండం నుంచి పంట గట్టెక్కుతుందా.. లేదా అనే ఆందోళన రైతుల్లో నెలకొంది.

దేవరగట్టులో గురవయ్యల సందడి

- ఆకట్టుకున్న గొలుసు తెంపుట, నృత్యాలు

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద మండలం నెరణికి, నెరణికి తండా, కొత్తపేట కొండ గుహల్లో వెలిసిన శ్రీమాల మల్లేశ్వరుల బన్ని ఉత్సవాల్లో భాగంగా గురవయ్యలు సందడి చేశారు. గురవయ్యలాట, గొలుసు తెంపుట, దేవదాసీల నృత్యాలు ఆకట్టుకున్నాయి. జాతర సందర్భంగా యాత్రికులు వేల సంఖ్యలో తెల్లవారుజామునే కొండకు చేరుకున్నారు. మధ్యాహ్నం వరకు కొండ కిక్కిరిసింది. అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఒకేరోజు ఏడు విమానాలకు బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీ : దేశ, విదేశీ ప్రయాణాలకు సిద్ధమైన పలు విమానాలకు వరుస బాంబు బెదిరింపులు రావడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. మంగళవారం ఏకంగా ఏడు విమానాలకు 'ఎక్స్' (ట్విటర్) వేదికగా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో వివిధ విమానాశ్రయాల్లో భద్రతా సంస్థలు.. ఉగ్రవాద నిరోధక డ్రిల్స్ నిర్వహించాయి. ఢిల్లీ- షికాగో, మదురై- సింగపూర్, జైపూర్- బెంగళూరు, మదురై- సింగపూర్ తదితర ఏడు విమానాలకు గంటల వ్యవధిలోనే బెదిరింపులు వచ్చాయి. ఆయా విమానయాన సంస్థల సిబ్బందితో పాటు ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే 'బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ' (బిసిఎఎస్) సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీలకు ఫిర్యాదు చేసింది. సంబంధిత 'ఎక్స్' ఖాతా తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. బాంబు బెదిరింపులతో కొన్ని విమానాలు అత్యవసర ల్యాండింగ్ అయ్యాయి. "డెహ్రాడూన్ నుంచి బయలుదేరిన మా విమానానికి బెదిరింపులు వచ్చాయి. ఈ విమానానికి భద్రతా ముప్పు పొంచి ఉందంటూ ఆన్‌లైన్‌లో ఓ పోస్టు కనిపించింది. దీంతో మా ఎయిర్‌లైన్స్ అప్రమత్తమైంది. విమానాన్ని ముంబయి ఎయిర్ పోర్టులో సురక్షితంగా ల్యాండింగ్ చేశాం. ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించి.. బాంబు స్క్వాడ్‌కు సమాచారం అందించాం" అని స్పైస్‌జెట్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. బెదిరింపుల కారణంగా విమానాల రాకపోకల్లో ఆలస్యం, షెడ్యూల్లో మార్పులు చేయాల్సి వచ్చింది.

రెండు రోజుల్లో 10 విమానాలకు బెదిరింపులు..

సోమవారం ముంబయి నుంచి న్యూయార్క్‌కు బయలుదేరిన విమానానికి ఇలాంటి బాంబు బెదిరింపులు వచ్చాయి. అంతకుముందు మస్కట్, జెడ్డాకు వెళ్లాల్సిన విమానాలకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. రెండు రోజుల వ్యవధిలోనే 10 విమానాలకు బెదిరింపులు రాగా, ఇంటెలిజెన్స్ ఏజెన్సీల దర్యాప్తులో అవన్నీ బూటకమని తేలినట్లు సమాచారం.

టూరిజం బోట్లు, రిసార్టుల నిర్వహణలో నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు

- రంపచోడవరం ఐటిడిఎ పిఒ సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ

ప్రజాశక్తి-రంపచోడవరం (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఏజెన్సీలోని టూరిజం బోట్లు, రిసార్ట్స్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు పక్కాగా అమలు చేయాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐటిడిఎ సమావేశమందిరంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ కలిసి, టూరిజం బోట్లు, రిసార్ట్స్ యజమానులతో పాటు తహశీల్దార్లు, పోలీసులు, ఎంపిడిఒలు, గ్రామసచివాలయాల కార్యదర్శులు, పర్యాటకశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ, దేవీపట్నం మండలంలోని పాపికొండల పర్యాటక కేంద్రంలో తిరిగే బోట్లు టూరిజం శాఖకు సంబంధించిన అనుమతులు పక్కాగా ఉండాలన్నారు. టూరిజం బోట్లు ఉదయం 9:45 గంటలకు బయలుదేరి తిరిగి 5,15 గంటలకు చేరుకోవాలని బోట్ల యాజమాన్యానికి సూచించారు. టూరిజం బోట్లలో టూరిస్టులకు రక్షణ కవచాలు పక్కాగాఏర్పాటు చేయాలన్నారు. టూరిజం ప్రాంతాలకు సంబంధించిన మండలాల్లో తహశీల్దార్లతో, ఎంపీడీవోలతో, సర్కిల్ ఇన్స్పెక్టర్లతో, ఫారెస్ట్ రేంజ్ అధికారులతో పర్యాటకుల భద్రత కోసం కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటకుల భద్రతకు అమలు చేస్తున్న ఏర్పాట్లపై కరపత్రాలను పంచి అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజు ఒక్కొక్క బోటులో ఎంతమంది టూరిస్టులను తీసుకెళ్లి, తెస్తున్నదీ రిజిస్టర్‌లో పేర్లతో సహా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం తుఫాను కారణంగా ఈనెల 17వరకు పర్యటక ప్రాంతాలను నిలిపివేశామని, తుఫాను తగ్గిన తర్వాత పర్యాటక ప్రాంతాలను తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. బోటు యాజమానులు యూనియన్‌లో ఉన్నా, లేకపోయినా ప్రభుత్వ నిబంధనలు పక్కాగా అమలు చేయాలని, ఈ మేరకు వాట్సాప్ గ్రూపుల ద్వారా వారికి తెలియజేస్తామన్నారు. పర్యాటక ప్రాంతాలలోని రిసార్ట్స్ పరిధిలోని 500 మీటర్ల వరకు పారిశుధ్య కార్యక్రమాలు రిసార్ట్స్ యాజమాన్యమే నిర్వహించాలని సూచించారు. ఏజెన్సీలో ఎంతమంది గిరిజనులు రిసార్ట్స్ నిర్వహించుచున్నది ఆరా తీశారు. ఏజెన్సీలోని రిసార్ట్స్‌లో నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి చర్యలకు పాల్పడినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ పర్యటక ప్రాంతాలలో రక్షణ కవచాల గురించి ఎక్కడికక్కడ హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

48 గంటల్లో అత్యాచార నిందితుల అరెస్టు

- పోలీసుల అదుపులో ఐదుగురు..పరారీలో ఒకరు

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం నల్లబొమ్మనిపల్లి వద్ద ఇటీవల చోటు చేసుకున్న అత్తాకోడళ్లపై అత్యాచార ఘటనకు సంబంధించి నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి, హోం మంత్రి, డిజిపి ఆదేశాలతో ఘటనను తీవ్రంగా పరగణించిన జిల్లా పోలీసులు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలించారు. సమీప ప్రాంతాల్లో సిసి పుటేజ్ ద్వారా నిందితుల ముఖచిత్రాలను గుర్తించి నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. అత్యాచారానికి ఒడిగట్టిన నిందితుల జాడ తెలుసుకొని 48 గంటలలోపే వారిని అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉదయం నిందితుల అరెస్టు వివరాలను హిందూపురం 2వ పట్టణ పోలీసు స్టేషన్‌లో డిఎస్‌పి మహేష్‌తో కలిసి ఎస్‌పి వి.రత్న విలేకరులకు వెల్లడించారు. హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్‌కు చెందిన ఎరికల కావడి నాగేంద్ర ఈ ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుడు. ఇతనిపై పలు పోలీసు స్టేషన్లలో 37కు పైగా కేసులు ఉన్నాయి. ఇతనితో పాటు హిందూపురానికి చెందిన సాకే ప్రవీణ్‌కుమార్, చాకలి శ్రీనివాసులు, మరో ముగ్గురు మైనర్లు ఈ అకృత్యంలో పాల్గొన్నారు. నిందితులు నాగేంద్ర, ప్రవీణ్‌కుమార్‌తో పాటు ముగ్గురు మైనర్లను హిందూపురం -పాలసముద్రం రోడ్డు పక్కన గల బిట్ కాలేజీ వెనుక వైపున డంపింగ్ యార్డ్ వద్ద అరెస్టు చేశారు. వీరి నుంచి ఒక మొబైల్, రెండు ద్విచక్రవాహనాలు, రూ.5,200 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో చాకలి శ్రీనివాసులు పరారీలు ఉన్నాడు. త్వరలో ఇతన్నీ అరెస్టు చేయనున్నట్లు ఎస్‌పి తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే నిందితులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆమె హెచ్చరించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గవర్నర్‌పేట బ్రాంచ్ : 27-18-85 కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ - 520002

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

నేచర్ ఆఫ్ లిమిట్	రుణ మంజూరు (లక్షల్లో)	ది. 30-04-2021 నాటికి బకాయి మొత్తము (రూ.)
Housing Loan 014530100017557	Rs. 20,00,000/-	Rs 19,00,406.28

3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 15-10-2024 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC / 213 / 2024 **01-08-2024**

Union Bank of India, Poranki Branch, Vijayawada
Versus
Sri Veerabhadra Lakshma Reddy & another

To

(CDR-1) Sri Veerabhadra Lakshma Reddy, S/o. Narasa Reddy, Plot No. 401, D.No. 12-456, Sai Balaji Towers, Opposite Aravinda High School, Tadepalli, Guntur - 522501

(CDR-2) Smt. Veerabhadra Sivamma, W/o. Lakshma Reddy, Plot No. 401, D.No. 12-456, Sai Balaji Towers, Opposite Aravinda High School, Tadepalli, Guntur - 522501

(CDR-3) Sri Veerabhadra Narendra Reddy, S/o. Lakshma Reddy, D.No. 60-14-8, SBI Colony, Siddartha Nagar, Beside Modern Super Market Road, Moghalrajapuram, Vijayawada.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 399 /2021** an amount of **Rs. 68,21,782/-** (Rupees Sixty Eight Lakhs Twenty One Thousand Seven Hundred Eighty Two only) along with pendentellite and future interest **@ 9.65%** compound interest monthly w.e.f. 01/07/2021 till realization / date of payment and the costs has become due against you (Jointly and severally / fully / limited)

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 17/10/2024 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will also be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

6. Attention is invited to Rule 16 of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :

16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.

16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

Given under my hand and the seal of the Tribunal, on this date 01-08-2024

(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

बैंक ऑफ महाराष्ट्र
Bank of Maharashtra
ONE FAMILY ONE BANK

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డోర్ నం. 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర.-520 007, టెలి : 0866-2431225.

డిమాండ్ నోటీసు

తేదీ : 15.10.2024
ప్రదేశం : గుంటూరు

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Centre, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

E PROCUREMENT SHORT TENDER NOTICE

(1) NIT No.04/MAU61/109/2024-HB Dt. 15.10.2024

Name of Work: "Providing Housekeeping services and other maintenance for APCRDA Unit Office at Thullur, Guntur District for a period of One Year"- **Estimate Amount: Rs.20,27,207/-.** The bid can be downloaded on AP e-procurement portal from **17.10.2024 to 25.10.2024 up to 14.00 Hrs.** Due date for submission of Bid: **25.10.2024 up to 15.00 Hrs**, Technical bid opening: **25.10.2024 @16.00 Hrs.**

E PROCUREMENT TENDER NOTICE

(2) NIT No.05/MAU61/111/2024-IFR1 Dt. 15.10.2024

Name of Work: "Providing Housekeeping services at APCRDA office, Eluru road, Vijayawada for a period of one year "- **Estimate Amount: Rs.13,60,116/-.** The bid can be downloaded on AP e-procurement portal from **17.10.2024 to 01.11.2024 up to 14.00 Hrs.** Due date for submission of Bid: **01.11.2024 up to 15.00 Hrs,** Technical bid opening: **01.11.2024 @ 16.00 Hrs.**

For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Commissioner, APCRDA, Vijayawada

IKF FINANCE
ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు : 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంక్ ఇమెయిల్ ఐడి : auctions@ikffinapp.com, ఫోన్ నెం.: 0866-2474633/644.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఎ (రూల్ 6(2) & 8(6)కు నియమాలను చూడండి)

రిజర్వు ధర: రూ. 14,00,000/-
ధరావత్తు (ఇఎండి) : రూ. 1,40,000/-
బిడ్ పెంపుదల రూ. 25,000/-
ధరావత్తు డిపాజిట్‌చేయుటకు తేది : 04.11.2024
వేలం తేది & సమయం : 05.11.2024, సమయం : ఉ॥ 01.00 గం.ల నుండి మ॥ 1.30 గం.ల వరకు

తేది: 15-10-2024, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)
nido HOME FINANCE

ఇ-వేలం - చట్టబద్దమైన 30 రోజుల విక్రయ నోటీసు

మొబైల్ నెం. 7207645328/8885161710/8885462308
తేది : 16.10.2024
సం/- అధీకృత అధికారి, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది)

Piramal Capital & Housing Finance

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN : L65910MH1984PLC032639, Web site : www.piramalfinance.com

డిమాండ్ నోటీసు

తేది : 16-10-2024
ప్రదేశం : (కృష్ణా) గుంటూరు, ఆంధ్రప్రదేశ్
సం/- (అధీకృత అధికారి) పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వెంటాడుతున్న వరుణుడు

- ఇప్పటికే వేయి ఎకరాల్లో కోతలు
- పంట చేతికందే సమయంలో వర్షాలు
- అల్పపీడనంతో ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పంట చేతికందే సమయంలో వాతావరణ హెచ్చరికలు రైతులను కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. ధాన్యం ఇంకా కళ్లాల్లోనే ఉండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. అల్పపీడన ప్రభావంతో మంగళవారం ఉదయం జిల్లాలో పలుచోట్ల వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో కోతలు పూర్తయిన రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. గత సీజన్‌లో తుపాను నట్టేట ముంచిన విషయం విదితమే. ధాన్యం కోతలు పూర్తయ్యే రోజుల్లో అకాల వర్షం నష్టం తెచ్చిపెట్టింది. ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావం ఎదుర్కొన్నప్పటికీ కోతల సమయంలో వర్షాలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 1.75 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఈ ఏడాది ఎకరాకు 40 బస్తాల దిగుబడి వచ్చిందని రైతులు చెబుతున్నారు. ఈ సీజన్‌లో 4.3లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా వడివడిగా కోతలు ప్రారంభమవుతున్నాయి. ఈ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పౌరసరఫరాల శాఖకు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం నిర్దేశించింది. 232 రైతుసేవా కేంద్రాల్లో కొనుగోలుకు రంగం సిద్ధమైంది. కొంత ధాన్యం ఇప్పటికే దళారులు కొనుగోలు చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వేయి ఎకరాలకు పైగా పంటను రైతు కోశారు. ఇది ఇంకా రైతుల వద్దే ఉంది. అల్పపీడనం కారణంగా వర్షాలు కురవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ దుస్థితిని అవకాశంగా మార్చుకుని వ్యాపారులు అయినకాడికి బేరమాడుతున్నారు. గడిచినేడాది పోలిస్తే ఈ ఏడాది డిమాండ్ ఉండటంతో మద్దతు ధరలకు రూ.200 తేడాతో కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం కామన్ వెరైటీ క్వింటాకు రూ.2,100 ఇవ్వాలి. ఎ-గ్రేడ్‌కు రూ.2,120 చొప్పున చెల్లించాల్సి ఉంది. అయితే కొనుగోలు కేంద్రం వద్ద 17 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే కొనుగోలుకు నిబంధనలు అడ్డుగోడలుగా మారుతున్నాయి.

వర్షాలు, తుపాన్ల సమయంలో పంట ఉత్పత్తులను కాపాడుకునేందుకు రైతులకు టార్పాలిన్లు అత్యవసరం. వరి నూర్పిడి చేసిన తరువాత ధాన్యం ఆరబెట్టే క్రమంలో వర్షాలకు, మంచు వల్ల తడిసిపోకుండా టార్పాలిన్లు వాడతారు. ప్రధానంగా పంట దిగుబడులు చేతికొచ్చే దశలో తుపాన్లు, వర్షాలు కురిస్తే టార్పాలిన్లకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. గతంలో 50 శాతం రాయితీపై రైతులకు పంపిణీ చేసేవి. ఐదేళ్లుగా పంపిణీకి నోచుకోలేదు. దీంతో బహిరంగ మార్కెట్లో అధిక ధర చెల్లించి కొనుగోలు చేయవలసి వస్తోందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

కోతలు నిలుపుదల చేయాలి:

ఎస్.మాధవరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి

ప్రస్తుత వర్షాలు, అధికంగా ఉన్న ప్రాంతాల్లో కోతలు నిలుపుదల చేయాలి. పొలంలో నీరు నిలవకుండా బయటకు పోయే విధంగా కాలువల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. మరీ అధికంగా వర్షం పడితే తగ్గిన వెంటనే 5 శాతం ఉప్పు ద్రావణాన్ని కంకులపై పడే విధంగా పిచికారి చేసి పక్వానికి వచ్చిన పంటను సంరక్షణ చర్యలు చేపట్టాలి. పిఆర్ 126, ఆర్‌పి బయో, ఇప్పటి వరకు 418 హెక్టార్లలో వరికోతలు జరిగాయి.

రైస్ మిల్లులో మంత్రి నాదెండ్ల తనిఖీ

- 10 టన్నుల రేషన్ బియ్యం గుర్తింపు

ప్రజాశక్తి - కంచికచర్ల

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని శ్రీ లక్ష్మి రైస్, సాయివాడి ఆగ్రో లిమిటెడ్ మిల్లును రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పేదలకు రాష్ట్ర ప్రభుత్వం కిలో రూపాయికి అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని సేకరించి పాలిష్ చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారన్న సమాచారంతో రైస్ మిల్లులోని ప్రతి విభాగాన్ని మంత్రి మనోహర్ పరిశీలించారు. మిల్లులో 103 టన్నుల బియ్యం ఉండగా, వీటిలో సుమారు పది టన్నులు రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. మిల్లును సీజ్ చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న మంత్రి నాదెండ్ల

ధరల నియంత్రణలో ఘోర వైఫల్యం

- రాజన్నదొర

ప్రజాశక్తి - సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో టిడిపి కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర ధ్వజమెత్తారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా నిత్యవసరాల ధరలు పెరిగాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని గొంతు చించుకున్న టిడిపి నాయకులు ఇప్పుడు ఏం చెప్తారని ప్రశ్నించారు. గడచిన ఎన్నికల్లో కూటమి పార్టీలు ఇచ్చిన హామీ ఏమయ్యాయని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో మద్యం, ఇసుక వ్యాపారం ద్వారా దోపిడీ చేయడానికి టిడిపి కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించుకుందని ఆరోపించారు. ఇటీవల మద్యం షాపుల టెండర్లలో 80శాతం షాపులు టిడిపి నాయకులకే దక్కాయని చెప్పారు. జిల్లాలో ఐటిడిఎల పరిధిలో రెగ్యులర్ గిరిజన సంక్షేమ డిడిలను నియమించలేక పోవడం సిగ్గుచేటన్నారు. విలేకరుల సమావేశంలో వైసిపి సీనియర్ నాయకులు దండి శ్రీనివాసరావు, జెసి ఎస్ కన్వీనర్ గిరిరఘు, కౌన్సిలర్ గొర్లి వెంకటరమణ, పట్టణ నాయకులు బాలాజీ, ఎం.అప్పారావు పాల్గొన్నారు.

ఐపిఎస్‌ల పిటిషన్లపై విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

సినీ నటి కాదంబరి జత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు పెట్టిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఐపిఎస్ అధికారులు, పోలీసు అధికారుల పిటిషన్లపై విచారణ ఈ నెల 23కి వాయిదా పడింది. కౌంటర్లు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. అప్పటి వరకు పిటిషనర్లపై కఠిన చర్యలు తీసుకోవద్దన్న గత ఉత్తర్వులను పొడిగిస్తూ జస్టిస్ విఆర్ కృపాసాగర్ మంగళవారం ఆదేశాలిచ్చారు. ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్ గున్నీ, పోలీస్ అధికారులు కె హనుమంతరావు, ఎం సత్యనారాయణ, న్యాయవాది ఇనకొల్లు వెంకటేశ్వర్లు వేసిన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిగిన సందర్భంగా, పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీనారాయణ వాదిస్తూ, ఈ కేసులను సిఐడికి అప్పగించినట్లు చెప్పారు. కౌంటర్ వేసేందుకు గడువు కావాలని కోరారు. దర్యాప్తునకు పిటిషనర్లు పూర్తిస్థాయిలో సహకరిస్తారని పిటిషనర్ల తరపున సీనియర్ అడ్వకేట్ ఎస్ శ్రీరామ్ చెప్పారు. మరో సీనియర్ న్యాయవాది వినోద్ కుమార్ దేశ్పాండే వాదిస్తూ, పిటిషనర్లపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దన్న గత ఉత్తర్వులను పొడిగించాలని కోరారు.

ఎన్నికల నిర్వహణ పెండింగ్ బిల్లులు

- రూ.299.36 కోట్లు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణకు సంబంధించిన పెండింగ్ బిల్లులు రూ.299,36,92,754 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు మంగళవారం జిఓ ఆర్‌టి నెంబరు 1772ను సాధారణ పరిపాలనాశాఖ (ఎలక్షన్ సి) డిపార్టుమెంట్ విడుదల చేసింది. బిల్లులకు సంబంధించిన క్లియరెన్స్‌కు ఆర్థికశాఖ అనుమతినిచ్చిందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు వివేక్ యాదవ్ తెలిపారు.

ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : ఇసుజు మోటార్స్ ఇండియా కొత్తగా 'డీ-మ్యాక్స్ అంబులెన్స్'ను ఆవిష్కరించింది. దీని ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.25.99 లక్షలుగా నిర్ణయించింది. 1.9 లీటర్ ఇంజిన్ సామర్థ్యం కలిగిన ఈ అంబులెన్స్ గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు తగిన విధంగా ఉండేలా దృఢంగా తయారు చేసినట్లు ఆ కంపెనీ తెలిపింది. రోగుల అవసరాలకు అనుగుణంగా డిజైన్ చేసినట్లు పేర్కొంది. ప్రీ-టెన్షనర్ లోడ్ లిమిటర్స్ తో డ్రైవర్ మరియు కో-డ్రైవర్ సీట్స్ కు 3-పాయింట్ సీట్ బెల్ట్స్, సీట్ బెల్ట్ హెచ్చరిక సిస్టమ్, ఎయిర్ బ్యాగ్స్, ఫ్రంట్ క్యాబిన్ కొరకు కొలాప్సిబుల్ స్టీరింగ్ కాలమ్, సైడ్ ఇంట్రూషన్ రక్షణ బీమ్ తదితర ఫీచర్లు ఉన్నాయని తెలిపింది.

యువతలో నైపుణ్యాలు వెలికితీతకు ప్రత్యేక శ్రద్ధ

కేంద్ర మంత్రి జయంత్‌చౌదరి

ప్రజాశక్తి -మధురవాడ (విశాఖ)

భారతీయ యువతలో నైపుణ్యాలను వెలికితీయ డానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని కేంద్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ శాఖ మంత్రి జయంత్‌చౌదరి తెలిపారు. వైద్య విద్యార్థులకు నైపుణ్యాలను పెంచడానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని, మూర్తి ప్రయోగశాలలను, మేకర్స్ స్పేస్, వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్లను ఆయన మంగళవారం సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు, యువతలో నైపుణ్యాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూరించడానికి ఎప్పటికప్పుడు గ్యాప్ స్టడీ నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక శాస్త్రాలు అభ్యసించే యువతకు సైతం ఉపాధిఅవకాశాలు పెంచడానికి ప్రత్యేక ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో నైపుణ్యాలను ప్రోత్సహించడానికి స్కిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ, బోధనతో పాటు పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. యువ పరిశోధకులను ప్రోత్సహించడానికి మూర్తి రీసెర్చి గ్రాంట్ రూపంలో పరిశోధన నిధులను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి సిలబస్‌లో తగు మార్పులు చేశామని, పరిశ్రమలతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో స్టార్టప్ సంస్కృతిని పెంచడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధర రావు, గీతం విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పాల్గొన్నారు.

మారుతి సుజుకి బలెనో రెగల్ ఎడిషన్ విడుదల

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి కొత్తగా బలెనో రెగల్ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. పెట్రోల్, సిఎన్‌జిలో ఇది లభ్యం కానుంది. ఇందులో నాలుగు వేరియంట్లు ఉంటాయని ఆ కంపెనీ తెలిపింది. బలెనో మోడల్‌లో 2015 నుంచి ఇప్పటి వరకు 15 లక్షల కుటుంబాలను చేరువ అయినట్లు మారుతి సుజుకి ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పర్థో బెనర్జీ తెలిపారు.

ఎన్నికల వేళ అజిత్‌కు ఎదురు దెబ్బ

- పవార్ గూటికి చేరనున్న ఎమ్మెల్యే

ముంబయి : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన తరుణంలో అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి కి ఎదురు దెబ్బ తగిలింది. సతారా జిల్లా పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రాజె నాయక్-నింబాల్కర్ ఎన్‌సిపి(అజిత్)కి రాజీనామా చేసి, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి గూటికి చేరబోతున్నారు. ఫాల్టన్ సిట్టింగ్ ఎమ్మెల్యే దీపక్ చవాన్ కూడా పవార్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. సంజీవ్ రాజె సోదరుడు, ఎమ్మెల్సీ రామ్ రాజె నాయక్ నింబాల్కర్ మాత్రం పార్టీలోనే ఉంటానని, అయితే ఎన్నికల ప్రచారానికి వెళ్లబోనని స్పష్టం చేశారు. తాము గతంలో భౌతికంగా మాత్రమే పార్టీని వీడామని, కానీ మానసికంగా శరద్ పవార్‌తోనే ఉన్నామని సంజీవ్ రాజె తెలిపారు. నాయక్-నింబాల్కర్ రాజకుటుంబానికి సతారా, దాని పొరుగు జిల్లాలో మంచి పేరుంది. ఈ కుటుంబం చేరికతో శరద్ పవార్ పార్టీకి బలం చేకూరినట్లయింది. మహాయుతితో తనకు చేదు అనుభవాలు ఎదురయ్యాయని సంజీవ్ రాజె చెప్పారు. కాగా మహాయుతితో తాను ఎన్నడూ సౌకర్యవంతంగా లేనని సిట్టింగ్ ఎమ్మెల్యే దీపక్ చవాన్ చెప్పారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు సోలాపూర్ ప్రాంతానికి చెందిన మోహితే-పాటిల్ కుటుంబాన్ని శరద్ పవార్ తన గూటికి చేర్చారు. కొద్ది రోజుల క్రితం కొల్హాపూర్‌కు చెందిన సమర్‌జీత్ సింగ్ ఘాడ్గే, ఇందాపూర్‌కు చెందిన హర్షవర్ధన్ పాటిల్ కూడా శరద్ పార్టీలో చేరారు. వీరందరూ ఆయన ప్రాంతాలలో ప్రభావం చూపగలిగిన నేతలే.

18న కార్మిక వ్యతిరేక విధానాలపై రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 18న విజయవాడలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కె.మల్లయ్య తెలిపారు. మంగళవారం జ్ఞానాపురం జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సదస్సును విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు. కేంద్ర సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో దూకుడుగా కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల శ్రమ శక్తిని పూర్తిగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చి కార్మికులను మరింత దోపిడీకి గురిచేసి అభద్రతలోకి నెట్టే పరిస్థితిని తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా ఉన్న విశాఖలో రెగ్యులర్ జెసిఎల్‌ను కార్మికశాఖలో నియమించకపోవడం దారుణమన్నారు.

సెమీస్‌కు వెస్టిండీస్, దక్షిణాఫ్రికా

- ఇంగ్లండ్‌పై ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం
- ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్

దుబాయ్: ఐసిసి మహిళల టి20 ప్రపంచ కప్ సెమీఫైనల్లోకి వెస్టిండీస్ దూసుకొచ్చింది. సెమీస్‌కు చేరాలంటే ఇరుజట్లకు కీలకమైన ఈ పోరులో వెస్టిండీస్ జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 142పరుగుల లక్ష్యాన్ని వెస్టిండీస్ 18ఓవర్లలో కేవలం 4వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్, కెప్టెన్ మాథ్యూస్(50; 38బంతుల్లో 7ఫోర్లు, సిక్సర్)కి తోడు మరో ఓపెనర్ జోసెఫ్(52; 38బంతుల్లో 6ఫోర్లు, 2సిక్సర్లు) తొలి వికెట్‌కు 102పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత డోటిన్(27; 19బంతుల్లో 2ఫోర్లు, 2సిక్సర్లు) విండీస్ గెలుపులో కీలకపాత్ర పోషించింది. దీంతో గ్రూప్-బినుంచి వెస్టిండీస్ జట్టు 6పాయింట్లు (+1.50) మెరుగైన రన్‌రేట్‌తో అగ్రస్థానానికి ఎగబాకింది. దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్లకు కూడా 6పాయింట్లు ఉన్నా.. దక్షిణాఫ్రికా(+1.38) నెట్ రన్‌రేట్‌తో 2వ స్థానంలో నిలిచి సెమీస్‌కు చేరగా.. ఇంగ్లండ్(+1.11)రన్‌రేట్‌తో మూడోస్థానంలో నిలిచి సెమీస్‌కు చేరడంలో విఫలమైంది.

మంగళవారం జరిగిన గ్రూప్-బి ఆఖరి లీగ్ మ్యాచ్‌లో మాజీ చాంపియన్ ఇంగ్లండ్ తొలుత భారీ స్కోర్ నమోదు చేసింది. వెస్టిండీస్ బౌలర్ల విజృంభణతో శుభారంభం దక్కపోయినా ఆల్‌రౌండర్ నాట్ సీవర్ బ్రంట్(57నాటౌట్) దంచేసింది. విండీస్ స్పిన్నర్లను స్వీప్ షాట్లతో సమర్థంగా ఎదుర్కొంటూ అర్థ సెంచరీతో అజేయంగా నిలిచింది. అయితే.. అఫీ ఫ్లెచర్(314) కీలక వికెట్లు తీయడంతో పాటు పొదుపైన బౌలింగ్‌తో ఇంగ్లండ్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టింది. కెప్టెన్ హీథర్ నైట్(21), ఓపెనర్ డానియల్ వ్యాట్(16)లు రాణించారు. దాంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. గ్రూప్ బీ నుంచి సెమీస్ బెర్తు దక్కాలంటే గెలవక తప్పని మ్యాచ్.విండీస్ కెప్టెన్ మాథ్యూస్ టాస్ గెలిచి ఇంగ్లండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే.. ఓపెనర్లు మైయ బౌచియర్(14), డానియల్ వ్యాట్(16)లు ధనాధన్ ఆడినా స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. టాపార్డర్ విఫలమైంది. కరీబియన్ సారథి మాథ్యూస్ డేంజరస్ వ్యాట్‌ను బోల్తా కొట్టించింది. దాంతో, 29 వద్ద ఇంగ్లండ్ తొలి వికెట్ పడింది. ఆ కాసేపటికే అలిసే క్యాప్సే(1) రనౌట్ కావడం.. బౌచియర్‌ను అఫీ ఫ్లెచర్ వెనక్కి పంపడం చకచకా జరిగిపోయాయి. 34 పరుగులకే టాపార్డర్ పెవిలియన్‌లో. ఆ దశలో కెప్టెన్ హీథర్ నైట్(21 రిటైర్డ్ హర్ట్), నాట్ సీవర్ బ్రంట్(57 నాటౌట్)లు బాధ్యతగా ఆడారు. బ్రంట్ అయితే స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లతో బౌండరీలు సాధిస్తూ స్కోర్ బోర్డును ఉరికించింది. నాలుగో వికెట్‌కు 60 పరుగుల జోడించిన ఈ జంటను ఇంగ్లండ్‌ను ఆదుకుంది. నైట్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడంతో జట్టుకు భారీ స్కోర్ అందించే బాధ్యతను బ్రంట్ భుజాన వేసుకుంది. ఆమెకు టెయిలెండర్లు అమీ జోన్స్(7), గిబ్సన్(7)లు సహకరించారు. ఇక 20వ ఓవర్లో సోఫీ ఎకిల్‌స్టోన్(7) భారీ సిక్సర్, బ్రంట్ ఓ బౌండరీ బాదేయడంతో ఇంగ్లండ్ స్కోర్ 140 దాటేసింది. బలమైన బ్యాటింగ్ లైనప్ గల విండీస్‌కు ఇది కష్టమైన లక్ష్యం అయితే కాదు. కానీ, ఇంగ్లండ్ ఇంగ్లండ్ స్పిన్నర్లు ఎకిల్‌స్టోన్‌ను వాళ్లు ఎదుర్కొంటారు? అనేదానిపై కరీబియన్ల సెమీస్ ఆశలు ఆధరా పడి ఉన్నాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జోసెఫ్‌కు దక్కింది.

సెమీఫైనల్స్...

17(గురు):ఆస్ట్రేలియా×దక్షిణాఫ్రికా (దుబాయ్)

18(శుక్ర) : న్యూజిలాండ్ × వెస్టిండీస్ (షార్జా)

ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

	ఆ	గె	ఓ	డ్రా	పా	నె.ర.
గ్రూప్-బి						
వెస్టిండీస్	4	3	1	0	6	+1.504
దక్షిణాఫ్రికా	4	3	1	0	6	+1.382
ఇంగ్లండ్	4	3	1	0	6	+1.117
బంగ్లాదేశ్	4	1	3	0	2	-0.844
స్కాట్లాండ్	4	0	4	0	0	-3.129

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC / 269 / 2019 **23-09-2024**

Union Bank of India, Ayodhya Nagar Branch, Vijayawada, Krishna District
Versus
Sri. Kondavalli Venkata Satish Kumar

To
(CD-1) Sri. Kondavalli Venkata Satish Kumar, S/o. Sri. Sambasiva Rao, Prop. of M/s. Meelive Events, D.No. 77-108-9, Payakapuram, Prajasakthi Nagar, Vijayawada, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 325 /2018** an amount of **Rs. 28,35,521.89 Ps** (Rupees Twenty Eight Lakhs Thirty Five Thousand Five Hundred Twenty One and Eighty Nine Paisa only) (i.e. Rs. 23,30,416.89 Ps towards CC(H) Loan with interest @ 13.60% p.a and RS. 5,05,105.89 ps towards Term Loan with interest @11.85% p.a) along with pendentellite and future interest compounded with monthly rests from 17.02.2018 till realization / date of payment and the costs become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 13/02/2025 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :
16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 23rd September 2024)
(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC / 527 / 2018 **23-09-2024**

Union Bank of India, Ayodhya Nagar Branch, Vijayawada, Krishna District
Versus
Sri. Somisetty Venkata Rao

To
(CD-1) Sri. Somisetty Venkata Rao, S/o. Sri. Raghavaiah, Prop. of M/s. Siva Centering & Building Works, D.No. 5-34, Venkatapuram, Pathapadu, Vijayawada Rural Mandal, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 322 /2018** an amount of **Rs. 27,61,763.11 Ps** (Rupees Twenty Seven Lakhs Sixty One Thousand Seven Hundred Sixty Three and Eleven paisa only) (i.e. Rs. 22,47,302.11 Ps towards CC(H) Loan with interest @ 12.60% p.a and RS. 5,14,461/- towards Term Loan with interest @11.55% p.a) along with pendentellite and future interest compounded with monthly rests from 17.02.2018 till realization / date of payment and the costs become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 13/02/2025 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :
16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 23rd September 2024)
(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(MINISTRY OF Finance, Government of India)
Ground &1st Floor, 31-31-21,Narayana Bhavanam,Sai Baba Street,Daba Gardens, Visakhapatnam-530020

Paper Publication (Substituted Service)
FORM NO.14 [See regulation 33(2)]

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF THE RECOVERY OF DEBT & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT,1961)

RC/1029/2019 **23-09-2024**

Union Bank of India, Benz Circle Branch, Vijayawada,
Versus
Smt. Vuddanti Madhavi & another

To, **(CD-1)Smt. Vuddanti Madhavi, W/o. Sri. Vuddanti Ramabrahmam, D.No.41-20/3-23, Srimannarayana Street, Vijayawada, Krishna District-520013.(CD-2)Sri. Vuddanti Ramabrahmam, S/o. Sri. Subba Rao, D.No.41-20/3-23, Srimannarayana Street, Vijayawada, Krishna District-520013.**

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the presiding officer, Debts Recovery Tribunal Viskhapatanam in **OA/1302/2018** an amount of **Rs.23,33,730.80ps (Rupees twenty three lakhs thirty three thousand seven hundred thirty and eighty paisa only)** along with pendentellite and future intrest @11.25% p.a compounded with quarterly rests from 30-11-2017 till realization / date of payment and the costs become due against you (Jointly and Severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordence with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **07-11-2024** at 10:30 a.m for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) Such intrest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All Cost, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be take place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below :
16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in intrest shall not be competent to mortagage, charge, lease or other wise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process aganist such property in execution of a decree for the payment of money.
16 (2) where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contray to such attachment shall be void as against all claims enforceable under the attachment

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 23rd September 2024)
(AVASARALA ANIL)
RECOVERY OFFICER
DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గవర్నర్‌పేట -1 బ్రాంచి (34640), డి.నెం. 33-21-23, మంజు టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారాంపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** గవర్నర్‌పేట యుబిఐ-1 బ్రాంచి, డి.నెం. 33-21-23, మంజు టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారాంపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : 1) శ్రీ ఆలమూరి శంకరరావు,** తండ్రి : ఆలమూరి దుర్గారావు, మహేశ్వరి టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జి-2 (102) కేదారేశ్వరిపేట, ప్రతీక్ నగర్, సి.కె. రెడ్డి రోడ్డు, లోటస్ ల్యాండ్ మార్క్, విజయవాడ - 520003. **2) శ్రీమతి ఆలమూరి అనసూయ,** భర్త : లేటు ఆలమూరి దుర్గారావు మరియు శ్రీ లేటు ఆలమూరి దుర్గారావు గారికి ఇతర చట్టపరమైన వారసులు, మహేశ్వరి టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జి-2 (102) కేదారేశ్వరిపేట, ప్రతీక్ నగర్, సి.కె. రెడ్డి రోడ్డు, లోటస్ ల్యాండ్ మార్క్, విజయవాడ - 520003. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 87,96,656.56/- (అక్షరాలా ఎనభై ఏడు లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల యాభై ఆరు రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 02-08-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 15-10-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట యుబిఐ-1 బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 87,96,656.56/- (అక్షరాలా ఎనభై ఏడు లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల యాభై ఆరు రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ : ఐటమ్ నెం. 1 : కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కేదారేశ్వరి పేట, ప్రతీక్ నగర్, సి.కె. రెడ్డి రోడ్డు, లోటస్ ల్యాండ్ మార్క్, విజయవాడ గ్రామం, పోర్షన్ పాత సర్వే నెం. 102, 102/2, 104-1సి, ఎన్‌టిఎస్ నెం. 8 నుండి 10, 6/1,6/2 సర్వే నెం. 101/1, 102/1, 104/3, సర్వే నెం. 106/3, 105, 113/2, 111/2, 112, 113/1, 114/1, 109, ఎన్‌టిఎస్ నెం. 15, ఎన్‌టిఎస్ నెం. 17/సి, రెవిన్యూ వార్డు నెం. 8, బ్లాక్ నెం. 3, తరువాత అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఎన్.టి.ఎస్ నెం. 1302, బ్లాక్ నెం. 15, వార్డు నెం. 8, బ్లాక్ నెం. 32, ఎన్‌టిఎస్ నెం. 1812, బ్లాక్ నెం. 9, ఎన్‌టిఎస్ నెం. 1 నుండి6 మరియు 7పి, బ్లాక్ నెం. 10, ఎన్‌టిఎస్ నెం. 60, 61, 62 మరియు 64, బ్లాక్ నెం. 11, ఎన్‌టిఎస్ నెం. 1152, 1159, బ్లాక్ నెం. 15, ఎన్‌టిఎస్ నెం. 1 నుండి 5, 6/పి, 7/పి, 8 నుండి 19, 20/పి, 21/పి మరియు 24, వార్డు నెం. 14, బ్లాక్ నెం. 16, ఎన్.టి.ఎస్ నెం. 5,1,2,3/పి, 5/పి, 6/పి మరియు 7/పి, బ్లాక్ నెం. 16, వార్డు నెం. -14, ఎన్‌టిఎస్ నెం. 115 నుండి 119, బ్లాక్ నెం. 11, ఎన్‌టిఎస్ నెం. 2,4 మరియు 6, బ్లాక్ నెం. 9, వార్డు నెం. 14, ఎల్.పి. నెం. 11/2004, రివైజ్డ్ ఎల్‌పి నెం. 4/2006, సెక్టార్ నెం. 3, రోడ్డు నెం. 3, ప్లాట్ నెం. 16 పార్ట్, సమీప డోర్ నెం. 20-1-34 వద్ద 1195 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి. **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 16 కొంత వరకు, **పడమర :** మెస్సర్స్ ఆంధ్రా సిమెంట్స్ కాంపౌండ్ గోడ, **ఉత్తరం :** ప్లాట్ నెం. 17. **పైన తెలిపిన 4 సరిహద్దుల మధ్య 1195.00 చ॥గ॥లు లేదా 999 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి అవిభక్త జాయింట్ షేర్ 119.5 చ॥గ॥ లు లేదా 99.91 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలం.**

ఐటమ్ నెం. 2 : ఫ్లాట్ కి చెందిన సమానమైన తనఖా వివరాలు : 1వ ఐటమ్‌లోని ఆస్తి నందు నిర్మించిన అపార్ట్‌మెంట్ పేరు 'మహేశ్వరి టవర్స్' నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-2 (102), పాత అసిస్‌మెంట్ నెం. 17083/56, కొత్త అసిస్‌మెంట్ నెం. 1250091, సమీప డోర్ నెం. 20-1-34. **హద్దులు : తూర్పు :** మెట్లు, లిఫ్ట్, కామన్ కారిడార్ & శూన్యాకాశము (ఫ్లాట్ నెం. జి-1), **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. **పై సరిహద్దుల మధ్య 2400 చ॥అ॥ విస్తీర్ణంలోని ప్లింత్ ఏరియా, 200 చ॥అ॥ల కామన్ ఏరియా, సెల్లార్‌లో 400 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా (2 కార్లు) మరియ వాటికి చెందిన అన్ని సౌలభ్య హక్కులు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా.**

తేది : 15-10-2024
స్థలం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దేశంలో అసాధారణ పరిస్థితులు

- 8 మందులపై ధరల పెంపు
- పేదలపై భారాలు మోపడానికి మోడీ సర్కార్ సాకులు
- ప్రజా ప్రయోజనాల రీత్యా అంటూ వక్కాణింపు

న్యూఢిల్లీ : దేశంలో అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయట ! ప్రజా ప్రయోజనాల రీత్యా ధరలు పెంచక తప్పడం లేదట!! పేదలపై భారాలు మోపడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిస్సిగ్గుగా ప్రకటించుకున్న సాకులివి. అస్తమా, మానసిక ఆరోగ్య సమస్యలు, కంటి సమస్యలు తదితరాలకు సంబంధించిన 8 మంది మందుల ధరలను కేంద్ర ప్రభుత్వం అమాంతంగా పెంచేసింది. ఇంతలా ధరలు పెంచాల్సిన అవసరం ఏమిటంటే అందుకు 'అసాధారణ పరిస్థితులు', 'ప్రజా ప్రయోజనాల రీత్యా' అంటూ దీర్ఘాలు తీస్తోంది. ఒకవైపు దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందంటూ, అమృత భారత్ అంటూ బిజెపి, దాని వందిమాగాదులు గొప్పలు చెబుతుంటే మరోవైపు ఇలా పేదలపై భారాలు మోపుతూపోవడం గమనార్హం.

నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌పిపిఎ) సంస్థ ఎనిమిది ఔషధాల సీలింగ్ ధరలను పెంచింది. 'అసాధారణ పరిస్థితులు', 'ప్రజా ప్రయోజనాల' రీత్యా ధరలు పెంచామని ముక్తాయింపు ఇచ్చింది. ఎన్‌పిపిఎ సంస్థ రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఔషధ విభాగం పర్యవేక్షణలో పనిచేస్తుంది. ఔషధాల సీలింగ్ ధరలను నియంత్రించడానికి ఎన్‌పీపీఏను 1997లో ఏర్పాటు చేశారు. ఔషధాల ధరలను నిర్ణయించే అధికారం దీనికి ఉంటుంది. దీని పరిధిలో 350 అత్యవసర మందులు, 960 ఫార్ములాలు ఉన్నాయి. ఎన్‌పిపిఎ నిర్ణయించిన ధర కంటే ఎక్కువ మొత్తానికి ఈ మందులను విక్రయించకూడదు.

ధరలు పెరిగిన మందులివే..

ఆస్థమా వ్యాధిగ్రస్తులు ఉపయోగించే సాల్‌బుటమాల్ ట్యాబ్లెట్లు, టీబీ పేషెంట్లకు ఇంజక్షన్ రూపంలో ఇచ్చే స్ట్రెప్టోమైసిన్ పౌడర్, మానసిక అనారోగ్యానికి వాడే లిథియం, గ్లకోమా కోసం వినియోగించే పిలోకార్పిన్ కంటి మందు చుక్కల ధరలు సోమవారం నుండి పెరిగాయి. ప్రస్తుత సీలింగ్ కంటే వీటి ధరలను యాభై శాతం పెంచారు.

ఎంత పెరిగాయి?

విషానికి విరుగుడుగా ఆట్రోపిన్ ఇంజక్షన్ ఇస్తారు. దీని ప్రస్తుత సీలింగ్ ధర రూ.4.57 (ఒక మిల్లీలీటరు). యాంటీబయటిక్‌గా వాడే సెఫాడ్రోక్సిల్ 500 ఎంజీ ట్యాబ్లెట్ ధర రూ.4.47. అలాగే ఇంజక్షన్‌లో వాడే స్ట్రెప్టోమైసిన్ పౌడర్ 1000 ఎంజీ ధర రూ.10.86 (ఒక వయల్). పిలోకార్పిన్ కంటి చుక్కల సీలింగ్ ధర రూ.10.83 (ఒక మిల్లీలీటరు). ఇంజక్షన్‌లో వాడే స్ట్రెప్టోమైసిన్ పౌడర్ 500 ఎంజీ ధర రూ.10.10 (ఒక వయల్). సాల్‌బుటమాల్ ట్యాబ్లెట్ 4 ఎంజీ ధర రూ.0.21, 2 ఎంజీ ధర 0.18. తలసేమియా వ్యాధిగ్రస్థులకు వాడే డెస్‌ఫెర్రియోక్సమిన్ 500 ఎంజీ ధర 188.65 (ఒక వయల్). ఇవన్నీ నిన్నటి వరకూ అమలులో ఉన్న ధరలు. ఇప్పుడు ఇవి యాభై శాతం మేర పెరిగాయి. పైగా వీటిపై 5-12 శాతం వరకూ జీఎస్టీ విధిస్తారు.

అదనపు వడ్డింపులు

సాధారణంగా ఏప్రిల్ 1వ తేదీతో మొదలయ్యే ప్రతి ఆర్థిక సంవత్సరంలోనూ మందుల సీలింగ్ ధరలను ఎన్‌పీపీఏ పెంచుతుంది. ఇది రొటీన్‌గా జరిగే ప్రక్రియే. అంతకుముందు సంవత్సరపు హోల్‌సేల్ ధరల సూచిక (డబ్ల్యుపిఐ) ఆధారంగా ధరలను పెంచుతారు. అయితే 'అసాధారణ పరిస్థితుల'ను సాకుగా చూపి సోమవారం ఔషధ ధరలను అమాంతం యాభై శాతం పెంచారు. ఏటా జరిగే సవరణలకు అదనంగా సీలింగ్ ధరలను పెంచేందుకు లేదా తగ్గించేందుకు డిపిసిఓలోని సెక్షన్ 19 ప్రకారం ప్రభుత్వానికి అధికారం ఉంది.

ఉత్పత్తిదారుల కోరిక మేరకే

ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ధరలు పెంచామని ఎన్‌పిపిఎ వివరణ ఇచ్చింది. ఔషధ ఉత్పత్తిదారుల కోరిక మేరకు ధరలు పెంచామని చెప్పింది. ఔషధాల తయారీలో వాడే మూలకాల ధరలు, ఉత్పత్తి వ్యయం పెరిగాయని, మారకపు విలువలో మార్పులు జరిగాయని, అందువల్ల ఔషధ ధరలను పెంచాలని ఉత్పత్తిదారులు కోరారని తెలిపింది.

హేతుబద్ధత ఏది?

అయితే ప్రభుత్వ వాదనలో హేతుబద్ధత కన్పించడం లేదని అసోసియేషన్ ఆఫ్ డాక్టర్స్ ఫర్ ఎథికల్ హెల్త్‌కేర్ (ఎడిఇహెచ్) సభ్యులు డాక్టర్ గురిందర్ ఎస్ గ్రేవాల్ చెప్పారు. ఈ మందుల ఉత్పత్తి వ్యయం ఎంత పెరిగింది, ఎందుకు పెరిగింది అని ఆయన ప్రశ్నించారు. ఇవన్నీ సాధారణ వ్యాధుల నివారణకు పేద ప్రజలు ఉపయోగించే మందులేనని, వీటిని దీర్ఘకాలం వాడాల్సిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు.

ప్రభుత్వం గత నెలలో నేషనల్ హెల్త్ అకౌంట్స్ పేరిట ఓ నివేదికను విడుదల చేసింది. ప్రస్తుతం ఆరోగ్యంపై పెడుతున్న ఖర్చులో మూడో వంతు (30.84 శాతం) మందులకే అవుతోందని ఆ నివేదిక తెలిపింది. ఆరోగ్యం కోసం పెట్టే ఖర్చులో ఔషధాలు రెండో స్థానాన్ని ఆక్రమించాయి. షెడ్యూల్డ్ డ్రగ్స్‌లో కేవలం ఒకే ఫార్ములాను చేర్చడంపై ప్రజారోగ్య పరిశోధకుడు డాక్టర్ పార్థ్ శర్మ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆస్థమా వ్యాధిగ్రస్థులకు సాల్‌బుటమాల్ ట్యాబ్లెట్ ఇవ్వకూడదని, అది నిదానంగా పనిచేయడమే కాకుండా దుష్ప్రభావాలు కూడా ఉంటాయని ఆయన తెలిపారు. దీని బదులు ఇన్‌హేలర్లు బాగా పనిచేస్తాయని, అయితే వాటి ధర ఎక్కువగా ఉంటుందని, పేద ప్రజలు భరించలేరని, అవి ప్రభుత్వ ఆస్పత్రులలో అందుబాటులో ఉండవని చెప్పారు.

బిజెపికి సరితా పొగాట్ గుడ్‌బై

- ఆప్‌లో చేరిక

న్యూఢిల్లీ : రాజధానిలో బిజెపికి ఎదురు దెబ్బ తగిలింది. రెండు వారాల క్రితమే బిజెపిలో చేరిన మాల్వియా నగర్ వార్డ్ కౌన్సిలర్ సరితా పొగాట్ పార్టీకి గుడ్‌బై చెప్పి తిరిగి ఆప్‌లో చేరారు. స్టాండింగ్ కమిటీ సభ్యుడిని ఎన్నుకునేందుకు సెప్టెంబర్ చివరి వారంలో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశమైంది. దీనికి ఒక రోజు ముందు సరితా ఫోగట్, మరో ఇద్దరు కౌన్సిలర్లు అమ్‌ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. దీంతో కార్పొరేషన్‌లో ఆప్ మెజారిటీ కోల్పోయింది. కాగా సరితా పొగాట్‌ను మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పార్టీలోకి ఆహ్వానించారు. అరవింద్ కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకు సరిత కృషి చేస్తారని చెప్పారు.

నాగాయలంకలో క్షిపణి ప్రయోగ కేంద్రం

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లోని నాగాయలంకలో క్షిపణి ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని క్యాబినెట్ కమిటీ ఆఫ్ సెక్యూరిటీ (సిసిఎస్) ఆమోదం తెలిపింది. వ్యూహాత్మక క్షిపణి వ్యవస్థలను పరీక్షించడం, ముఖ్యంగా రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా పేర్కొంది. ఉపరితలం నుండి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణులతో పాటు ఇతర క్షిపణుల పరీక్షలకు ఈ ప్రాజెక్టు మద్దతునిస్తుందని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) తెలిపింది.

వైకల్యం పేరిట ఎంబిబిఎస్‌లో అడ్మిషన్‌ను అడ్డుకోలేం

- సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : కేవలం 40 శాతం వైకల్యం ఉన్నంత మాత్రాన ఆ అభ్యర్థిని ఎంబిబిఎస్‌లో అడ్మిషన్ పొందకుండా అడ్డుకోలేమని సుప్రీంకోర్టు మంగళవారం వెల్లడించింది. ఎంబిబిఎస్ చదివేందుకు ఆ విద్యార్థి అసమర్థుడని నిపుణుల నివేదిక ఉంటే తప్ప నిరోధించలేమని జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఎలాంటి ఆటంకం లేకుండా వైద్య విద్యను అభ్యసించవచ్చని మెడికల్ బోర్డ్ అభిప్రాయపడిన తర్వాత ఎంబిబిఎస్ కోర్సులో ప్రవేశానికి అనుమతిస్తూ సెప్టెంబర్ 18న జారీ చేసిన ఉత్తర్వులకు వివరణను ఇచ్చింది. వైకల్యంతో బాధపడుతున్న అభ్యర్థి ఎంబిబిఎస్ కోర్సును అభ్యసించే సామర్థ్యాన్ని వికలాంగ అసెస్‌మెంట్ బోర్డ్ పరిశీలించాల్సి వుంటుందని ధర్మాసనం పేర్కొంది.

ఇస్లామాబాద్ చేరుకున్న జైశంకర్

ఇస్లామాబాద్ : షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఒ) సదస్సు కోసం విదేశాంగ మంత్రి జైశంకర్ మంగళవారం ఇస్లామాబాద్ చేరుకున్నారు. అత్యంత భారీ భద్రతా వలయం మధ్య ఇస్లామాబాద్‌లో బుధవారం 23వ ఎస్‌సిఒ సదస్సు ప్రారంభం కానుంది. ఈ సదస్సులో వాణిజ్యం, ఆర్థిక అజెండాపై చర్చ జరగనుందని విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. భారత ప్రతినిధులకు జైశంకర్ నేతృత్వం వహించనున్నారు.

ఉచితాలపై కేంద్రానికి నోటీసులు

న్యూఢిల్లీ : ఎన్నికల సమయంలో ఇచ్చే ఉచిత హామీలపై సుప్రీంకోర్టు కేంద్రానికి, ఎన్నికల కమిషన్ (ఇసి)కి నోటీసులిచ్చింది. బెంగళూరు వాసి శశాంక్ జె.శ్రీధరా దాఖలు చేసిన తాజా పిటిషన్‌పై సిజెఐ డి.వై. చంద్రచూడ్, జస్టిస్ జె.బి. పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. తాజా పిటిషన్‌పై స్పందన తెలపాల్సిందిగా కేంద్రం, ఇసిలను ఆదేశించింది. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా నిరోధించేలా సమర్థవంతమైన చర్యలు తీసుకునేలా ఇసిని ఆదేశించాలని న్యాయవాది శ్రీనివాసన్ పిటిషన్‌లో కోరారు. నియంత్రణలేని ఉచిత హామీలతో ప్రభుత్వ ఖజానాపై గణనీయమైన, లెక్కించలేని ఆర్థిక భారం పడుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఓట్లు పొందిన అనంతరం.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చేలా నిర్ధారించడానికి ఎలాంటి యంత్రాంగం లేదని తెలిపారు.

ముదురుతున్న వివాదం !

- సాక్ష్యాధారాలు లేకుండా మాటలేంటి?
- తీవ్రంగా వ్యతిరేకించిన భారత్
- భారత్‌పై ఆంక్షలను పరిశీలిస్తున్నామన్న కెనడా

న్యూఢిల్లీ, ఒట్టావా : భారత్, కెనడా మధ్య రోజు రోజుకు దౌత్య వివాదం ముదురుతోంది. ఖలిస్తానీ తీవ్రవాది నిజ్జర్ హత్య కేసులో ఎలాంటి ఆధారాలు ఇవ్వకుండా కెనడా నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని భారత ప్రభుత్వం విమర్శించింది. ఈ కేసులో సాక్ష్యాధారాలను పంచుకున్నామంటూ కెనడా చేసిన వ్యాఖ్యలను తోసిపుచ్చింది. భారత ఏజెంట్లకు కెనడాలోని క్రిమినల్ గ్యాంగ్‌లకు ముడిపెడుతూ ట్రూడే ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా విమర్శించింది. కెనడా జాతీయులను లక్ష్యంగా చేసుకుని కోవర్ట్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ట్రూడే చేసిన ఆరోపణలను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. కాగా, కయ్యానికి కాలు దువ్వుతున్న కెనడా తాజాగా ఒక అడుగు ముందుకు వేసి భారత్‌పై ఆంక్షలు విధించే అవకాశాలు వున్నాయంటూ వ్యాఖ్యలు చేసింది.

ఆ దేశ విదేశాగ మంత్రి మెలనీ జోలీ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, భారత్‌పై ఆంక్షల విషయాన్ని పరిశీలిస్తున్నామని సూచనప్రాయంగా తెలిపారు. ప్రతీ అంశమూ చర్చకు వస్తోందని వ్యాఖ్యానించారు. నిజ్జర్ హత్య కేసులో భారత దౌత్యవేత్తలను బహిష్కరించాలన్న నిర్ణయానికి రాయల్ కెనడియన్ పోలీసులు సేకరించిన సాక్ష్యాధారాలే ప్రాతిపదిక అని చెప్పారు. ఇరు దేశాల పరస్పర ప్రయోజనాల కోసం ఈ దర్యాప్తులో సహకరించాలని కోరారు. కెనడాలోని ఖలిస్తానీ అనుకూల శక్తులను లక్ష్యంగా చేసుకుని భారత ప్రభుత్వ ఏజెంట్లు లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో చేతులు కలుపుతున్నారని రాయల్ కెనడా పోలీసులు ఆరోపణలు చేశారు. కెనడా హై కమిషనర్‌తో సహా ఆరుగురు సభ్యులను భారత ప్రభుత్వం బహిష్కరించిన గంటల వ్యవధిలోనే ఈ ఆరోపణలు చేశారు.

ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం, దిగజారుతున్న పరిస్థితుల పట్ల కెనడాలోని భారతీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇరు దేశాల మధ్య అత్యంత సున్నితమైన అంశంపై నెలకొన్న వివాదంలో పార్లమెంట్ ఉభయ సభల ప్రతిపక్ష నేతలను, ఇతర పార్టీల నేతలను ప్రధాని మోడీ విశ్వాసంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

అతి విశ్వాసం వద్దు

- మహారాష్ట్ర నేతలకు రాహుల్ హెచ్చరిక

న్యూఢిల్లీ : అతి విశ్వాసం తగదని, రాబోయే శాసనసభ ఎన్నికలలో కలసికట్టుగా కృషి చేసి విజయం సాధించాలని మహారాష్ట్ర పార్టీ నేతలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచించారు. మహారాష్ట్రకు చెందిన సీనియర్ నేతలతో పార్టీ కేంద్ర నాయకత్వం సోమవారం సమావేశమైంది. హర్యానా ఎన్నికలలో తగిలిన ఎదురు దెబ్బల నేపథ్యంలో ప్రతి అడుగూ జాగ్రత్తగా వేస్తూ ముందుకు సాగాలని వారిని కోరింది. మహారాష్ట్ర, జార్ఖండ్ శాసనసభ ఎన్నికలు ఇండియా కూటమికి కీలకంగా మారాయి. హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేకపోయింది. లోక్‌సభ ఎన్నికలలో బిజెపి ని మెజారిటీకి దూరం చేయగలిగిన కాంగ్రెస్...హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికలలో అతి విశ్వాసాన్ని కనబరచింది. కానీ ఫలితాలు ఆ పార్టీని నిరాశలో ముంచేశాయి. ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో విజయాన్ని సాధించాలని కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్షాలు పట్టుదలగా ఉన్నాయి. మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ)లో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, శివసేన (యుబిటి), ఎన్‌సిపి (శరద్ పవార్) మధ్య సీట్ల సర్దుబాటు కుదుర్చుకోవడం కీలకంగా మారింది.

పాలస్తీనా కోసం పోరాటమంటే మానవాళి కోసం పోరాటమే

- క్యూబాలో వెల్లువెత్తిన సంఘీభావం

హవానా : పాలస్తీనియన్ల ప్రతిఘటనకు క్యూబాలో సంఘీభావం వెల్లువెత్తింది. వేలాది మంది ప్రజానీకం రాజధాని హవానాలో భారీ ర్యాలీ నిర్వహించి పాలస్తీనాకు మద్దతు తెలియజేశారు. ఈ ర్యాలీకి క్యూబా అధ్యక్షులు డియాజ్ కానెల్ నేతృత్వం వహించారు. "నా దేశంలో జీవించే నా హక్కును వారు లాక్కున్నారు. విద్వేషం ఇక్కడితో ఆగదు, నిన్ను చంపుతుంది." అని యువ పాలస్తీనియన్ ఒకరు వ్యాఖ్యానించారు. హవానాలో చదువుకుంటున్న ఆ వ్యక్తి గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న నరమేధంపై తీవ్రంగా స్పందించారు. ఈ మారణకాండ ద్వారా తన మాతృభూమిలో ఇజ్రాయిల్ సృష్టించిన అరాచకానికి భిన్నంగా మంచి భవిష్యత్‌ను నిర్మించాలని ఆ వ్యక్తి ప్రతిన చేశారు. తీవ్రమైన అనిశ్చితి నెలకొన్నా, తమ మాతృభూమి నుండి గెంటేయడానికి ప్రయత్నించినా, ప్రాణనష్టం జరిగినా వాటన్నింటిని తట్టుకుని నిలుచున్న పాలస్తీనియన్ల ప్రతిఘటనకు సంఘీభావంగా క్యూబా రాజధాని హవానాలో ప్రదర్శన జరిగింది. పాలస్తీనా కోసం పోరాటమంటే మానవాళి కోసం పోరాడటమేనని ప్రదర్శకులు నినాదాలు చేశారు. మానవ స్వభావం దయ, కరుణలను లక్ష్యంగా చేసుకోవాలని హవానా టెక్నలాజికల్ యూనివర్శిటీలో

యూనియన్ ఆఫ్ యంగ్ కమ్యూనిస్ట్స్ (యుజెసి)కి చెందిన హిరమ్ లా ఓ హెర్నాండెజ్ వ్యాఖ్యానించారు. నిశ్శబ్దం ఉదాసీనతను, సంక్లిష్టతను సూచిస్తుందని అన్నారు. క్యూబన్ చిన్నారులు, యువత చేతుల్లో ధృఢంగా, సమున్నతంగా పాలస్తీనా జెండా ఎగరాలని యుజెసి జాతీయ కమిటీ ఫస్ట్ కార్యదర్శి మేవిస్ ఎస్టీవ్ ఎచవరియా పిలుపిచ్చారు.

ఆ దాడులన్నీ యుద్ధ నేరాలే !

- శాంతి పరిరక్షకులపై దాడులపై భద్రతా మండలి ఆందోళన

గాజా, బీరుట్ : లెబనాన్‌లో ఐక్యరాజ్య సమితి తాత్కాలిక బలగాలు (యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్)పై వరుసగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో శాంతి పరిరక్షకులపై జరిగే దాడులన్నీ యుద్ధ నేరాల కిందకే వస్తాయని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ హెచ్చరించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించే ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. ఐక్యరాజ్య సమితి సిబ్బంది, ఆస్తుల భద్రత, రక్షణకు హామీ వుండాలి, ఐక్యరాజ్య సమితి సముదాయాలను గౌరవించాలని తెలిపారు. అలా కాకుండా వాటిపై జరిగే ఏ తరహా దాడి అయినా యుద్ధ నేరం కిందకే వస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లోపోస్టు పెట్టారు. యుఎన్ సిబ్బందిని, స్థావరాలను లక్ష్యంగా చేసుకోరాదని స్పష్టం చేశారు. యుఎన్ బలగాలకు ముప్పు కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడరాదని ఇజ్రాయిల్ ఆర్మీతో సహా అన్ని పక్షాలకు స్పష్టం చేశారు.

శాంతి పరిరక్షకులపై జరుగుతున్న దాడుల పట్ల భద్రతా మండలి కూడా తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేసింది. లెబనాన్‌పై అత్యవసర చర్చలు జరిగిన అనంతరం భద్రతా మండలి ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. అయితే ఆ ప్రకటనలో ప్రత్యేకంగా ఇజ్రాయిల్ పేరును గానీ హిజ్బుల్లా పేరును గానీ ప్రస్తావించలేదు. ఐక్యరాజ్య సమితి ఆవరణలను, సముదాయాలను, సిబ్బందిని పరిరక్షించాలని, వారి భద్రత, రక్షణను గౌరవించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. గాజా విషయంలో ఇజ్రాయిల్ వైఖరిని అమెరికా గట్టిగా సమర్థిస్తున్నది. ఉత్తర లెబనాన్‌లో జరిగిన దాడిలో 22మంది సామాన్య పౌరులు మరణించిన ఘటనపై స్వతంత్రంగా, కూలంకషంగా దర్యాప్తు జరగాలని ఐక్యరాజ్య సమితి కోరింది. ఇదిలావుండగా, గాజా వ్యాప్తంగా జరిగిన దాడుల్లో గత 24గంటల్లో 50మంది

పాలస్తీనియన్లు మరణించారు. ఉత్తర గాజాలోని జాబాలియా శరణార్ధ శిబిరాన్ని ముట్టడించిన సైన్యం మంగళవారం మరింతగా దాడిని ఉధృతం చేసింది. జాబాలియాలోని అల్ ఫలూజా ప్రాంతానికి సమీపంలో జరిగిన దాడిలో 17మంది మరణించారు. తూర్పు ఖాన్ యూనిస్‌లోని బనీ సుహేలియా ప్రాంతంలో ఒకే కుటుంబానికి చెందిన మరో 10మంది మరణించారు. సెంట్రల్ గాజాలోని నుస్రత్ శిబిరంలో ఒక ఇంటిపై జరిగిన దాడిలో 8మంది మరణించారు. గాయపడిన వారికి వైద్యం అందించడానికి వెళ్ళిన సిబ్బందిపై కూడా దాడి జరిగిందని, వారు ప్రయాణిస్తున్న అంబులెన్సుపై కాల్పులు జరిగాయని, ఒక డాక్టర్ మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. గత పది రోజులుగా జాబాలియా శరణార్ధ శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులను ఉధృతంగా సాగిస్తోంది.

గాజాలోని మిగిలిన ప్రాంతాలతో ఉత్తర గాజాకు సంబంధాలు తెగిపోయినట్లు కనిపిస్తోందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయం మంగళవారం వ్యాఖ్యానించింది. వరుసగా సాగుతున్న దాడులు, ఘర్షణలు, తరలింపు ఆదేశాలతో ఉత్తర గాజాలో పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయని ఐసిఆర్‌సి గాజా హెడ్ అడ్రియన్ జిమర్‌మన్ వ్యాఖ్యానించారు. వృద్ధులు, క్షతగాత్రులు, వైకల్యంతో బాధపడుతున్నవారిని ఎక్కడకు తరలించే అవకాశాలు లేవని, అందువల్ల వారిని కాపాడుకోవడం కీలకంగా మారిందని అన్నారు.

వెనిజులా హింసకు ఎలాన్ మస్క్ కుట్ర

- అధ్యక్ష ఎన్నికలకు ముందు నుంచే టెక్ దిగ్గజం కుయుక్తులు
- మదురో విమర్శలు

కారకాస్ : వెనిజులాలో శాంతిభద్రతలను దెబ్బ తీసేందుకు టెక్ టైకూన్, ట్విట్టర్ తదితర సంస్థల అధినేత ఎలాన్ మస్క్ కుట్రకు పాల్పడ్డారని వెనిజులా అధ్యక్షులు నికొలస్ మదురో విమర్శించారు. దేశంలో హింసను రెచ్చగొట్టేందుకు మస్క్ వంద కోట్ల డాలర్లు పెట్టుబడి పెట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో అధ్యక్ష ఎన్నికలు ముగిసిన అనంతరం ఈ కుట్ర పన్నారని అన్నారు. జులై 28న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మదురో విజయం సాధించారని జాతీయ ఎన్నికల కమిషన్ ప్రకటించింది. మదురో ప్రత్యర్థి గోంజాలెజ్ అసలైన విజేత అని అమెరికా సహా పశ్చిమ దేశాలు ప్రచారం చేస్తూ, ఘర్షణలకు దిగాయి. వెనిజులాలో ఎన్నికల ప్రక్రియకు వ్యతిరేకంగా హింస చెలరేగేలా కుట్ర పన్ని అందుకోసం పెద్ద మొత్తంలో వందకోట్ల డాలర్లకు పైగా మస్క్ ఖర్చు పెట్టారని మదురో విమర్శించారు. తనను అధికారం నుండి వైదొలగేలా చేసేందుకు జరుగుతున్న ఈ కుట్రలు, కుతంత్రాల వెనుక అమెరికా ప్రభుత్వ హస్తం వుందని ఆయన విమర్శించారు. జులైలో అధ్యక్ష ఎన్నికల అనంతరం మస్క్ మాట్లాడుతూ మదురో పెద్ద ఎత్తున ఎన్నికల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. వెనిజులాలో మదురో ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఆర్థికంగా, రాజకీయంగా ఒత్తిడి తేవాలన్నది అమెరికా విధానంగా వుంది. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల మిత్రులు మదురోకు వ్యతిరేకంగా ఆయన ప్రత్యర్థి జువాన్ గెయిడోను వెనిజులా నేతగా గుర్తిస్తూ కుయుక్తులకు పాల్పడుతూనేవున్నారు.

హైకోర్టు న్యాయమూర్తులుగా మరో ముగ్గురు

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులుగా మరో ముగ్గురు రానున్నారు. సుప్రీంకోర్టు కొలిజియం.. ముగ్గురు న్యాయవాదులు కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్ పేర్లను హైకోర్టు న్యాయమూర్తులుగా నియామకానికి పేర్లను సిఫార్సు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జె సంజయ్ ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయితో కూడిన కొలీజియం మంగళవారం సమావేశమై ఈ మేరకు తీర్మానించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సంబంధిత తీర్మాన కాపీని సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేసింది. తీర్మానాన్ని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదం తరువాత రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసి గెజిట్ విడుదల చేస్తారు. ప్రస్తుతం రాష్ట్ర హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తితో సహా 26 మంది న్యాయమూర్తులు ఉన్నారు. వీరి ముగ్గురు నియామకంతో న్యాయమూర్తుల సంఖ్య 29 మంది పెరుగుతుంది. అయితే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 37 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది. కానీ ఎప్పుడూ 37 మంది న్యాయమూర్తులు లేరు. ప్రస్తుతం 11 ఖాళీలు ఉన్నాయి. ఈ ముగ్గురు నియామకపు ప్రక్రియ పూర్తయితే, అప్పుడు ఖాళీల సంఖ్య 8కి తగ్గుతాయి.

ప్రపంచ దేశాలకు భారత మొబైల్స్

- వేగంగా విస్తరిస్తున్న ఫోన్ల తయారీ కంపెనీలు
- ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రపంచ దేశాలకు మొబైల్ ఫోన్లను అందించే స్థాయికి భారత్ ఎదిగిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసి) 2024 ప్రారంభోవత్సంలో మోడీ మాట్లాడుతూ.. దేశంలో మొబైల్ తయారీ యూనిట్లు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. భారత్ గతంలో కేవలం రెండు మొబైల్ తయారీ యూనిట్లు ఉండగా.. ప్రస్తుతం వీటి సంఖ్య 200కు పైగా పెరిగిందన్నారు. టెలికమ్యూనికేషన్స్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో వస్తోన్న మార్పులను గమనిస్తూ ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. భారత్ ఒకప్పుడు వివిధ దేశాల నుంచి మొబైళ్లను భారీగా దిగుమతి చేసుకోగా.. ఇప్పుడు ఎగుమతి చేస్తోందన్నారు. గతంలో కంటే దేశీయంగా ఆరు రెట్లు ఎక్కువ మొబైల్ ఫోన్‌లను ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీలో వచ్చే ఆవిష్కరణలకు భారత్ నాయకత్వం వహించాలని సూచించారు. రెండేళ్ల క్రితం ప్రారంభించిన 5జి సేవలు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ రెండో అతిపెద్ద 5జి మార్కెట్‌గా అవతరించిందన్నారు. పెరుగుతున్న ఎఐ టెక్నాలజీని ప్రజలు మంచి కోసమే వాడుకోవాలన్నారు.

ఎఐ సంస్థలను ప్రోత్సహించాలి : ఆకాష్ అంబానీ

ప్రపంచంలో డిజిటల్ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతోందని జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ ఛైర్మన్ ఆకాష్ అంబానీ అన్నారు. రాబోయే రోజుల్లో 6జితో మరింత మెరుగైన సేవలందించనున్నామన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకోవడానికి ఎఐ కీలకంగా మారనుందన్నారు. సమగ్ర ఎఐ సేవలందించే సంస్థలను ప్రభుత్వం ప్రోత్సాహించాలన్నారు.. ప్రభుత్వం డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎఐ ఆధారిత మెషీన్ లెర్నింగ్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్న భారతీయ కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించాలన్నారు.

జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా నేడు ఒమర్ అబ్దుల్లా ప్రమాణం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్ తొలి ఎన్నికైన ప్రభుత్వం బుధవారం కొలువుదీరనుంది. జమ్మూకాశ్మీర్ పదో ముఖ్యమంత్రిగా, విభజిత జమ్మూకాశ్మీర్ తొలి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పదవీ స్వీకార ప్రమాణం చేయనున్నారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు శ్రీనగర్‌లోని ఎస్‌కె ఇంటర్నేషనల్ సెంటర్ (ఎస్‌కెఐసిసి)లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లాతో మంత్రులుగా తొమ్మిది మంది చేత లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రమాణం చేయించనున్నారు. పదవీ స్వీకార ప్రమాణ వేడుకకు ఎస్‌కెఐసిసిను అంగరంగవైభవంగా ముస్తాబు చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు తారిఖ్ హమీద్ కర్రా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జిఎన్ మాలిక్, ఆమాద్మీ పార్టీ జాతీయ కార్యదర్శి పంకజ్ కుమార్ గుప్తా, స్వతంత్ర ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పయారే లాల్ శర్మ, సతీష్ శర్మ, మహ్మద్ అక్రమ్, రామేశ్వర్ సింగ్, ముజాఫర్ ఇక్బాల్ ఖాన్ మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం సమన్వయ కర్త ప్రకాశ్ కరత్, ఎస్‌పి అధినేత అఖిలేష్ యాదవ్, డిఎంకె ఎంపి కనిమొళి, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌తో పాటు వివిధ పార్టీల నేతలు హాజరుకానున్నారు. కాగా జమ్మూకాశ్మీర్ శాసనసభకు ఐదుగురు సభ్యులను నామినేట్ చేసేందుకు లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్న అధికారాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌ను అనుమతించింది.

అశాంతి వేళ..శాంతి బహుమతా?

- ఈ ఏడాది నోబెల్ ప్రకటించకుండా ఉండాల్సింది
- సిప్రి డైరెక్టర్ డాన్

స్టాక్‌హోం : ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఘర్షణలు, యుద్ధాలు, ముఖ్యంగా గాజాలో దాడులను నిలువరించడంలో ప్రపంచ, అంతర్జాతీయ సంస్థల అశక్తత వెల్లడవుతున్నదని, ఈ కారణంగా నోబెల్ శాంతి బహుమతిని ఈ ఏడాది ఎవరికీ ప్రకటించకుండా వుండాల్సిందని స్టాక్‌హోం అంతర్జాతీయ శాంతి పరిశోధనా సంస్థ (సిప్రి) డైరెక్టర్ డాన్ స్మిత్ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ ఏడాది నోబెల్‌శాంతి బహుమతిని జపాన్ సంస్థ నిహాన్ హిదాన్క్యోకు ప్రకటించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అమెరికా జరిపిన అణు బాంబు దాడులను ఎదుర్కొని బతికి బయటపడిన వారితో ఏర్పడిన ఈ సంస్థ శాంతి కోసం ప్రచారం చేస్తోంది. ఆ సంస్థకు శాంతి బహుమతి రావడం అభినందనీయమేనని అన్నారు. అయితే శాంతి నెలకొనడం ముఖ్యమని, అంతేకానీ బహుమతి ప్రకటించారా లేదా అనేది కాదని అన్నారు. ఈ ఏడాది ఎవరికీ బహుమతిని ప్రకటించకపోతే దానివల్ల ప్రపంచానికి ఒక సందేశం వెళ్లేదని, ప్రపంచ రాజకీయ వ్యవస్థలో నెలకొన్న లోపాన్ని ఎత్తి చూపినట్లు వుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఘర్షణలను నివారించడంలో కనీసం తగ్గించడంలో ఈ అంతర్జాతీయ వ్యవస్థ అసమర్ధురాలైనట్లు కనిపిస్తోందన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పెరుగుతున్న అనిశ్చితి !

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబరు 5న జరగనున్నాయి. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు పోటీ పడుతున్న ఈ ఎన్నికల్లో పోలింగ్ జరిగే తేదీ దగ్గరపడుతున్న కొద్దీ అనిశ్చితి పెరుగుతోంది. ఎవరు గెలుస్తారనే విషయంలో ఉత్కంఠ నెలకొంటోంది. ట్రంప్ కన్నా హారిస్ ఆధిక్యతను కొనసాగిస్తున్నారని తాజాగా నిర్వహించిన పోల్‌లో వెల్లడైంది. కానీ అనూహ్యమైన రీతిలో తానే గెలుస్తానంటూ తనకు అనుకూలంగా వున్న అంశాలను రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ పేర్కొంటున్నారు. సెప్టెంబరు 29, అక్టోబరు 6 మధ్య జరిగిన న్యూయార్క్ టైమ్స్, సియనా కాలేజీ పోల్‌లో కమలా హారిస్‌కు 49, ట్రంప్‌కు 46 శాతం ఓట్లు లభించాయి. ఈ పోల్‌లో 3,385మంది ఓటర్లు పాల్గొన్నారు. మార్పును తీసుకువచ్చే అభ్యర్ధిగా హారిస్‌ను యువ ఓటర్లు చూస్తున్నారు. యువత వరకు చూసినట్లైతే అభ్యర్ధులిద్దరి మధ్య తేడా 58 శాతం, 34శాతంగా వుంది. అదే పురుష ఓటర్లకు సంబంధించి పరిశీలిస్తే ట్రంప్ 11పాయింట్లతో ఆధిక్యతలో వున్నారు. అయితే దేశ ఆర్థిక వ్యవస్థ పట్ల ప్రధానంగా ప్రజల్లో ఆందోళన నెలకొంది. దీన్ని సక్రమంగా చక్కదిద్దగలిగే సమర్ధత ట్రంప్‌కే వుందని హారిస్‌కు లేదని ఎక్కువమంది ఓటర్లు భావిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. మరోవైపు నమోదైన ఓటర్లలో, ఆఫ్రికన్ వారసత్వం కలిగిన పౌరుల్లో మెజారిటీ ప్రజలు కమలా హారిస్ వైపే మొగ్గు చూపుతున్నారు. అయితే ఆమె కచ్చితంగా మరింత మెరుగైన రీతిలో మార్పు తీసుకువస్తుందని విశ్వసించలేకపోతున్నారని ఎపి-ఎన్‌ఓఆర్‌సి సెంటర్ ఫర్ పబ్లిక్ అఫైర్స్ రీసెర్చ్ పోల్ వెల్లడించింది. కీలకమైన రాష్ట్రాలు, వూగిసలాట ఎక్కువగా వుండే రాష్ట్రాలు అంతిమంది ఈ పోరును నిర్ణయిస్తాయని భావిస్తున్నారు. చివరి వారాల్లో అభ్యర్ధుల కార్యాచరణే ప్రధానంగా కూడా వుండనుంది.

మీకోసం

బెండకాయ వేపుడు చేసేటప్పుడు అందులో ఒక స్పూన్ పెరుగు కలపడం వల్ల ముక్కలు అతుక్కోకుండా ఉంటాయి.

జీవన సౌరభం

గెలవడానికి కారణాలు కాదు, మార్గాలను అన్వేషించాలి.

వైద్యుని అర్హత

భువనగిరి రాజ్యంలో రాజవైద్యుని ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. పలు పరీక్షల అనంతరం చివరకు రంగయ్య, శివయ్య అనే ఇద్దరు వైద్యులు మిగిలారు. వారిని తరువాతి రోజు ఉదయం రమ్మని పంపాడు మంత్రి సుబుద్ధి. మరుసటి రోజు వేకువనే వచ్చాడు రంగయ్య, మాసిన బట్టలతో ఆలస్యంగా వచ్చాడు శివయ్య, 'నాయనలారా మీ ఇరువురిని ఉదయం రమ్మన్నాను కాని ఒకరు ముందుగా, మరొకరు ఆలస్యంగా వచ్చారు కారణం ఏంటి' అన్నాడు మంత్రి.

'మంత్రివర్యా... మధ్యాహ్నం వరకు మంచి ముహూర్తం లేదు అందుకే శుభఘడియలు ఉన్న ఉదయాన్నే బయలుదేరి వచ్చాను' అన్నాడు రంగయ్య. 'అయ్యా సరైన సమయానికే బయలుదేరాను, దారిలో ఒక బాలిక ప్రమాదవశాత్తు మురుగు కాల్వలో పడిపోయింది. రాజవైద్య పదవి రాకున్నా నేను నేర్చిన వైద్య వృత్తితో బతుక గలను. కానీ నా కళ్ళముందే సాటి ప్రాణం ఆపదలో ఉంటే ఆదుకోకపోవడం నా వృత్తికే అవమానం. అందుకే ప్రాణపాయ స్థితిలో ఉన్న ఆ బాలికకు రక్షించి, వైద్యం చేసి రావడం వలన ఆలస్యం జరిగింది' అన్నాడు శివయ్య.

అప్పుడు మంత్రి 'ఓ రంగయ్య... ముహూర్తం లేకుండా పుట్టి, ముహూర్తం లేకుండా మరణించే మనిషికి ఈ ముహూర్తం ఎక్కడ నుండి వచ్చింది? ప్రతి విషయాన్ని ముహూర్తంతో ముడిపెట్టడం అవివేకం. తేలుకుట్టినా, పాము కరచినా లేక మరేదైనా ఆపద సంభవించినా ముహూర్తం వచ్చేదాక ఆగితే ఆ ప్రాణం ఆగుతుందా? సరైన సమయంలో చికిత్స అందిస్తేనే కదా ఎవరి ప్రాణాలైనా రక్షింపబడేది. మంచి మనస్సుతో ప్రారంభించి కృషితోనే విజయం సాధించగలం అని అందరికి తెలిసిందే కదా!' అన్నారు. అలాగే 'కళ్ళ ముందు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి అనే నీ నిర్ణయం అభినందనీయం నీవే రాజవైద్యుని పదవికి అర్హుడవు' అని శివయ్యకి ఆ పదవి అప్పగించారు మంత్రి సుబుద్ధి.

– డా.బెల్లంకొండ నాగేశ్వరరావు

నేను గీసిన బొమ్మ

శ్రావణ్ కుమార్,
6 తరగతి, గవర్నమెంట్,
మోడల్ హై స్కూలు,
నెల్లూరు సిటీ,



ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, ఆ స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

విద్యార్థుల్లో సమగ్ర వికాసం...

విద్యార్థి దశ ఓ మధురానుభూతి. అయితే తీవ్ర ఒత్తిడితో కూడిన నేటి చదువుల వల్ల విద్యార్థులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పుస్తకాల బరువు, హోంవర్కులు, పరీక్షలు, మార్కులు, ర్యాంకులు వంటి వాటి హోరుతో తీవ్ర మానసిక వేదనకు గురౌతున్నారు. ఆటపాటలు కరువై ఎప్పుడూ పుస్తకాలతో కుస్తీ పడుతుండటంతో మధుర స్మృతులకు లోనై తీవ్ర ఒత్తిడికి గురౌతున్నారు. విషయ పరిజ్ఞానం, ఆలోచనాశక్తి, సృజనాత్మకత, ప్రశ్నించేతత్వం అంతంతమాత్రంగానే ఉంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని, నైపుణ్యాలను పెంపొందించటమే లక్ష్యంగా కొందరు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థి వికాస వాహిని (వివివి) నిరంతరం కృషి చేస్తోంది.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రతినిధులు

కృష్ణాజిల్లా కంకిపాడు పట్టణం బ్యాంకు కాలనీ (వాణీనగర్)లో ఏర్పాటైన స్వచ్ఛంద సేవా సంస్థ విద్యార్థి వికాస వాహిని. భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఈ సంస్థను ఏర్పాటుచేశారు. 20 సంవత్సరాలకుపైగా మేనేజ్‌మెంట్, బోధన వృత్తిలో అపారమైన అనుభవం కల్గి వివిధ యూనివర్శిటీలు, రిక్రూట్‌మెంట్ కంపెనీలతో అనుబంధం ఉన్న బిఎస్‌ఎన్‌ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (విశ్రాంత) వేములపల్లి కేశవరావు వ్యవస్థాపకులుగా ఈ సంస్థను 2015 జులైలో స్థాపించారు.

సామాజిక సేవే లక్ష్యం... విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా స్థాపించిన ఈ సంస్థలో 125 మంది విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, విద్యాధికారులు, రచయితలు, మేధావులు, సమాజ సేవకులు భాగస్వాములై ఉన్నారు. మరెందరో సలహాలు, సూచనలు అందజేస్తున్నారు. అయితే మొత్తం ఐదుగురు వ్యక్తులు, వ్యవస్థాపకుని కుటుంబ సభ్యులు, స్నేహితులు కీలకంగా ఉండి ఈ సంస్థను నడిపిస్తున్నారు. వీరందించే సహాయ సహకారాల తోనే ఈ సంస్థ ముందుకు సాగుతోంది. పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో సమగ్ర మనో వికాసానికి తమవంతుగా కృషిచేస్తున్నారు. ప్రాథమిక విద్య సమయంలోనే నైతిక విలువలు, జీవన నైపుణ్యాలు, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ఈ సంస్థ ప్రతినిధులు అలవర్చుతున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్యను అభ్యసించే వారికి విమర్శనాత్మక దృష్టి, సృజనాత్మకత, భావ ప్రకటనా సామర్థ్యం, పరస్పర సహకారం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయటానికి కృషిచేస్తున్నారు. సామాజిక సమానత్వం, న్యాయం, ప్రపంచ సంఘీభావం పెంపొందించటం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి సమస్య గురించి హేతుబద్ధంగా ఆలోచించటం, పరిస్థితులను అవగాహన చేసుకోవటం, ఊహించటం, పోల్చటం, క్షేత్రస్థాయి జ్ఞానాన్ని పెంపొందించటానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. చదువుకునే రోజుల్లో ఉన్నత ప్రమాణాలకు పునాదులు వేసేందుకు ఈ సంస్థ నిర్విరామంగా కృషిచేస్తోంది.

త్రీ బీ...త్రీ సీలతో ఆరోగ్య సూత్రాలు

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి గాను వారి శారీరక, మానసిక, విజ్ఞాన శక్తులను పెంపొందించే విధంగా త్రీ బి (బాడీ, బ్రెయిన్, బుక్) ఫార్ములాతో, 3 సీ (కాన్ఫిడెన్స్, క్యారెక్టర్, కంపెటెన్స్) పెంపొందించే వివిధ కార్యక్రమాలను గత ఆరేళ్లుగా వివివి సంస్థ కొనసాగుతోంది. ఆరోగ్య సూత్రాలపై అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తోంది. సదస్సులు, సమావేశాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తోంది. ఆటల్లో ప్రోత్సాహం, వ్యాయామం వంటివి నేర్పించటం, యోగా తరగతులు ఏర్పాటు చేయిస్తున్నారు. అవగాహనా శక్తి పెంపొందించే విధంగా మోటివేషనల్ క్లాసులు, వారాంతపు, వేసవి తరగతులను వివిధ విషయాలపై నిర్వహిస్తున్నారు. పెద్దఎత్తున వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తుండటం ద్వారా విద్యార్థుల్లో ప్రపంచ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక విషయాలపై అవగాహన, ఆసక్తి పెంపొందించటానికి కృషి చేస్తున్నారు. మేధోశక్తిని పెంపొందించటానికి పుస్తక పఠనం, ఆన్‌లైన్ ప్రోగ్రాములు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

విద్య, వైజ్ఞానిక, ఆరోగ్య కార్యక్రమాలకు పెద్దపీట

కరోనాకు ముందు రోజుల్లోనూ ఈ సంస్థ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించింది. ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయాల్లో పెద్దఎత్తున విద్యార్థుల కోసం అనేక విద్య, వైజ్ఞానిక, ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించింది. మూడు నుంచి ఏడోతరగతి వరకూ ఒక బ్యాచ్, ఎనిమిది నుంచి డిగ్రీ వరకూ చదివే విద్యార్థుల కోసం ఇలా పలు బ్యాచ్‌లుగా ఏర్పాటుచేసి ఆన్‌లైన్ తరగతులు పెద్దఎత్తున బోధించారు. కంకిపాడులోని సంస్థ కార్యాలయంలో ప్రతి ఆదివారం ఉచిత ఆంగ్ల భాషపై శిక్షణ, పుస్తక పఠన కార్యక్రమాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. ఏటేటా పదో తరగతి విద్యార్థుల కోసం ఒత్తిడి లేని విద్యను అభ్యసించటంపైనా, కెరీర్ గైడెన్స్‌పైనా మార్గదర్శకత్వం వహిస్తూ ఉన్నత చదువులపై అవగాహనా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల కోసం కూడా కరోనా సమయంలోనూ, ఆ తర్వాత కూడా వారి ఆరోగ్య రక్షణకు, మానసిక వికాసానికి తగిన సూచనలు, సలహాలను అందిస్తున్నారు.

స్మార్ట్ మాయ నుంచి బయటపడేలా...

స్మార్ట్ మాయ (సెల్‌ఫోన్లు) పిల్లల జీవితాలను కబళించేస్తోన్న విషయం తెలిసిందే. నిద్ర లేచించి మొదలు రాత్రి పడుకునే వరకూ స్మార్ట్ ఫోన్‌తోనే. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకొచ్చేలా పుస్తక పఠనంపై దృష్టి పెట్టేందుకు ఈ 'వివివి' సంస్థ ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తోంది. తద్వారా విలువలు నేర్చుకుంటున్నారు. మార్గదర్శకంగా ఉంటున్నారు. మానసిక పరిణితిని పొందుతున్నారు. కొత్త విషయాలను సులభంగా తెలుసుకోగల్గుతున్నారు. సామాజిక అంశాలపై ఎంచక్కా అవగాహన పెంపొందించుకుంటున్నారు.

నైతిక బోధనలతో మంచి సమాజం

విద్యార్థుల్లో నైతిక ప్రమాణాలు పెంచటమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. చిన్నప్పుడే పిల్లల్లో జాతీయ భావాలు, అభ్యుదయ విషయాలు తెలియజేస్తే వారు రాబోయే తరాల్లో మంచి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారు. విద్యార్థుల సర్వతోముఖాభివద్ధి కోసం కృషిచేసే ఉపాధ్యాయులను గుర్తించి వారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను సైతం అందిస్తున్నా. ఈ కషిలో ఎందరో అభ్యుదయవాదులు భాగస్వాము లవుతున్నారు.

–యడవల్లి శ్రీనివాసరావు

వేములపల్లి కేశవరావు,
వ్యవస్థాపక అధ్యక్షులు,
విద్యా వికాస వాహిని

ఉపాధ్యాయురాలును సత్కరిస్తున్న కేశవరావు

'సినీమాయ' పోస్టర్ విడుదల

సినీరంగంలో జరుగుతున్న పరిణామాలను కళ్ళకు కట్టినట్లుగా చూపించే అద్భుత కావ్యంగా 'సినీమాయ' సినిమా నిలిచిపోతుందని విశాఖపట్టణం శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్ అన్నారు. అనీష్ ఆయక్కర, విజయ్, రోహిత్, ఆశా, సస్మిత, మీనాక్షి తదితరులు ప్రధాన తారాగణంగా రూపుదిద్దుకున్న సినిమా 'సినీమాయ'. రాజాసాగి సత్యనారాయణ రాజు (కుర్రబాబు) నిర్మాతగా, గిరి చిన్నా దర్శకత్వంలో అనఘ దేవి మూవీస్, అరకు సినీ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా వాల్‌పోస్టర్‌ను విశాఖ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, జిఎస్‌టి కమిషనర్ గజపతి వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినిమా రంగమనేది ఒక సరికొత్త ప్రపంచమనీ, అందులో రాణించటం చాలా చిన్న విషయం కాదన్నారు. విశాఖపట్టణం, అరకు, అనకాపల్లి, ఎస్.కోట తదితర ప్రాంతాల్లో ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకోవటం ఎంతో సంతోషదాయకమని అన్నారు. దర్శకుడు గిరి చిన్నా, నిర్మాత రాజా సాగి సత్యనారాయణ రాజు (కుర్రబాబు) చిత్ర విశేషాలను వివరించారు. ఈ సినిమాకు డిఓపి ఎస్.ప్రసాద్, జయసూర్య, ఎడిటింగ్ పి.శ్యామ్‌కుమార్, సంగీతం ప్రమోద్‌కుమార్ పరిసర్ల అందించారు. ప్రొడక్షన్ నం.2గా ఈ సినిమా తెరకెక్కింది. ఈ కార్యక్రమంలో కెమెరామెన్లు జయసూర్య, ప్రసాద్‌లతోపాటుగా చిత్ర యూనిట్ ప్రతినిధులంతా పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'సిటాడెల్' ట్రైలర్

'సిటాడెల్:హనీ–బన్నీ' పేరుతో నిర్మితమవుతున్న ఓ సిరీస్‌లో హీరోయిన్ సమంత నటిస్తున్నారు. ఇందులో సమంతతో పాటుగా బాలీవుడ్ హీరో వరుణ్‌ధావన్ లీడ్‌రోల్స్ చేశారు. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్లు విడుదల చేశారు. 'ఖుషి' సినిమా తర్వాత ఆమె అనారోగ్య కారణాలతో నటించలేదు. ట్రైలర్ చూస్తే సిరీస్ అంతా ఫుల్ యాక్షన్ రోల్‌లా సాగేలా కనిపించింది. ఇందులో సమంత ఓ సీక్రెట్ ఏజెంట్. ఆమెకు ఓ కూతురు కూడా ఉంటుంది. మరోవైపు వరుణ్ కూడా సీక్రెట్ ఏజెంట్. వీళ్లిద్దరూ ఎలా కలిశారు? ఏ మిషన్స్ పూర్తిచేశారనేదే స్టోరీగా తెలుస్తోంది. ట్రైలర్‌లో ఫుల్ యాక్షన్ చూపించారు. గన్ ఫైరింగ్, ఫైటింగ్‌లో సుమంత కనిపించింది. అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో నవంబర్ 7 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులోకి రానుంది.

బ్రాండ్ అంబాసిడర్‌గా రష్మిక

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన నిమిత్తం హీరోయిన్ రష్మికను కేంద్రప్రభుత్వం బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'నా డీప్ ఫేక్ వీడియోను చాలా వైరల్ చేశారు. అదో సైబర్ నేరం. అప్పుడే ఇలాంటి సైబర్ నేరాలకు వ్యతిరేకంగా నిలబడాలనీ, వీటిపై అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నా. అందుకే ఇప్పుడు భారత ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా. కేంద్ర హోం అఫైర్స్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పనిచేస్తోంది. ఆ సంస్థకు నేను బ్రాండ్ అంబాసిడర్. సైబర్ నేరగాళ్లు ఎలా దాడి చేస్తారో చెప్పలేం. కాబట్టి అందరూ జాగ్రత్తగా ఉండాలి. అందరం కలిసికట్టుగా పోరాడుదాం. సైబర్ నేర రహిత దేశాన్ని సృష్టించుకుందాం' అంటూ పేర్కొన్నారు. కర్నాటకకు చెందని రష్మిక హీరోయిన్‌గా చాలా తక్కువ కాలంలో పాన్ ఇండియా స్థాయికి ఎదిగారు. 'పుష్ప' మూవీతో ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం ఆమె 'పుష్ప 2', 'గర్ల్‌ఫ్రెండ్' సినిమాల్లో నటిస్తున్నారు. కొన్ని హిందీ సినిమాల్లో కూడా నటిస్తున్నట్లుగా సమాచారం.



సాయి కొత్త ప్రాజెక్టు మేకింగ్ వీడియో విడుదల

సాయి దుర్గ తేజ్ నటిస్తోన్న కొత్త చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రోహిత్ కెపి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి, ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా హీరో పుట్టినరోజు సందర్భంగా సినిమా మేకింగ్ వీడియోను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇటీవలే ప్రముఖ ఫైట్ మాస్టర్స్ కొరియోగ్రాఫ్ చేసిన 15 రోజుల యాక్షన్–ప్యాక్ట్ షెడ్యూల్‌ని ఈ చిత్ర బృందం పూర్తి చేసింది. ఈ చిత్రంలో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు.



డిసెంబరు 20న 'సారంగపాణి జాతకం'

మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం 'సారంగపాణి జాతకం'. ఇందులో ప్రియదర్శి, రూప కొడుయూర్ జంటగా నటిస్తున్నారు. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' చిత్రాల తర్వాత మోహన కృష్ణ, శివలెంక కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం ఇది. డిసెంబర్ 20న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నామ'ని నిర్మాత తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం డబ్బింగ్ చివరి దశలో ఉంది. త్వరలో సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని చెప్పారు.

తొలిరోజు ఆట సాగేనా..?

- పొంచివున్న వర్షం ముప్పు
- భారత్–న్యూజిలాండ్ తొలి టెస్ట్ నేటినుంచి
- ఉదయం 9.30గం॥లకు

బెంగళూరు: భారత్–న్యూజిలాండ్ జట్ల మధ్య చిన్నస్వామి స్టేడియం వేదికగా బుధవారం నుంచి తొలిటెస్ట్ ప్రారంభం కానుంది. మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్‌తో తలపడేందుకు న్యూజిలాండ్ జట్టు విచ్చేసింది. సొంతగడ్డపై తిరుగులేని ఫామ్‌లో ఉన్న టీమిండియాను న్యూజిలాండ్ ఓడించడం కష్టమే అయినా.. ఈ టెస్ట్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఇటీవలే బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌ను 2–0తో వైట్‌వాష్ చేసి.. 18వ సారి టెస్టు సిరీస్ పట్టేసిన టీమిండియా ఇక న్యూజిలాండ్‌తో తాడోపేడో తేల్చుకోనుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి 2024–25) ఫైనల్‌కు అగ్రస్థానంలో నిలిచిన రోహిత్ శర్మ బృందం కివీస్‌ను మూడు టెస్టుల్లో ఓడిస్తే ఫైనల్ చేరడం ఖాయం. దీంతో తొలి టెస్టుకోసం భారత ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చుతున్నారు. అయితే.. బెంగళూరు వేదికగా జరిగే ఈ టెస్టు మ్యాచ్‌కు వాన ముప్పు పొంచి ఉంది. బెంగళూరులో మూడు రోజులుగా భారీ వర్షం పడుతోంది. బుధవారం, గురువారం మాత్రమే కాదు ఆ తర్వాత రోజులు కూడా చినుకులు పడే అవకాశం ఉందని ఇక్కడి వాతావరణ శాఖ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఐదు రోజుల్లో వాతావరణం మేఘావృతమై ఉంటుందని, వర్షం కురిసేందుకు 40శాతం అవకాశముందని వెల్లడించింది. న్యూజిలాండ్ మాజీ సారథి కేన్ విలియమ్సన్ తొలి టెస్టుకు దూరం కానున్నాడు. యువ పేసర్ బేన్ సియర్స్ కూడా గాయంతో డగౌట్‌కే పరిమితం కానున్నాడు. దాంతో.. స్వదేశంలో ఎంతటి ప్రత్యర్ధినైనా చిత్తుగా ఓడించే టీమిండియాకు కివీస్ ఏ మేరకు సవాల్ విసురుతుందో చూడాలి. ఇంతకుముందు భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ జట్టు 0–1తో సిరీస్‌ను కోల్పోగా.. భారత పర్యటనకు ముందు ఆ జట్టు శ్రీలంకలో పర్యటించి 2–0తో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయిన ఒత్తిడితో భారత్‌తో సిరీస్‌కు సిద్ధమైంది.

జట్లు(అంచనా)...

ఇండియా: రోహిత్(కెప్టెన్), జైస్వాల్, శుభ్‌మన్, కోహ్లి, పంత్(వికెట్ కీపర్), కెఎల్ రాహుల్, జడేజా, అశ్విన్, సిరాజ్, ఆకాశ్‌దీప్, బుమ్రా.

న్యూజిలాండ్: లాథమ్, కాన్వే, యంగ్, రచిన్ రవీంద్ర, మిఛెల్, బ్లండెల్, ఫిలిప్స్, సాంట్నర్/హెన్రీ, చాప్మన్, రూర్కే, అజాజ్ పటేల్.

గులామ్ సెంచరీ

- పాకిస్తాన్ 259/5
- ఇంగ్లండ్‌తో రెండోటెస్ట్

ముల్తాన్: ఇంగ్లండ్‌తో ప్రారంభమైన రెండోటెస్ట్‌లో పాకిస్తాన్ అరంగేట్ర బ్యాటర్ కమ్రన్ గులామ్ సెంచరీతో రాణించాడు. 224 బంతుల్లో 118పరుగులతో రాణించడంతో పాకిస్తాన్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 5వికెట్ల నష్టానికి 259పరుగులు చేసింది. పాకిస్తాన్ తరపున అరంగేట్రం టెస్ట్‌లోనే సెంచరీకొట్టిన 13వ ఆటగాడిగా గులామ్ నిలిచాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ షఫీక్(7) నిరాశపరిచినా.. మరో ఓపెనర్ ఆయుబ్(77) అర్ధసెంచరీతో మెరిసాడు. ఆ తర్వాత కెప్టెన్ మసూద్(3) నిరాశపర్చగా.. గులామ్ సెంచరీతో ఆదుకున్నాడు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి రిజ్వాన్(37), అఘా సల్మాన్(5) క్రీజ్‌లో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లు లీచ్‌కు రెండు, బషీర్, కార్సే, పోట్స్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 1–0 ఆధిక్యతలో ఉంది.

సింధు శుభారంభం

- మాల్విక, లక్ష్యసేన్ ఓటమి
- డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

ఒడెన్స(డెన్మార్క్): డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో పివి సింధు శుభారంభం చేయగా.. యువ షట్లర్లు మాల్విక బన్సోద్, ఆకర్షి కశ్యప్‌తోపాటు, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ ఓటమిపాలయ్యారు. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సింధు 21–8, 13–7తో చైనీస్ తైపీకి చెందిన వైపి పాయ్‌పై సునాయాసంగా విజయం సాధించింది. రెండో గేమ్‌లో 13–7పాయింట్ల ఆధిక్యతలో ఉండగా ప్రత్యర్ధి మ్యాచ్ నుంచి వైదొలిగింది. మరో పోటీలో మాల్విక బన్సోద్ 13–21, 12–21తో న్యూయెన్ వియత్నాం చేతిలో, ఆకర్షి కశ్యప్ 13–21, 12–21తో కటేథోంగ్(థాయ్‌లాండ్) చేతిలో వరుససెట్లలో పరాజయాన్ని చవిచూశారు. ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ మూడుసెట్ల హోరాహోరీ పోరులో ఓటమిపాలయ్యాడు. ఈ పోటీలో లక్ష్యసేన్ 21–12, 19–21, 14–21తో చైనాకు చెందిన లూ చేతిలో ఓడాడు. ఇక మహిళల డబుల్స్‌లో పాండ్యా సిస్టర్స్ 18–21, 22–24తో చైనీస్ తైపీ షట్లర్ల జోడీ చేతిలో ఓడారు.

దేశవాళీ టోర్నీల్లో 'ఇంపాక్ట్ ప్లేయర్' వద్దు: బిసిసిఐ

ముంబయి: 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనపై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జరిగే సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంపై సర్వత్రా తీవ్ర విమర్శలు రావడంతో బిసిసిఐ వెనక్కి తగ్గినట్లు సమాచారం. తొలిసారి 2023లో బిసిసిఐ ప్రయోగాత్మకంగా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇంపాక్ట్ నియమాన్ని తీసుకొచ్చింది. టి20 ఫార్మాట్‌లో జరిగే ఈ ట్రోఫీలో ఇంపాక్ట్ ప్లేయర్ నిర్ణయంపై దేశీయంగా అన్ని రాష్ట్ర బోర్డులనుంచి తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తాయి. దీంతో 2024 సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌నుంచి ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను ఎత్తివేస్తున్నట్లు అన్ని రాష్ట్రాల బోర్డులకు తెలియజేసింది. ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో ఇంపాక్ట్ రూల్ యథావిధంగానే కొనసాగిస్తామని, 2027 ఎడిషన్ వరకూ ఈ నిబంధన ఉంటుందని బిసిసిఐ వెల్లడించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68